


16లో...

## మాన్ తండాలో ఇద్దరు అక్రమ శిశువుల గుర్తింపు

**దంపతుల పొంతన లేని సమాధానంతో చిన్నారులను శిశు సంరక్షణ గృహానికి తరలించిన సీడీపీఓ**

**కొనుగోలు చేశారా... దత్తత తెచ్చుకున్నారా కోణంలో విచారణ**


# నల్లగొండ వార్త



నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

గురువారం 20, నవంబర్ 2025 | 16 పేజీలు




# ఇందిర మహిళ శక్తి చీరల పంపిణీ.. విజయవంతంగా నిర్వహించాలి

2 లో..

రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో "ఇందిర మహిళ శక్తి చీరల పంపిణీ" కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. బుధవారం రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి హైదరాబాద్ నుండి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క,సహచర మంత్రులు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణ రావుల తో కలిసి ఇందిర మహిళ శక్తి చీరల పంపిణీ కార్యక్రమం పై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దేందుకు అన్ని రకాలుగా అవకాశాలు కల్పిస్తున్నదని, మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులు ఐక్యతతో ఉండి వాటిని స ద్వినియోగం చేసుకోవాలని ,రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన ఇందిర మహిళ శక్తి చీరల పంపిణీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

నల్గొండ ప్రతినిధి, ప్రభాతవార్త, నవంబర్ 19

అంతకు ముందు రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ లో మాట్లాడుతూ ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా కోటి మంది మహిళలకు కోటి ఇందిరమ్మ చీరల పంపిణీని ప్రారంభించుకున్నాం. ఆడబిడ్డలకు సారె, చీర పెట్టడం తెలంగాణ సంప్రదాయం . ఇందులో భాగంగా ఆడబిడ్డలకు ఇందిరమ్మ చీరలను పంచాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఇందిరమ్మ చీరల పంపిణీ ప్రక్రియకు సంబంధించి ప్రతీ నియోజకవర్గానికి ఒక ప్రత్యేక అధికారిని నియమించాలి నియోజకవర్గాల్లోని అన్ని మండల కేంద్రాల్లో




నిబంధనలు పాటించకపోతే ఇల్లు రద్దు

ఇళ్ల నిర్మాణానికి ఆసక్తి చూపని లబ్ధిదారులు

ఉమ్మడి నల్గొండ జిల్లాకు 35,051 గృహాలు మంజూరు

అవగాహన కల్పిస్తున్న అధికారులు

2 లో..

# ఇండ్లు నిర్మించకపోతే.. అంతే సంగతులు

## ఇందిరమ్మ ఇళ్లపై సర్వే

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట) : రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 6 గ్యారెంటీ పథకాలలో ఇందిరమ్మ గృహాల నిర్మాణము ఒక పథకం. అర్హులందరికీ ఇందిరమ్మ గృహాలను మంజూరు చేస్తామని ప్రభుత్వము పదేపదే చెప్పింది. దరఖాస్తుల ను స్వీకరించి గృహాలను మంజూరు చేసింది. ముందుగా పైలెట్ ప్రాజెక్టు కింద గ్రామాలను ఎంపిక చేసి గృహాల నిర్మాణ పనులను మంత్రులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు ప్రారంభించారు. యుద్ధ ప్రాతిపదికపై ఇందిరమ్మ గృహాలు నిర్మించాలని అధికారులు సూచిస్తున్నప్పటికీ లబ్ధిదారులు అంతగా ఆసక్తి చూపటం లేదు.

బిల్లులు వస్తాయా అనే సందేహంతో వెనక పట్టుపడుతున్నారు. నిబంధనల ప్రకారం గృహాలను నిర్మించకపోతే రద్దు చేస్తామని అధికారులు తేల్చి చెప్పారు. ప్రభుత్వం ఆదేశాల మేరకు ఇందిరమ్మ గృహాల నిర్మాణంపై సర్వే కొనసాగుతుంది. ఉమ్మడి నల్గొండ జిల్లా వ్యాప్తంగా అధికారులు సర్వే చేస్తున్నారు. గృహాలు మంజూరు చేసిన 45 రోజులలో నిర్మాణము ప్రారంభించక పోతే వెంటనే రద్దుచేసి అర్హులైన కొత్తవారికి గృహాలు మంజూరు



2 లో..

# దూది దుఃఖిస్తోంది

పత్తి రైతు పరేషాన్

ఏటా తప్పని తిప్పలు

పత్తి కొనుగోళ్లకు పడ్డ బ్రేకులు

లబోదిబోమంటున్న కర్షకులు

సర్కారు కొర్రీలతో వర్రీలు

యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త

పత్తి గింజలు తెల్లగా మెరిసినా, పత్తి రైతు ముఖం మాత్రం నల్లగా మారింది. పంట చేతికి వచ్చినా, పెట్టుబడి తిరిగి రాకపోవడం పత్తి సాగులో నిత్యకథగా మారింది. ఈ సీజన్‌లో దూది ధరలు గణనీయంగా పడిపోవడంతో రైతులు తీవ్ర ఆందోళనలో పడ్డారు. పత్తి కొనుగోళ్లకు ట్రేడర్లు బ్రేకులు వేయడంతో పత్తి కొనుగోళ్లు నిలిచిపోయాయి. మార్కెట్ యార్డుల్లో రోజూ వందలాది బస్తాలు కుప్పలుగా పేరుకు పోతున్నాయి. ట్రేడర్లు నిరవధిక బంధును ప్రకటించడంతో కొనుగోళ్లు పూర్తిగా స్తంభించాయి. రైతులు తమ బస్తాలను తోక్కి తెచ్చి యార్డుల్లో వేసి, ధరల కోసం వేచిచూడాల్సిన పరిస్థితి నెలకొన్నది. వరుస పెట్టుబడులకు వడ్డీ బరువుడీజిల్, ఎరువులు, మందులు, కూలీల ఖర్చు అన్నీ

## ఇందిర మహిళ శక్తి చీరల పంపిణీ విజయవంతంగా నిర్వహించాలి

(మొదటి పేజీ తరువాయి..)

విడతల వారీగా ప్రజా ప్రతినిధుల ఆధ్వ ర్యంలో ఇందిరమ్మ చీరల పంపిణీ చేపట్టాలి. పండగ వాతావరణంలో ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం చేపట్టాలి . "మహిళల ఉన్నతి తెలంగాణ ప్రగతి ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ" కార్యక్రమం పేరుతో ఇందిరమ్మ చీరల పంపిణీ చేపట్టండి. ప్రతి ఒక్కరికి చీరల పంపిణీ సమాచారాన్ని అందించండి. స్వయం సహాయక మహిళా సంఘాలకు ఇప్పటివరకు 27 వేల కోట్ల రూపాయల వడ్డీ లేని రుణాలు ఇచ్చాము. ఉచిత బస్సు సౌకర్యం కల్పించాము. అంతేకాక మహిళలే బస్సులను నిర్వహించుకునేలా ఇందిరా మహిళా శక్తి పేరుపై మహిళా సంఘాలకు బస్సులు ఏర్పాటు చేశాము. స్కూల్స్ లో యూనిఫారం కుట్టే బాధ్యత మహిళా సంఘాలకే అప్పగించాం . దీని ద్వారా వారికి 30 కోట్ల రూపాయల ఆదాయం వచ్చింది. 554 కోట్ల రూపాయల విలువ చేసే అమ్మ ఆదర్శ పాఠశాల పనులను మహిళా సంఘాలకు అప్పగించాము. మహిళా సంఘాలకు పెట్రోల్ పంపులు, సోలార్ విద్యుత్ యూనిట్లు ఏర్పాటు చేసి వారిని ఆర్థికంగా నిలబెట్టేలా చేసాము. పాడి కొనుగోలు ద్వారా 80 కోట్ల రూపాయలు అర్జించేలా చేశాం. ప్రభుత్వ కార్యాలయాలలో ఇందిర మహిళా శక్తి క్యాంటీన్లు, శిల్పారామంలో 3 ఎకరాల్లో ఇందిరా మహిళా శక్తి బజార్ ఏర్పాటు చేశాం. స్వయం సహాయక మహిళా సంఘాలు తయారుచేసిన ఉత్పత్తులకు ఆన్ లైన్ మార్కెట్ కల్పించేందుకు అమెజాన్ తో సంప్రదింపులు చేస్తున్నాం . జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మహిళలు తయారు చేసిన ఉత్పత్తులకు గుర్తింపు తెచ్చే ప్రయత్నం చేస్తున్నాం. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు వెళుతోంది .జిల్లా కలెక్టర్లు మహిళలకు సంబంధించిన పూర్తి వివరాలతో ప్రతీ మహిళకు ఇందిరమ్మ చీరలు అందేలా పారదర్శకంగా పంపిణీ చేయాలి. ఈ సమాచారం భవిష్యత్తులో అందించే మరిన్ని పథకాలకి ఉపయోగపడాలి. గ్రామీణ ప్రాంతాల్లో బుధవారం నుండి డిసెంబర్ 9 వరకు ఇందిరమ్మ చీరల పంపిణీ ఉంటుంది. మార్చి 1 నుంచి 8 వరకు పట్టణ ప్రాంతాల్లో ఇందిరమ్మ చీరల పంపిణీ ఉంటుంది . వివాదాలకు తావు లేకుండా ఇందిరమ్మ చీరల పంపిణీ ప్రక్రియ పూర్తి చేయాలని చెప్పారు.

రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి నన్ను బట్టి విక్రమార్క, రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి సీతక్క,

రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజ రామయ్యర్, సెక్రటరీ దేవసేన తదితరులు మాట్లాడారు. జిల్లా నుండి ఈ వీడియో కాన్ఫరెన్స్ కు స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ నారాయణ అమిత్, డి ఆర్ డి ఓ శేఖర్ రెడ్డి ,ఇతర జిల్లా అధికారులు, జిల్లా సమాఖ్య బాధ్యులు, పలువురు సహాయక మహిళా సంఘాల అధ్యక్షులు హాజరయ్యారు.

## ఇళ్లు నిర్మించకపోతే ఇంతే సంగతులు

(మొదటి పేజీ తరువాయి..)

చేయాలని ప్రభుత్వము ఆదేశించటంతో గ్రామాల్లో సర్వే కొనసాగుతుంది. ఆరు మాసాలు దాటిన గృహాల నిర్మాణము వేగవంతం కావడం లేదు. దీంతో ప్రభుత్వము చర్యలు తీసుకునేందుకు ఉపక్రమించింది. ఇందిరమ్మ గృహాల కేటాయింపు మూడు జాబితాలుగా అధికారులు రూపొందించారు. ఎల్ 1 కింద సొంత స్థలాలు ఉన్నవారు, ఎల్2 కింద సొంత స్థలం కానీ ఇల్లు కానీ లేనివారు, ఎల్3 కింద ఇతరులు మూడు జాబితాలుగా అధికారులు నిర్ధారించి దరఖాస్తులను స్వీకరించారు. కేటాయింపు విషయములో ఒక జాబితాలో రావలసిన పేర్లు మరొక జాబితాలో రావడంతో లబ్ధిదారులు అధికారులకు ఫిర్యాదు చేశారు. ఆ తర్వాత వాటిని సవరించారు. అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేసేందుకు పూర్తిస్థాయిలో గ్రామాల్లో విచారణ చేపట్టి వివరాలను యాప్ లో నమోదు కూడా చేశారు. ఆన్లైన్లో కూడా వివరాలను పొందుపరిచారు. ఎవరైతే గృహాలను నిర్మించడం ప్రారంభించకుండా నిరక్ష్యం చేస్తే వెంటనే రద్దుచేసి కొత్తవారికి ఇచ్చేందుకు అధికారులు ప్రణాళిక రూపొందిస్తున్నారు. సూర్యాపేట జిల్లాలో నాలుగు నియోజకవర్గాలలో 8,112 గృహాలు మంజూరయ్యాయి.5,494 గృహాల నిర్మాణం చేపట్టారు. ఇప్పటివరకు 72 గృహాలు మాత్రమే నిర్మించారు. 2,618 గృహాల నిర్మాణ ము మొదలుపెట్టలేదు. నల్లగొండ జిల్లాలో ఆరు నియోజకవర్గాలలో 17,242 గృహాలు మంజూరు కాగా 9,435 గృహాల నిర్మాణ పనులు ప్రారంభించారు.7,807 గృహాల నిర్మాణ పనులు మొదలు పెట్టలేదు. యాదాద్రి భువనగిరి జిల్లాలో రెండు నియోజకవర్గాలు ఉన్నాయి.9,697 గృహాలు మంజూరు కాగా 7,905 గృహాల నిర్మాణ పనులు ప్రారంభించారు.1,792 గృహాల నిర్మాణ పనులు ప్రారంభించలేదు. ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా 35,051 గృహాలు మంజూరు కాగా 22,693 గృహాల నిర్మాణము జరుగుతుంది.12,358 గృహాల నిర్మాణము పనులు ప్రారంభం కాలేదు. లబ్ధిదారులు అంతగా ఆసక్తి చూపడం లేదు. అధికారులు చేస్తున్న సర్వేలో పలు అంశాలు బహిర్గతం అవుతున్నాయి. పంచాయతీ కార్యదర్శులు, గృహ నిర్మాణ శాఖ అధికారులు ఈ సర్వే చేస్తున్నారు. గృహాల నిర్మాణం ప్రారంభించని లబ్ధిదారుల వద్దకు వెళ్లి నిర్మించుకోవాలని అవగాహన కల్పిస్తున్నారు. మహిళా సంఘాల ద్వారా ఆర్థిక సహకారము అందిస్తామని కూడా చెప్తున్నారు. అధికారులు సర్వే సందర్భంగా గృహాల నిర్మాణానికి ఆసక్తి చూపని లబ్ధిదారుల వివరాలు, కారణాలను తెలుసుకొని ఉన్నత అధికారులకు నివేదికలను పంపించేందుకు కార్యాచరణతో ముందుకెళ్తున్నారు. గృహాలు నిర్మించుకుంటే బిల్లులు వస్తాయో రావో అనే సందేహాన్ని పలువురు లబ్ధిదారులు వ్యక్తం చేస్తున్నారు. సర్వేలో లబ్ధిదారులు తాము నిర్మించుకోలేమని చెప్తే వెంటనే రద్దుచేసి కొత్తవారికి అవకాశం ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటున్నారు. నిర్దేశించిన 45 రోజులలోపు గృహాల నిర్మాణ పనులు ప్రారంభించక పోతే ఎట్టి పరిస్థితుల్లో ఇక గడువు ఇచ్చేది లేదని అధికారులు సర్వే సందర్భంగా తేల్చి చెప్తున్నారు. వచ్చేనెల మొదటి వారంలో రెండో విడత లబ్ధిదారులను అధికారులు ఎంపిక చేయనున్నారు. ఒక్కొక్క ఇందిరమ్మ గృహాన్ని నిర్మించుకున్న లబ్ధిదారులకు ప్రభుత్వము ఐదు లక్షల రూపాయలు చెల్లిస్తుంది. పునాది స్థాయి పనులు పూర్తయితే లక్ష రూపాయలు,

రూఫ్ లెవెల్ పూర్తి చేస్తే మరో లక్ష రూపాయలు, ఆర్ సి స్థాయి పూర్తి చేస్తే రెండు లక్షల రూపాయలు, రంగులు వేశాక లక్ష రూపాయలు మొత్తం ఐదు లక్షలు చెల్లిస్తారు. పైకం లబ్ధిదారుల ఖాతాల్లో నేరుగా జమ చేస్తారు. ప్రభుత్వము ఇందిరమ్మ గృహాల నిర్మాణానికి బడ్జెట్ కూడా కేటాయించింది. దశలవారీగా అర్హులందరికీ గృహాలు మంజూరు చేస్తామని బిల్లుల చెల్లింపు విషయంలో ఇబ్బందులు ఉండవని హామీ ఇస్తున్నప్పటికీ లబ్ధిదారులు మాత్రం అంతగా ఆసక్తి చూపటం లేదు.

ఈ కారణంగానే గృహాల నిర్మాణంలో ఉమ్మడి నల్గొండ జిల్లా వెనుకబడింది. ప్రభుత్వం కూడా ఇక వేచి చూడలేక సర్వేకు ఆదేశాలు జారీ చేసింది. కొన్ని నిబంధనలు విధించి అందుకు అనుగుణంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించడంతో క్షేత్రస్థాయిలో సర్వే కొనసాగుతుంది. గృహాల మంజూరు నిరంతర ప్రక్రియ అని అన్ని గ్రామాల్లోని అర్హులందరికీ ఇందిరమ్మ గృహాలు మంజూరు చేస్తామని ప్రభుత్వం ప్రకటించినప్పటికీ నిర్మాణ పనులు నత్త నడకన సాగడం ఆశ్చర్యానికి గురిచేస్తుంది. ప్రతి మండల పరిషత్ కార్యాలయంలో మోడల్ ఇందిరమ్మ గృహాలను నిర్మించారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలో 73 మండలాలు ఉన్నాయి. ప్రభుత్వ ఆదేశాల మేరకు అన్ని మండల కేంద్రాలలో మండల పరిషత్ కార్యాలయాల ఆవరణలో మోడల్ ఇందిరమ్మ గృహాలను నిర్మించిన సంగతి తెలిసిందే. అధికారులు లబ్ధిదారులకు అవగాహన కల్పిస్తున్నప్పటికీ గృహాల నిర్మాణ పనులు ముందుకు సాగడం లేదు.

## దూది దుఃఖిస్తోంది

(మొదటి పేజీ తరువాయి..)

రైతు భుజాలపై భారంగా మారాయి. పంట పండించేందుకు అప్పులు తీసుకున్న రైతులు ఇప్పుడు వడ్డీల భారంతో లబోదిబోమంటున్నారు. క్వింటాలు పత్తి 8 వేలైనా మనం బ్రతుకుతాం.. 6 వేలకు పడిపోయినా అమ్మలేకపోతున్నామని రైతులు వాపోతున్నారు.పత్తి చేనుల్లో తెల్లని దూది ఇప్పుడు దుఃఖిస్తోంది. అంతాముసురుకుంటున్న మేఘాల్లా పత్తి రైతుల ముఖాలపైఆందోళనలే గూడుకట్టాయి. ఒకప్పుడు తెల్లబంగారం అప్రృతిష్ఠను మోసిన పంట ఇప్పుడు రైతులకు పటాపంచలుచేస్తున్నది. పత్తి ధరలు, కొనుగోళ్ల వ్యవస్థ, మార్కెట్ పరిస్థితులు ఏటా పునరావృతమవుతున్న సమస్యలు అన్నీమరోసారి రైతు జీవితాన్ని ఇబ్బందుల్లోకి నెట్టాయి.

### నిరవధిక బంధు ప్రకటించిన ట్రేడర్లు.. ప్రభుత్వం నిస్సహాయత?

ట్రేడర్లు నష్టాలంటూ కొనుగోళ్లను నిలిపివేయడంతో రైతుల పరిస్థితి మరింత దయనీయమైంది. ఈ వ్యవహారంలో సర్కారు జోక్యం ఆలస్యమవుతుండటంపై ఆగ్రహం వ్యక్తమవుతోంది. దీంతో ఉమ్మడి నల్గొండ జిల్లాలో పత్తి కొనుగోలు సోమవారం పూర్తిగా నిలిచిపోయాయి.

### ఏటా తిప్పలే...

ఈ ఏడాది అధిక వర్షాలు పత్తి దిగుబడిపై తీవ్రప్రభావం చూపాయి. అంతంత మాత్రంగానేచేతికొచ్చిన పంటను అమ్ముకుందామంటేసీసీఐ విధిస్తున్న కొర్రీలు రైతుల పాలిటశాపంగా మారుతున్నాయి. ప్రస్తుతం ఎకరాకు 7 క్వింటాళ్లు మాత్రమే కొనుగోలు చేస్తోంది. అందులోనూ తేమశాతం 12వరకు ఉంటేనే అనుతిస్తుంది. అంతకు మించితే కొనుగోలుకునిరాకరిస్తుంది. దీంతో అదనంగా పంట పండించిన రైతులు విధిలేని పరిస్థితుల్లో ప్రైవేట్వ్యాపారులకే విక్రయించుకోవాల్సి దుస్థితి క్షేత్రస్థాయిలో నెలకొన్నది.దీన్ని ఆసరాగా చేసుకొని మధ్య దళారే వ్యాపారులు అడ్డెకి పావుశేరు గ్రామాల్లో పత్తిని కొనుగోలు చేస్తున్నారు .ఇది ఇలా ఉంటే ఇప్పుడిప్పుడే కొనుగోళ్లు ఊపందుకుంటున్న తరుణంలో ట్రేడర్స్ బందు పాటిస్తున్నట్లు సోమవారం ప్రకటించడంతో రైతులుఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటివరకు యాదాద్రి భువనగిరి జిల్లాలో 12 సీసీఐ కొనుగోలు కేంద్రాల ద్వారా 4581 మంది రైతుల నుంచి సుమారుగా 88వేల క్వింటాల పత్తి మాత్రమే కొనుగోలు చేసినట్లు మార్కెటింగ్ అధికారులు పేర్కొంటున్నారు .వాస్తవంగా జిల్లాలో తొమ్మిది లక్షల క్వింటాల పత్తి దిగుబడి వస్తున్నట్లు వ్యవసాయ శాఖ అధికారులు అంచనా నివేదికలు తయారు చేశారు.

# ఆడ శిశువుల అక్రమ విక్రయాలు, బాల్యవివాహాలు జరగకుండా చూడాలి

నల్గొండ ప్రభాతవార్త నవంబర్ 19

ఆడ శిశువుల అక్రమ విక్రయాలు, బాల్యవివాహాలు, బాలికలపై లైంగిక అత్యాచా రాల వంటివి జరగకుండా చూడాల్సి న బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. జిల్లాలోని మిర్యాలగూడ, దేవరకొండ డివిజన్ల పరిధిలో ఇలాంటి సంఘ టనలు చోటు చేసుకం టుంన్న నేపథ్యం లో గ్రామస్థాయిలో విలేజ్ చైల్డ్ ప్రొటెక్షన్ కమిటీ (విసిపిసి)లను బలోపేతం చేసే విషయంపై బుధవారం ఆమె కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో మున్సి పల్ కమిషనర్లు, సిడిపిఓలు, సూపర్వై జర్లు, ఎంపీ ఓలతో సమావేశం నిర్వహించారు. విసిపిసిలలో పంచాయతీ కార్యదర్శి, అంగన్వాడి టీచర్, గ్రామ పాలన అధికారి, గ్రామ పోలీస్ అధికారి సభ్యులుగా ఉంటారని తెలిపారు. ముఖ్యంగా గ్రామీణ స్థాయిలో ప్రజలకు అవగాహన లేకపోవడం వల్ల ఆడపిల్లలను అక్రమంగా దత్తత ఇవ్వడం ,బాల్య వివాహాలు చేస్తున్నారని తెలిపారు. అలాగే మాయమాటలు చెప్పి యుక్త వయసు రాకముందే అమ్మాయిలను గర్భవతులుగా చేయడం వంటి సంఘటనలు చోటు చేసుకుంటున్నయని, వీటన్నిటిని తగ్గించడంలో గ్రామస్థాయిలో పంచాయతీ కార్యదర్శి, ఎంపీఓలు పంచాయతీ క్రియాశీలక పాత్ర పోషించాల్సి ఉందన్నారు. ఈ విషయంపై ఎంపీఓలు తక్షణమే పంచాయతీ కార్యదర్శులతో సమావేశాలు నిర్వహించాలని ఆదేశించారు. ఏ గ్రామంలో ఇకపై ఇలాంటి సంఘటనలు జరగకుండా చూడాల్సి న బాధ్యత ఉందని, ఎక్కడైనా ఇలాంటి సంఘటనలు సంభవించినప్పుడు గ్రామపంచాయతీ కార్యదర్శి మొదలుకొని సంబంధిత వ్యక్తులందరూ స్పందించాల్సి న అవసరం ఉందని, విషయాన్ని ఆశమాసిగా తీసుకోవద్దని, సీరియస్ గా తీసుకోవాలని చెప్పారు.విలేజ్ చైల్డ్ ప్రొటెక్షన్ కమిటీల సమావేశాలను ఈ నెల 30లోగా పూర్తి చేయాలని, ఇందుకు షెడ్యూల్ తయారు చేసుకొని విడతల వారీగా సమావేశాలు నిర్వహించాలని చెప్పారు. ఈ సమావేశాల్లో ఆడ శిశువుల అక్రమ దత్తత, బాల్యవివాహాలు, బాలికలు యుక్త వయసులో గర్భం దాల్చడం తదితర అంశాల పై చర్చించాలని, పి అంశాలపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించాల్సి న అవసరం ఉందని అన్నారు. బాల్యవివాహాలు అరికట్టే బాధ్యత తల్లిదండ్రులపై కూడా ఉందని అన్నారు. పై అంశాలకు సంబంధించిన పూర్తి సమాచారాన్ని కిందిస్థాయి వరకు తీసుకువెళ్లాలని, ఇందుకుగాను జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో సమాచారానికి సంబంధించిన కరపత్రాలు, పోస్టర్లు, పాటలు, కళారూపాల ద్వారా, ప్రత్యేకించి లంబాడా భాషలో తయారు చేయిస్తున్నామని, గ్రామస్థాయి చైల్డ్ ప్రొటెక్షన్ కమిటీల సమావేశాలు నిర్వహించే ముందే గ్రామాలలో మైకుల ద్వారా వీటన్నిటిని ప్రచారం చేయించాలని తెలిపారు.

ముఖ్యంగా ఫోక్సో చట్టం, బాలవివాహాలు, చిన్న వయసులోనే గర్భం దాల్చడం, అక్రమ దత్తత ,మత్తుమందులకు బానిసలు కాకుండా ఉండే అంశాలపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని, గుర్తించిన తండాలు ,గ్రామాలలో అవగాహన కార్యక్రమాలు కల్పించిన తర్వాత మరోసారి పరిస్థితిని సమీక్షి ంచడం జరుగుతుందని ఆమె తెలిపారు. గ్రామ చైల్డ్ ప్రొటెక్షన్ కమిటీల సమావేశాలకు తనతో పాటు, జిల్లా ఎస్పీ, అదనపు కలెక్టర్, ఏఎస్పీ, జిల్లా స్థాయి అధికారులు హాజరవుతారని ఆమె వెల్లడించారు. మిర్యాలగూడ సబ్ కలెక్టర్, స్థానిక సంస్థల ఇన్చార్జ్ అదనపు కలెక్టర్ నారాయణ అమిత్, జిల్లా సంక్షేమ అధికారి కృష్ణవేణి, జిల్లా పంచాయతీ అధికారి వెంకయ్య, తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

# మా పాఠశాలకు పరీక్షా కేంద్రాన్ని ఏర్పాటు చేయండి

**నార్కెట్పల్లి ప్రభాతవార్త నవంబర్ 19**

తమ గ్రామంలో ఉన్న పాఠశాలకు 10వ తరగతి పరీక్ష కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని కోరుతూ ఆ గ్రామస్తులు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలం మండలంలో ఎక్కడ కూడా ఉన్నత పాఠశాల లేని సమయంలో ఎల్లారెడ్డిగూడెం గ్రామపంచాయతీ పరిధిలోని మొదటి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను స్థాపించారు అని ఇంతటి ఘనమైన చరిత్ర గల ఈ పాఠశాలకు పదవ తరగతి పరీక్ష కేంద్రాన్ని ఇప్పటివరకు ఏర్పాటు చేయకపోవడం వల్ల విద్యార్థులు పరీక్షా సమయంలో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని వారన్నారు. నార్కట్పల్లి మండలం ఎల్లారెడ్డిగూడెం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు దాదాపు 70 80 సంవత్సరాల చరిత్ర కలదు. ఈ పాఠశాల నుండి ఎంతోమంది మేధావులు ఉన్నత పదవులను చేపట్టారు ఐఏఎస్ ఐపీఎస్ వంటి హోదాలలో కూడా నియమితులయ్యారు ఉపాధ్యాయులు సమాజసేవకులు ఎంతోమందిని అందించిన ఘనత గల పాఠశాల ఇది. సుమారుగా 250 మంది ప్రతి



సంవత్సరం పదవ తరగతి బోర్డు ఎగ్జామ్ రాస్తున్నారని, వారందరూ మండల కేంద్రంలోని ఎగ్జామ్స్ సెంటర్ కు వెళ్లి ఎగ్జామ్ రాయడానికి, చాలా ఇబ్బంది పడుతున్నారు, ఎల్లారెడ్డి గూడ గ్రామంలో సాంఘిక సంక్షేమ పాఠశాల ఉన్నదని తెలియజేస్తూ, రాష్ట్రంలో నలుమూలల నుండి విద్యార్థులు గ్రామంలో గల సోషల్ వెల్ఫేర్ పాఠశాలలో చదువుతున్నారని, వాళ్లందరికీ కూడా ఉపయోగపడే విధంగా ఎల్లారెడ్డి గూడ గ్రామంలోని జడ్.పి. హెచ్.ఎస్ హైస్కూల్ ఎగ్జామ్ సెంటర్ ఏర్పాటు చేయాలని, అదేవిధంగా గ్రామం లోని పాఠశాలకు మౌలిక సదుపాయాలను మెరుగుపరిచి విద్యార్థులను ఆదుకోవాలని , బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా నాయకులు మేడి వాసుదేవ్, సోమవారం గ్రీవెన్స్ డే సందర్భంగా కలెక్టర్కు వినతిపత్రం అందజేశారు. దీనిపై కలెక్టర్ గారు వెంటనే స్పందించి తక్షణ చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు.

# ఘనంగా ఇందిరాగాంధీ జయంతి వేడుకలు

**చిట్యాల రూరల్, నవంబర్ 19, ప్రభాతవార్త :**

భారత మాజీ ప్రధాని ఇందిరా గాంధీ జయంతి వేడుకలను బుధవారం చిట్యాల మండలంలోని ఉరుమడ్ల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా చిట్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కోనేటి యాదగిరి ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి మాట్లాడారు. దేశంలో అనేక సంస్కరణలు తీసుకొచ్చి, పేదరిక నిర్మూలనకు కృషి చేశారన్నారు. ఇందిరాగాంధీ దేశానికి చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు చెరుకు సైదులు, మాజీ ఎంపీటీసీ పోలగోని స్వామి, సోషల్ మీడియా ఇంచార్జి పట్ల జనార్ధన్, జనపాల శ్రీను, సాగర్ల భిక్షం, కురుపటి లింగయ్య, పాకాల దినేష్, ఉయ్యాల నరేష్, గుత్తా రవీందర్ రెడ్డి,



మేడబోయిన శ్రీను, గంగాపురం వెంకన్న, అనంతుల శంకర్, మర్రి సత్తయ్య, బోయ లక్ష్మయ్య, వసుకుల శంకర్, కోరబోయిన లక్ష్మయ్య, బొడ్డు యాదయ్య, ఉయ్యాల నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

# ఆధునిక పరికరాలతో నేరాలకు అడ్డుకట్ట

## ఫింగర్ ప్రింట్ డివైస్ తో బ్లూ కోర్ట్స్, పోలీసుల ప్రత్యేక తనిఖీలు

**నార్కట్పల్లి ప్రభాతవార్త నవంబర్ 19** మండలంలో జరుగుతున్న దొంగతనాలు నేరాలు వంటి వాటికి అడ్డుకట్ట వేయడానికి పోలీసులు ఆధునిక ఉపకరణాలను ఉపయోగించి నేరాల నియంత్రించడానికి ప్రయత్నిస్తున్నారు. నల్లగొండ జిల్లా డిఎస్పి శివరాం రెడ్డి ఆదేశాల మేరకు కొనసాగుతున్న ఈ కార్యక్రమంలో భాగంగా బుధవారం మండల కేంద్రంలో దొంగతనాల నివారణ లక్ష్యంగా,పాత నేరస్తులను గుర్తించడానికి బ్లూ కోర్ట్స్, నార్కెట్పల్లి పోలీసులు ప్రత్యేకతనిఖీలు నిర్వహించారు. మండలంలోని బస్టాండ్, బ్యాంకుల వద్ద,ప్రధాన చౌరస్తాలలో ఆకస్మికంగా ఫింగర్ ప్రింట్స్ డివైస్ తో తనిఖీలు నిర్వహించారు. అనుమానాస్పదంగా సంచరిస్తున్న వ్యక్తులను తగిన రీతిలో పరిశీలించి ఆధునిక సాంకేతికతను వినియోగిస్తూ ఫింగర్ ప్రింట్ డివైస్ తో అనుమానిత వ్యక్తుల వేలిముద్రలు సేకరించి క్రిమినల్ రికార్డులతో



సరిపోల్చారు. ఈ సందర్భంగా నార్కెట్పల్లి ఎస్సై డి క్రాంతి కుమార్ మాట్లాడుతూ పౌరులు ఎటువంటి అనుమానాస్పద వ్యక్తులను గమనించిన వెంటనే లోకల్ పోలీసులకు లేదా డయల్ 100 కి సమాచారం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. మండల కేంద్రంలో ముందస్తు నేరాల నియంత్ర ణలో భాగంగా దొంగతనాల నివారినే లక్ష్యంగా, పాత నేరస్తులను గుర్తించడానికి బ్లూ కోర్ట్స్, నార్కెట్పల్లి పోలీసులు ప్రత్యేక తనిఖీలు నిర్వ హించడం హర్షనీయమని దీనివల్ల తప్పకుండా నేరాలు తగ్గుముఖం పడతాయని పట్టణ ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేశారు.

# గ్రామీణ రోడ్లకు మహర్దశ

## : ఎమ్మెల్యే వీరేశం



**కట్టంగూర్, నవంబర్ 19, ప్రభాతవార్త** కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో గ్రామీణ ప్రాంత రోడ్లను అభివృద్ధి చేయనున్నట్టు నకరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం పేర్కొన్నారు. బుధవారం ఆయన మండలంలోని ఈదులూరు నుండి కురుమర్తి గ్రామం (2.5 కి. మీ) వరకు రూ.50 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించనున్న మెటల్ రోడ్డు నిర్మాణ పనులకు బుధవారం నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామీణ రోడ్లను అభివృద్ధి చేయనన్నట్టు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో పెరమళ్ళ జ్ఞాన ప్రకాష్ రావు, మాజీ జెడ్పిటిసిలు మాద యాదగిరి, సుంకరబోయిన నరసింహ, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెద్ది సుక్కయ్య గౌడ్, ఈదులూరు మాజీ సర్పంచ్ ఐతగోని నారాయణ, బూరుగు శ్రీను, గద్దపాటి సీతమ్మ రాములు, మాజీ ఎంపీటీసీలు చింత వెంకట నర్సు, దారాభిక్షం, కాంగ్రెస్ పార్టీ నాయకులు మిట్టపల్లి శివ శంకర్, మర్రి రాజరత్నం, రెడ్డిపల్లి వీరస్వామి, కుంభం అనిల్ రెడ్డి, పాల్గొన్నారు.

# ఎంజియూ డైరెక్టర్ ఆఫ్ స్టూడెంట్ అఫైర్స్ డైరెక్టర్ గా డా కె అరుణప్రియ నియామకం.

**నార్కెట్పల్లి ప్రభాతవార్త నవంబర్ 19** మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం స్టూడెంట్ అఫైర్స్ డైరెక్టర్గా డా కె అరుణప్రియను నియమిస్తూ రిజిస్ట్రార్ ఆచార్య అల్వాల రవి ఉత్తర్వులు జారీ చేశారు . డా.కె అరుణప్రియ ప్రస్తుతం ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ గా వ్యవహరిస్తున్నరు. స్టూడెంట్ అఫైర్స్ డైరెక్టర్గా ఏడాది కాలం పాటు సేవలందించనున్నారు. డా కె అరుణప్రియ నియామకం పట్ల అధికారులు విద్యార్థులు అభినందనలు తెలిపారు.

# పాఠశాల అభివృద్ధికి సహకరించాలని ఎమ్మెల్యేకు వినతి

**చిట్యాల, నవంబర్ 19,ప్రభాతవార్త** నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ను చిట్యాల పిఎంశ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు మర్యాద పూర్వకంగా కలిశారు. బుధవారం పాఠశాల ప్రధానో పాధ్యాయులు బి.సుశీల ఆధ్వర్యం



లో ఎమ్మెల్యే వేముల వీరేశం ను కలిసి శాలువాతో సత్కరించారు. విద్యాశాఖ ఆదేశాల ప్రకారం విద్యార్థుల పురోభివృద్ధికి కృషి చేస్తున్నట్లు ఆయనకు వివరించారు. పాఠశాల అభివృద్ధికి అవసరమైన సహకారాన్నిఅందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధానో పాధ్యాయులు బి.సుశీల తోపాటు పాఠశాల ఉపాధ్యాయులు చిలకరాజు శ్రీనివాస్,కోణం శ్రీనివాస్,నేలపట్ల సైదులు కూడా ఉన్నారు.

# నేరాలు-దారుణాలు

# వైద్యం వికటించి మహిళా మృతి

**తిరుమలగిరి నవంబర్ 19 ప్రభాతవార్త**



సూర్యాపేట జిల్లా తిరుమలగిరి మున్సిపాలిటీ కేంద్రంలో దారుణం వివరాలకు వెళితే ముండ్రాయి గ్రామం బోడోని గుట్ట మండలం కొడకండ్ల జిల్లా జనగాం కు చెందిన ధరావత్ వినోద అనే మహిళ 23. 6. 2025న తిరుమలగిరి పట్టణంలోని వెన్నెల ఆసుపత్రిలో గర్భసంచి లో గడ్డ తొలగింపు సర్జరీ కోసం ఆసుపత్రిలో చేరింది వారం రోజులపాటు ఆస్పత్రుల్లోనే ఉండి హైదరాబాదు నుండి స్పెషలిస్ట్ డాక్టర్ శశిధర్ చే సర్జరీ జరిపించిన వెన్నెల ఆసుపత్రి డాక్టర్ మురళిందర్ సర్జరీ అనంతరం కడుపులో క్యాన్సర్ గడ్డలు ఉన్నాయి బ్లీడింగ్ ఎక్కువగా అయితున్నది అని డాక్టర్లు బాధితులకు తెలిపారు వారం రోజుల అనంతరం వరంగల్ జిల్లా హనుమకొండ లోని హజారే ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించి డాక్టర్ మురళీధర్ స్వయంగా 2 లక్షల వరకు ఆస్పత్రిలో ఖర్చు చేశాడు క్యాన్సర్ గడ్డలు తొలగింపుకై రెండు నెలల గడువు ఇచ్చిన డాక్టర్లు అనంతరం గత వారం రోజుల క్రితం ఆమె తీవ్ర అనారోగ్యంతో ఉండడం గమనించిన కుటుంబ సభ్యులు తిరుమలగిరిలోని వెన్నెల ఆస్పత్రి లో డాక్టర్ మురళీధర్ ఆరోగ్య విషయాలు అడిగి తెలుసుకున్నారు వారు పట్టించుకోకపోవడంతో నాడు ఉదయం ఆమె మరణించడం జరిగింది దీంతో తిరుమలగిరిలోని ఆసుపత్రి పై ఆందోళన దిగిన బాధితులు వెంటనే పోలీసులు రంగంలోకి దిగి అదుపులోకి తీసుకున్నారు మృతురాలికి ఇద్దరు కుమార్తెలు ఒక బాబు గలడు ఈ విషయంపై డాక్టర్లు వివరణ కోరగా ఆమె మృతి పై మాకు ఎలాంటి సంబంధం లేదు ఆమెకు క్యాన్సర్ మూలంగానే చనిపోయిందని ఆయన చెప్పారు.

# చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

**నాగారం నవంబర్ 19 ప్రభాత వార్త.**

సూర్యాపేట జిల్లా నాగారం మండలంలోని నాగారం బంగ్లా గ్రామంలో సూర్యాపేట జనగామ జాతీయ రహదారిపై ఈనెల 15న జరిగిన రహదారి ప్రమాదంలో పోలీస్ కానిస్టేబుల్ కమలాకర్ మృతి చెందిన విషయము విధితమే. ఈ ప్రమాదంలో కమలాకర్ తో పాటు మరో ఇద్దరు గాయపడ్డారు. వీరిని పోలీసులు సంఘటన స్థలం నుంచి వెనువెంటనే ఆసుపత్రికి తరలించారు కాగా వీరిలో మాజీ పోలీస్ కానిస్టేబుల్ పేర్మల్ల అశోక్ 40 హైదరాబాదులోని ఉస్మానియా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందారు. ఈయనకు భార్య మోనిక, తల్లిదండ్రులు ఉన్నారుమృతుడుతో పాటు గాయపడిన మరొక వ్యక్తి సామాజిక కార్యకర్త యాతాకుల సునీల్ కు చేయి విరగడంతో ప్రస్తుతం సూర్యాపేట జిల్లా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నట్లు సిఐ నాగేశ్వరరావు తెలిపారు.

# ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలుసుకున్న నాయకులు



**నార్కెట్పల్లి ప్రభాతవార్త నవంబర్ 19** నకిరేకల్ నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశమును నార్కెట్పల్లి మండల నాయకులు బుధవారం మర్యాద పూర్వకంగా కలిశారు. నార్కెట్పల్లి పట్టణ కేంద్రంలోని శ్రీ వారిజాల వేణు గోపాలస్వామి దేవస్థాన చైర్మన్ దోసపాటి ప్రసాద్ సోదరుడు దోసపాటి రఘు కూతురు వివాహ పత్రికను ఆయనకు అందజేసి వివాహానికి విచ్చేసి వధూవరులను ఆశీర్వదించాలని ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ ఎంపీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షుడు పాశం శ్రీనివాస్ రెడ్డి పట్టణ పార్టీ అధ్యక్షుడు జేరిపోతుల భరత్ తదితరులు పాల్గొన్నారు.

# విశ్రాంత ప్రధానోపాధ్యాయుడిని సన్మానించిన కలెక్టర్

నడిగూడెం, నవంబర్ 19, ప్రభాతవార్త :అంతర్జాతీయ వయోవృద్ధుల సంక్షేమ వారోత్సవాలలో అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం సందర్భంగా సూర్యాపేట జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా స్త్రీ శిశు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బుధవారం వయోవృద్ధుల సంక్షేమ దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ హాజరై వివిధ రంగాలలో విశిష్ట సేవలు అందించిన వయోవృద్ధులను సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లిదండ్రులను, వయోవృద్ధుల పట్ల ఆదరాభిమానాలు కలిగి ఉండాలని అన్నారు. వయోవృద్ధులు జ్ఞానవృద్ధులని ఆయన తెలిపారు. సీనియర్ సిటిజన్స్ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో



వయోవృద్ధులకు నిర్వహించిన వివిధ క్రీడలు సాంస్కృతిక కార్యక్రమాలలో నిర్వహించబడిన పోటీలలో గెలుపొందిన వయోధికులకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా నడిగూడెం మండలానికి చెందిన విశ్రాంత ప్రధాన ఉపాధ్యాయుడు, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం నడిగూడెం మండల శాఖ అధ్యక్షుడు ఎండి ఖలీల్ అహ్మద్ ను వివిధ రంగాలలో సేవలందించిన వయోధికులను కలెక్టర్ సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తో పాటు జిల్లా అదనపు కలెక్టర్ సీతారామరావు , అదనపు ఎస్పీ రవీందర్ రెడ్డి , జిల్లా సంక్షేమ అధికారి నరసింహ రావు జిల్లా విద్యాశాఖ అధికారి కే అశోక్ , సీనియర్ సిటిజన్స్ సంక్షేమ సంఘం జాతీయ కార్యవర్గ సభ్యులు రావెళ్ల సీతారామయ్య , జిల్లా సీనియర్ సిటిజన్స్ సంక్షేమ సంఘం అధ్యక్షులు బొల్లు రాంబాబు , ప్రధాన కార్యదర్శి ఎం ఏ హమీద్ ఖాన్ , కోదాడ డివిజన్ అధ్యక్షులు గడ్డం నరసయ్య , ప్రధాన కార్యదర్శి యం. వెంకటేశ్వరరావు తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ జిల్లా అధ్యక్షులు జి విద్యాసాగర్ , సీనియర్ సిటిజన్ సంఘం జిల్లా నాయకులు, విశ్రాంత ఉద్యోగులు పాల్గొన్నారు.

# పోలీసుల చిత్రహింసలతోనే రాజేష్ దుర్మరణం

## ఎస్సై పై ఎస్సీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి

కోదాడ, నవంబర్ 19, ప్రభాతవార్త, సీఎం రిలీఫ్ ఫండ్ అవినీతి వ్యవహారంలో రిమాండ్ కు పంపిన కర్ల రాజేష్ సికింద్రాబాద్ గాంధీ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందలేదని, పోలీసుల చిత్రహింసలతోనే దుర్మరణం పాలయ్యారని ధర్మ సమాజ్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు విశారదన్ మహారాజ్, దళిత సంఘాల నేతలు పలు పార్టీల నాయకులు తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. గురువారం పట్టణంలోని గాంధీనగర్ ప్రధాన రహదారిపై రాజేష్ మృతదేహంతో బైటాయించి ధర్నా నిర్వహించారు. బాధ్యుడైన చిలుకూరు ఎస్సై పై ఎస్సీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని, కలెక్టర్ ఎమ్మెల్యే పద్మావతి ధర్నా వద్దకు వచ్చి రాజేష్ కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకునేందుకు భరోసా ఇవ్వాలని, ప్రభుత్వం కోటి రూపాయలు ఎక్స్ గ్రేషియా ప్రకటించాలని డిమాండ్ చేస్తూ ప్లకార్డులతో నినాదాలు చేస్తూ నిరసన తెలిపారు. అనామకుడైన రాజేష్ పోలీసుల లాఠీ దెబ్బలతోనే మృతి చెందారని ఆరోపించారు. ఆయన



మరణంతో ఆ కుటుంబం రోడ్డున పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. నెలకు 30 వేలుసం పాదించే కొడుకు మరణంతో వృధాప్యంలో ఉన్న తల్లి, వికలాంగుడైన తమ్ముడు అనాథలు అయ్యారని ప్రభుత్వం వెంటనే దిగివచ్చి కోటి రూపాయలు ఎక్స్ గ్రేషియాను ప్రకటించాలని వారు డిమాండ్ చేశారు. జిల్లా కలెక్టర్ ఎమ్మెల్యే పద్మావతి తక్షణమే సంఘటన స్థలానికి వచ్చి కుటుంబానికి భరోసా ఇవ్వాలన్నారు. కుటుంబంలో ఒకరికి ఔట్సోర్సు ఉద్యోగం. డబల్ బెడ్ రూమ్ ఇల్లు మంజూరు చేసేందుకు హామీ ఇవ్వాలన్నారు. మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ఎమ్మెల్యే పద్మావతి ప్రతి సందర్భంలోనూ కోదాడ ఎ3రని, మీ నియోజకవర్గంలో ఒక దళిత బిడ్డ పోలీసుల దెబ్బలకు మృతి చెంది ఆ కుటుంబం బజార్న పడిందని ఔదార్యంతో ఆదుకోవాలని వారు కోరారు. రాజేష్ కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకోవాలని దళిత సంఘాల నేతలు పలు పార్టీల నాయకులు ఎంఆర్పిఎస్ నాయకులు తమ మద్దతు ప్రకటించారు.

### లిఖితపూర్వకంగా భరోసా ఇస్తేనే ఆందోళన విరమణ

రాజేష్ మృతదేహంతో ఆందోళన చేస్తున్న నాయకులతో ఆర్డిఓ సూర్యనారాయణ రాజు చర్చించారు. కుటుంబాన్ని ఆదుకుంటామని, అందులో భాగంగా కుటుంబ సభ్యులలో ఒకరికి ఇందిరమ్మ ఇల్లు, మున్సిపాలిటీలో అవుట్సోర్సు ఉద్యోగ అవకాశము కల్పిస్తామని ఇచ్చిన హామీని తిరస్కరించారు. తక్షణమే కలెక్టర్ స్పందించి కనీసం 50 లక్షల ఎక్స్ గ్రేషియా ప్రకటించాలని, లేనట్లయితే అవసరమైతే ఆమరణ నిరాహార దీక్ష కూడా వెనుకాడబోనని డిఎస్పి వ్యవస్థాపక అధ్యక్షులు మహారాజ్ ఆర్డీవోకు స్పష్టం చేశారు. ఆందోళనను విరమింప చేసేందుకు డి.ఎస్.పి శ్రీధర్ రెడ్డి పర్యవేక్షణలో హుజూర్నగర్, కోదాడ పట్టణ సిఐలు చరమంద రాజు, శివ శంకర్ నాయక్, ముగ్గురు ఎస్సైలు, 70 మంది పైగా పోలీసులు మోహరించారు.

## అయ్యప్ప దేవాలయంలో అన్నదానం

మునగాల ,నవంబర్ 19, ప్రభాతవార్త : మండల కేంద్రంలోని అయ్యప్ప దేవాలయంలో అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా అయ్యప్ప భక్తులకు మాలాధారణ సభ్యులకు అన్న ప్రసాద వితరణ నిర్వహించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తుల సహకారంతో నిత్య అన్న ప్రసాద వితరణ చేస్తున్నట్లు శ్రీను గురుస్వామి తెలిపారు. గ్రామానికి చెందిన గాయం శ్రీనివాస్ రెడ్డి జ్ఞాపకార్థం, అలుగుబెల్లి చంద్రశేఖర్ రెడ్డి జ్ఞాపకార్థం అన్న ప్రసాద వితరణ చేసినట్లు తెలిపారు. వారితోపాటు పలువురు భక్తులు ఆలయ కమిటీ సహకారం



అందించారన్నారు. ఈ కార్యక్రమంలో వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదకరంగా విద్యుత్ స్తంభం..

మోతె నవంబర్ 19 ప్రభాత వార్త.. మోతె మండలం లోని సిరికొండ గ్రామం నుండి మేకలపాటి తండా కు వెళ్లే రహదారి పక్కన పంట పొలాల్లో విద్యుత్తు స్తంభం రోడ్డు పైకి ఒరిగి ప్రమాదకరంగా ఉంది. దీంతో స్తంభం ఎప్పుడు పడిపోతుందోనని వాహనదారులు, రైతులు భయాందోళనలకు గురవుతున్నారు. విద్యుత్తు అధికారులు స్పందించి ఒరిగిన స్తంభాన్ని సరి చేయాలని రైతులు, వాహనదారులు కోరుతున్నారు. స్తంభాన్ని పరిశీలించి సిబ్బందితో వెంటనే సరి చేయిస్తారని విద్యుత్ శాఖ ఏఈ శాంతి తెలిపారు.



## కోదాడ వార్త



## పాఠశాలలో సమగ్ర పరిశీలన

నడిగూడెం, నవంబర్ 19, ప్రభాతవార్త :తెలంగాణ విద్యాశాఖ ఆధ్వర్యంలో స్థానిక బాలికల ఉన్నత పాఠశాలలో బుధవారం సమగ్ర పరిశీలన కార్యక్రమం జరిగింది. ప్యానల్ ఇన్స్పెక్షన్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుడు పి గోవిందయ్య ఆధ్వర్యంలో తనిఖీ జరిగింది. పాఠశాలలో మౌలిక సదుపాయాలు, విద్యాపరమైన వనరులు, పాఠశాలలో పరిశుభ్రత, మధ్యాహ్న భోజనం తదితర అంశాలను పరిశీలించారు. వివిధ సబ్జెక్టుల ఉపాధ్యాయుల విద్యా బోధనను కూడా పరిశీలించారు. పలు సూచనలు చేశారు. సబ్జెక్టుల్లో విద్యార్థులు ప్రగతి సాధించేలా ఉపాధ్యాయులంతా కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు కరుణ, పానల్ టీం ఉపాధ్యాయులు రామచంద్రయ్య, సత్యనారాయణ, కొల్లు వెంకటేశ్వర్లు, ఎల్లయ్య, నరసింహారావు, సుదర్శన్ రావు, మైసయ్య, పాఠశాల ఉపాధ్యాయులు జ్యోతి, శ్రీనివాస్ రెడ్డి, చైతన్య, అరుణ, జ్యోతి, హారిత, తిరుమల, కల్పన, యశోద తదితరులు పాల్గొన్నారు.



## కార్మిక కుటుంబానికి ఆర్థిక సహాయం

కోదాడ టౌన్ నవంబర్ 19 ప్రభాతవార్త రోడ్డు ప్రమాదంలో మరణించిన మిల్లు డ్రైవర్ కుటుంబానికి ఏ ఐ టి యూ సి ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం అందజేశారు. ఇటీవల రోడ్డు ప్రమాదాలో మృతి చెందిన మిల్లు డ్రైవర్ షేక్ సైదా కుటుంబానికి ఏఐటియుసి రాష్ట్ర కార్యదర్శి మేకల శ్రీనివాసరావు రూ. 5000 ఆర్థిక సాయం కార్మిక కుటుంబానికి కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సైదా కు రావలసిన కార్మిక సంక్షేమ పథకాలను త్వరితంగా మంజూరుఅయేలా కృషి చేస్తాముఅన్నారు. మిల్లు డ్రైవర్స్ సంఘము అధ్యర్యంలో సైదా కుటుంబానికి సహాయం చేసామన్నారు.



## ఘనంగా ఆకాశ దీపోత్సవం

నడిగూడెం, నవంబర్ 19, ప్రభాతవార్త : స్థానిక శ్రీ కోదండ రామస్వామి ఆలయంలో బుధవారం రాత్రి ఆకాశ దీపోత్సవ కార్యక్రమం అత్యంత ఘనంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. కార్తీక మాసం పురస్కరించుకొని ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. రత్నవరం, సిరిపురం, వేణుగోపాలపురం గ్రామాలలో ఆకాశ దీపోత్సవం నిర్వహించారు. భక్తులు ఆలయాలకు వెళ్లి నూనె వేసి ఒత్తులు వెలిగించారు. ధ్వజస్తంభానికి ఆకాశ దీపోత్సవాన్ని కట్టి ప్రత్యేక పూజలు చేపట్టారు. ఆలయాల్లో దీపాలు వెలిగించారు. ఆలయ అర్చకులు వరదాచార్యులు ఈ సందర్భంగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు. తీర్థ ప్రసాదాల వినియోగంతో ముగిసింది.

## సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు స్వరాజ్యం

మునగాల ,నవంబర్ 19, ప్రభాతవార్త : కార్మిక ఉద్యమాల సారధి సిఐటియు 4 వ మహాసభలు ఈనెల 24,25 సూర్యాపేట జిల్లా కేంద్రంలో జరుగు మహాసభలను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు బచ్చలకూర స్వరాజ్యం కార్మికులకు పిలుపునిచ్చారు. బుధవారం సిఐటి యు జిల్లా నాల్గవ మహాసభలను జయప్రదం చేయాలని జిల్లా మహా సభల కరపత్రాన్ని వివిధ రంగాల కార్మికులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐక్యత పోరాటం నినాదంతో 1970 లో ఏర్పడిన నాటి నుండి దేశంలో కార్మిక వర్గ హక్కుల పరిరక్షణ కోసం పోరాటం చేస్తుందన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న సరళీకరణ విధానాలకు వ్యతిరేకంగా కార్మికులను ఐక్యపరుస్తూ సమాజంలో శ్రమ దోపిడీని అంతం చేయుటకు పోరాడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కమిటీ సభ్యులు ఎల్ నాగార్జున, రేణుక, ఎం రాజేష్ , గురవయ్య ఎన్ రామారావు, కె నాగేశ్వరరావు, గోపయ్య, అంజయ్య, శ్రీను,రాంబాబు,స్వప్న, ధనమ్మ, మణి, సరోజన పాల్గొన్నారు.



# నందికొండ మున్సిపాలిటీలో పడకేసిన పారిశుద్ధ్యం

### రోడ్లపై పారుతున్న డ్రైనేజీ నీరు
### మున్సిపల్ అధికారుల నిరక్ష్య వైఖరిపై ప్రజల ఆగ్రహం

*నాగార్జుసాగర్.. ప్రభాత వార్తవంబర్. 19*

నాగార్జునసాగర్ నందికొండ మున్సి పాలిటీలో పారిశుద్ధ్య వ్యవస్థ అస్తవ్యస్తంగా తయారయ్యింది. కాలనీలలోని రోడ్లపై డ్రైనేజీ నీరు ప్రవహిస్తున్న మున్సి పాలిటీ అధికారులు నిరక్ష్యంగా వ్యవహరిస్తున్నారని నందికొండ వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



నాగార్జునసాగర్ నందికొండ మున్సి పాలిటీ పైలాన్ కాలనీ పదవ వార్డు ప్రజలు తెలిపిన వివరాల ప్రకారం గత కొంతకాలంగా డ్రైనేజీలు పొంగి నీరు రోడ్లపై నిలిచి దుర్గంధం వెదజల్లుతుందని కాలనీ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు. రోడ్లపై చెత్తాచెదారం పేరుకుపోవడంతో దోమలు వ్యాప్తి చెందుతున్నాయని దీంతో కాలనీవాసులు రోగాల బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా మునిసిపల్ అధికారులు కాలనీలలోని డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచి, రోడ్లపై చెత్తను తీసివేయాలని స్థానికులకు ఇబ్బంది కలగకుండా చూడాలని 10వ వార్డు ప్రజలు కోరుతున్నారు.

# ఘనంగా శతఘటాభిషేకములు

*మేళ్ళచెర్వు నవంబర్ 19 ప్రభాత వా*

స్థానిక శ్రీ ఇష్ట కామేశ్వరి సమేత శ్రీ స్వయంభు శంభులింగేశ్వర స్వామి ఆలయంలో శ్రీగోదా భూనీళ సమేత శ్రీ వేంకటేశ్వరస్వామి, శ్రీ అయ్యప్ప స్వామి, శ్రీ షిరిడి సాయి బాబా, శ్రీ పంచముఖ ఆంజనేయస్వామి, శ్రీ దుర్గాదేవి, శ్రీగణపతి ఆలయాలలో శ్రీనగర్ కాలనీలో వేంచేసియున్న శ్రీదేవి, భూదేవి సమేత శ్రీకళ్యాణ వేంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రియా నగర్ కాలనీలో వేంచేసియున్న శ్రీ కోదండరామ స్వామి, శ్రీకృష్ణాఆలయం, శ్రీ విజయ గణపతి ఆలయాలలో కార్తీక మాసోత్సవ కార్యక్రమాలలో భాగంగా బుధవారం శతఘటాభిషేకములు కార్తీక దీపపూజలు, కార్తీక, దామోదర ఆరాధనలు, శ్రీవిష్ణున హస్ర నామపారాయణములు, పంచా మృత అభిషేకములు, అర్చనలు, మంగళ హారతులు, దీప ప్రార్థనలు గోమాతకు పూజలు, దైవ నామ స్మరణ భజనలు, ఆకాశదీపోత్సవ ములు, గుడి సేవలు, అన్న ప్రసాద వితరణ అనేక ఆరాధనలు, విశేష పూజలు వైభవంగా జరిగాయి. ఈ రాధాకృష్ణమూర్తి శర్మ, శివ విష్ణు వర్ధన శర్మ, శివ ధనుంజయ శర్మ, సాయి మహేష్ శర్మ, యాతవాకిళ్ళ భానుకిరణ్ శర్మ, సుద ర్శనం ప్రసాదాచార్యులు, మోహన



కృష్ణమాచార్యులు, నల్లాన్ చక్రవర్తుల వెంకట ప్రసాదాచార్యులు, చెట్లూరి వాసుదేవాచార్యులు, భట్టర్ శేషు, స్వర్ణయాజి వెంకటనారాయణ, వామదేవ శివాచార్య, మారేపల్లి పవన్ కుమారాచార్యులు, కూన్రెడ్డి కొండారెడ్డి, లంకెల నర్సింహా రెడ్డి నిర్వహణాధికారి నాగెళ్ళ శంభి రెడ్డి, చైర్మన్ చాగంరెడ్డి శంబిరెడ్డిలతో పాటుఅధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు

# అంజయ్యను సత్కరించిన అడిషనల్ కలెక్టర్



*రాజాపేట, నవంబర్ 19, ప్రభాతవార్త :*

కలెక్టర్ కార్యాలయం లో బుధవారం అంతర్జాతీయ వయోవృద్దుల దినోత్సవ సందర్భంగా జరిగిన కార్యక్రమం లో రాజాపేట మండలంలో వయోవృద్దుల సమస్యలపై విశిష్ట సేవలందిస్తున్న, రఘునాథ్పూర్ గ్రామ నివాసి మిట్ట అంజయ్య ని అడిషనల్ కలెక్టర్ జి. వీరా రెడ్డి , స్త్రీ శిశు సంక్షేమ, వయోవృద్దుల సంక్షేమ జిల్లా అధికారి నర్సింహా రావు లు, కార్యాలయ సిబ్బంది సర్టిఫికెట్, శాలువా, జ్ఞాపిక తో సత్కరించారు. ఈ కార్యక్రమం లో టాస్క జిల్లా అధ్యక్షులు ఎర్రగుంట వెంకటేశం, ప్రధాన కార్యదర్శి దర్గాయ్ నర్సింగారావు, జిల్లా యూనిట్, మండలం నుండి, ప్రధాన కార్యదర్శి బిర్రు సుదర్శన్, కార్యవర్గసభ్యులు చిన్నం చంద్రశేఖర్, మండల శాఖ సభ్యులు పాల్గొన్నారు.

# తడిసిన ధాన్యం ప్రభుత్వమే కొనుగోలు చేయాలి

*మఠంపల్లి. నవంబర్ 19 ప్రభాతవార్త.*

గత ఏడాది వేసంగిలో ప్రభుత్వం కొనుగోలు చేసిన వరి ధాన్యానికి నేటికీ బోనస్ రాలేదని వెంటనే బోనస్ ఇవ్వాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు పల్లె వెంకటరెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం మండలంలోని చౌటపల్లిలో సంఘంశాఖ మహాసభలో మాట్లాడుతూ. వేసంగి బోనస్ రాక, వాన కాలంలో యూరియా సరిగా అందక, అష్ట కష్టాలు పడి రైతు పంట పండిస్తే గత 15 రోజుల క్రితం కురిసిన భారీ వర్షాలకు వరి పంట నేల ఒరిగిందన్నారు. తడిసిన ధాన్యాన్ని మొత్తం ప్రభుత్వమే కొనుగోలు చేయాలన్నారు. పంట నష్టపోయిన ప్రతి రైతుకు నష్టపరిహారం ఎకరానికి 30 వేలు అందించాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం పత్తి ఎకరానికి ఏడు క్వింటాలు మాత్రమే కొనుగోలు చేస్తామని చెప్పారని, ఎకరానికి 12 నుండి 14 క్వింటాల పత్తి దిగుబడి అవుతుందన్నారు. పండిన పత్తినంత సీసీఐ ద్వారానే



కొనుగోలు చేయాలన్నారు. సంఘం సీనియర్ నాయకులు శాఘంరెడ్డి జగన్మోహన్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈకార్యక్రమంలో జిల్లా గిరిజన సంఘం అధ్యక్ష కార్యదర్శులు భూక్యా పాండు నాయక్, మాలోత్ బాలు నాయక్, ఇరిగెల వెంకటరెడ్డి, శాఘంరెడ్డి సీతమ్మ, పి రాము, కే. వెంకటరెడ్డి, సత్యం, గోవిందమ్మ, లచ్చయ్య, వెంకన్న, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## బాలికలు ఆత్మరక్షణ పై అవగాహన కలిగి ఉండాలి

*. నేరేడుచర్ల నవంబర్ 19 ప్రభాతవార్త*

ఉద్యోగ వ్యాపార వివిధ రంగాలలో పనిచేస్తున్న ,మహిళలు బాలికలుఆత్మరక్షణ పై అవగాహన కలిగి ఉండాలని ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ క్లబ్ నేరేడుచర్ల హరివిల్లు శాఖ నారిసెల్ డైరెక్టర్ వీరవల్లి శ్రీలత అన్నారు. ఝాన్సీ లక్ష్మీబాయి జయంతి సందర్భంగా బుధవారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థినిలకు ఆత్మ రక్షణ పై శిక్షణ ఇచ్చిన సందర్భంగా మాట్లాడుతూ పోరాట యోధురాలు ఝాన్సీ లక్ష్మీబాయి ధైర్యానికి ప్రతీకగా మనందరికీ ఆదర్శప్రాయమని , ఆడది అంటే అబల కాదు అగ్గి రవ్వలా ఎగిసిపడాలి, నేటి ఆధునిక ప్రపంచంలో మహిళలు ఎన్నో చోట్ల ఉద్యోగాలు చేస్తూ వ్యాపారాలు చేస్తూ ఎన్నో రంగాల్లో ముందు ఉంటున్నారని ప్రతి చోట ఆపద పొంచి ఉంటుందని తమను తాము కాపాడుకోవడం కోసం ఆత్మరక్షణఅనేది చాలా అవసరమని అన్నారు. నేడు బాలికల కు తమను తాము రక్షి ంచు కోవడానికి ఆత్మరక్షణ కళ అనేది చాలా అవసరమని అందులో నియుద్ధ కర్రసాము లో ప్రావీణ్యం పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో నాగమణి, బట్టు మధు, ఎం యాదగిరి ఉపాధ్యాయులు బి బికోజి ర్ కోటేశ్వరరావు పాల్గొన్నారు.

## నాగార్జున సాగర్ వార్త

### ఇందిరాగాంధీ సేవలు చిరస్మరణీయం.



*త్రిపురారం,నవంబర్ 19. ప్రభాతవార్త:.*

భారత తొలి మహిళా ప్రధానమంత్రిగా ఇందిరాగాంధీ దేశానికి అందించిన సేవలు చిరస్మరణీయమని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముడిమాళ్ళ బుచ్చిరెడ్డి అన్నారు. ఇందిరాగాంధీ 108వ జయంతి సందర్భంగా బుధవారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి పేదలకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన పలువురు వక్తలు దేశ ప్రధానిగా ఎన్నో పరిపాలన సంస్కరణలు చేపట్టి రాజభరణాల రద్దు, బ్యాంకుల జాతీయ కరణ తదితర ఎన్నో సంస్కరణలు చేపట్టిన ఆమె స్ఫూర్తి నేటి యువతకు ఆదర్శమన్నారు. ఆమె చూపిన దారిలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణలో పలు సంక్షేమ, అభివృద్ధి పథకాలు అమలు చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు అనుముల శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు మర్ల చంద్రారెడ్డి, అనంతరెడ్డి, వెంకట్ రెడ్డి, జానయ్య, కసిరెడ్డి నరేష్, వేణు, పోలగాని సైదులు గౌడ్, హుస్సేన్ తదితరులున్నారు.

### ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ.



*త్రిపురారం, నవంబర్ 19. ప్రభాతవార్త:*

నాగార్జునసాగర్ శాసన సభ్యులు కుందూరు జయ వీర్ రెడ్డి సహకారంతో మంజూరైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను బుధవారం మండలంలోని పెద్ద దేవు లపల్లి గ్రామంలో జిల్లా ఐఎన్టీయూసీ అధ్యక్షులు అంబటి సోమయ్య ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. గ్రామానికి చెందిన అంబటి సాయికుమార్ రూ 19,000/ల గంగుల రాజేష్ కుమార్ కు రూ 49,000/ల సింగం అంజయ్య కు రూ 19,500/ల విలువ గల చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయనిధి పథకం ద్వారా కార్పొరేట్ వైద్యం పేదలకు అందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ మాజీ చైర్మన్ నరేందర్, మాజీ ఎంపీటీసీ అంబటి రాము, కాంగ్రెస్ నాయకులు గుండెబోయినగేష్ యాదవ్, నాయకులు గణేష్, ఖలీల్, సైదులు, మునీర్, తరుణ్ తదితరులున్నారు.

### మృతుడి కుటుంబానికి సహాయం

*గట్టుప్పల్ : ప్రభాతవార్త*



గట్టుప్పల్ లో ఇటీవల మృతి చెందిన పగిల్లా శంకరయ్య కుటుంబాన్ని ఈ ఎల్ వి బాస్కర్ ఫౌండేషన్ డైరెక్టర్ ఇరుగుదిండ్ల అశోక్ బుధవారం పరామర్శించారు. ఫౌండేషన్ తరఫున క్వింటాల్ బియ్యం అందజేశారు. ఇకపై వారి పిల్లల చదువులు, గృహ నిర్మాణానికి అవసరమైన సహాయాన్ని ఫౌండేషన్ భరోసాగా అందిస్తుందని అశోక్ తెలిపారు. బాధలో ఉన్న కుటుంబానికి అండగా నిలవడం తమ సంస్థ యొక్క సామాజిక బాధ్యతగా అన్నారు. ఈ కార్యక్రమంలో గోరిగే శంకర్, బండమీది కిరణ్, పెదగని మనోజ్, పగిల్లా శంకరయ్య, వెంకటయ్య, పెదగాని నాగరాజు, ప్రవీణ్ రెడ్డి, మాథగని సందీప్, మకం అజయ్, బొట్ట శ్రవణ్, బండారు నరేష్, దుబ్బాక వెంకట్, డీజె మహేష్, సాయిబాబా, వెంకటేశం పాల్గొన్నారు.

# ˇప్రపంచం మొత్తం కమ్యూనిస్టు వైపు ఆలోచిస్తోంది

*గట్టుప్పల్, ప్రభాతవార*

దేశంలో పేద ప్రజల హక్కుల కోసం ఎన్నో పోరాటాలు, త్యాగాలతో నిలిచిన పార్టీ సిపిఐ అని నల్లగొండ జిల్లా సిపిఐ కార్యదర్శి, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం అన్నారు. సిపిఐ 100 ఏళ్ల జరుపుకుంటున్న సందర్భంగా ఖమ్మంలో జరిగే భారీ బహిరంగ సభ విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈనెల 15న గద్వాల్ నుండి ఖమ్మం వరకు సాగుతున్న సిపిఐ ప్రచార బస్సు జాత బుధవారం గట్టుప్పల్ మండలానికి చేరుకుంది. స్థానిక కమ్యూనిస్టు నాయకులు భారీ ఎత్తున బైక్ ర్యాలీ నిర్వహించి జాతాను ఘనంగా స్వాగతించారు. అంబేద్కర్ చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం మాట్లాడుతూˇప్రపంచవ్యాప్తంగా కమ్యూనిస్టు సిద్ధాంతాల ప్రాబల్యం మరింత పెరుగుతోంది. ప్రపంచం మొత్తం కమ్యూనిస్టుల నాయకత్వం వైపే చూస్తోంది. స్వాతంత్రం వచ్చిన తర్వాత ప్రభుత్వ భూములను పేదలకు పంచాలని పోరాడిన ఏకైక పార్టీ సిపిఐ. పేదల మీద దాడి చేసే కేంద్ర ప్రభుత్వ చట్టాలకు ఎప్పటికప్పుడు సిపిఐనే ఎదురు నిలిచింది," అని అన్నారు. అలాగే, రాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టుల సాధనలో సిపిఐ చేసిన అలుపెరుగని పోరాటాలను గుర్తుచేసుకున్నారు.ˇనల్గొండ జిల్లాలో నిజాం నిరంకుశ పాలన, పెత్తందారీ వ్యవస్థలకు వ్యతిరేకంగా కమ్యూనిస్టులు ప్రాణత్యాగాలు చేస్తూ పోరాడారు. ఒక్క కమ్యూనిస్టు కార్యకర్త వెయ్యిమందితో సమానం. పత్తి కొనుగోళ్లలో సిసిఐ ఎకరానికి 7 క్వింటాల పరిమితి విధించడం పేద రైతులకు ఇబ్బంది కరం. కేంద్రం వెంటనే పత్తి కొనుగోలు విధానాన్ని మార్చాలి," అని మండిపడ్డారు. ఈనెల 26న ఖమ్మంలో జరగబోయే భారీ బహిరంగ సభను



విజయవంతం చేయాలని కార్యకర్తలకు ఈ కార్యక్రమంలో పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలోసిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బాల నరసింహ, తెలంగాణ ప్రజానాట్య మండలి రాష్ట్ర అధ్యక్షుడు శ్రీనివాస్, తెలంగాణ ప్రజానాట్యమండలి రాష్ట్ర సహ కార్యదర్శి బుడిగపాక జగన్,సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు గురుజ రామచంద్రం, తీర్పారి వెంకటేశ్వర్లు, మండల కార్యదర్శి భీమనపల్లి రమేష్, చాపల శ్రీనివాస్, జిల్లా కౌన్సిల్ సభ్యులు సురిగి చలపతి, , రాపోలు సత్తయ్య, యాదయ్య, లక్ష్మయ్య, ముత్యం, శేఖర్, కారింగు శ్రీను, గోస్కొండ లింగయ్య తదితరులు పాల్గొన్నారు.




## ఘనంగా ఇందిరాగాంధీ జయంతి వేడుకలు



*చండూరు,19 నవంబర్, ప్రభాతవార్త:*

చండూరు మున్సిపాలిటీ లోగల ఇందిరా గాంధీ చౌరస్తా వద్ద బుధవారం దివంగత మాజీ ప్రధానమంత్రి, మొదటి మహిళా ప్రధానమంత్రి ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అనంత చంద్రశేఖర్ గౌడ్ పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆమె ఆశయాల సాధనకై కృషి చేయాలని ,కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్క కార్యకర్త పాటుపడాలని కోరారు ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ ధోటి సుజాత వెంకటేష్ యాదవ్,అంగడిపేట మాజీ సర్పంచ్ నల్లగంటి మల్లేశం, మంచుకొండ సంజయ్, కారింగు రామ్మూర్తి , కల్లెట్ల మారయ్య, పన్నాల లింగయ్య, గండూరి జనార్ధన్, భూతరాజు దశరథ, ఐత రాజు మల్లేష్, భూతరాజు దశరథ, ఇరిగి వెంకటేశం, దోటి చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# ...పెళ్లిళ్ల మార్కెట్‌లో కొత్త మార్పులు..

**అబ్బాయిల కోసం వధువులు అరుదు.**

**.కుటుంబాల్లో పెరుగుతున్న ఆందోళన**

*...చండూరు, 19నవంబర్, ప్రభాతవార్త:*

రాష్ట్రంలో పెళ్లిళ్ల సందడి మొదలైనప్పటికీ.. వరులకు వధువుల కోసం చేసే శోధన మాత్రం మరింత క్లిష్టంగా మారింది. కొన్ని సంవత్సరాలుగా పెళ్లి వయసు దాటుతున్న యువకుల సంఖ్య పెరుగుతుండగా, వారికి సరిపోయే మ్యాచ్‌లు దొరకడం కష్టమవుతోందని వివాహ సంస్థలు, సామాజిక వేత్తలు చెబుతున్నారు. గ్రామాల నుంచి నగరాల దాకా ˇఅమ్మాయి దొరకడం లేదు" అన్న మాట తరచూ వినిపిస్తోంది. ప్రస్తుతం యువతులు కెరీర్, ఆర్థిక స్వాతంత్ర్యం, స్వేచ్ఛ వంటి అంశాలను ప్రాధాన్యంగా చూస్తున్నారు. పెళ్లిపై ఉన్న దృక్పథం మారడంతో, చాలామంది 'సెటిల్డ్ కెరీర్ తర్వాతే పెళ్లి' నిర్ణయాన్ని తీసుకుంటున్నారు. ˇఇప్పటి అమ్మాయిలు స్వయం సమర్థత వైపు సాగుతున్నారు. పెళ్లిలో కాంప్రమైజ్ చేయడానికి ముందుకు రావడం లేదు" అని ప్రొఫెసర్ అనంత రామయ్య అభిప్రాయపడ్డారు. మ్యారేజ్ బ్యూరోల దృష్టిలో పరిస్థితి అగమ్య గోచరం గా ఉన్నట్లు తెలుస్తోంది. వధువుల సంఖ్య కన్నా వరుల రిజిస్ట్రేషన్లు మూడు రెట్లు ఎక్కువగా ఉన్నట్లు చెబుతున్నారు.ˇఒక మంచి అబ్బాయి ప్రొఫైల్‌కు ఇంతకుముందు పది మంది వరకూ అమ్మాయిల వివరాలు వచ్చేవి. ఇప్పుడు రెండు-మూడు ప్రొఫైల్‌లు కూడా దొరకడం కష్టంగా మారింది" అని ఒక బ్యూరో అధికారి తెలిపారు. ఒక నిర్వాహకుడు వ్యాఖ్యానిస్తూ, గతంలో అమ్మాయిల కుటుంబాలు అబ్బాయిలను చూసుకునేవి. ఇప్పుడు అబ్బాయిల కుటుంబాలే వరుసలో నిలబడే పరిస్థితి వచ్చింది" అని చెప్పారు. గ్రామీణ ప్రాంతాల్లో మరింత ప్రభావం కనిపిస్తోందని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

గ్రామాల్లో మరింత క్లిష్ట పరిస్థితి ఉందని పెద్దలు చెబుతున్నారు. ఉద్యోగం లేని అబ్బాయిలకు మాత్రమే కాదు.. మంచి పని చేసేవారికీ సరైన పరిచయాలు దొరకడంలేదని వారు అంటున్నారు. ఊళ్లలో పెళ్లిళ్లు అరుదైనవయ్యాయి. ఇప్పుడు ఇతర జిల్లాలు, రాష్ట్రాల నుంచి కోడళ్ల కోసం చూడాల్సి వస్తోంది" అని గ్రామ పెద్దలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జనాభా నిష్పత్తి ప్రభావం కూడాఇటీవలి సర్వేల్లో యువతలో లింగ నిష్పత్తి స్వల్పంగా మారినట్లు కనిపిస్తోంది. ఈ తేడా భవిష్యత్తులో పెళ్లిళ్ల సంఖ్య, అవకాశాలపై మరింత ప్రభావం చూపవచ్చని చెబుతున్నారు. పెళ్లిళ్ల ఖర్చులు పెరగడం మరో అడ్డంకి. పెళ్లి ఖర్చులు ఆకాశాన్నంటడంతో, చాలా కుటుంబాలు



పెళ్లిని వాయిదా వేసుకుంటున్నాయి. కొందరు 'పర్ఫెక్ట్ మ్యాచ్' కోసం నెలల తరబడి ఎదురుచూడాల్సి వస్తోంది.ˇమా అబ్బాయి మంచి ఉద్యోగం చేస్తాడు, మంచి కుటుంబం నుండి అయినా సరైన అమ్మాయి దొరకడం లేదు. అంతా అంచనాలు పెరిగిపోయాయి" అని తల్లిదండ్రులు చెబుతున్నారు. ఇకముందు పెళ్లి వయసు మరింత పెరిగే అవకాశం ఉందనీ, అమ్మాయిలకు ఎంపిక స్వేచ్ఛ, ప్రమాణాలు ఇంకా , పెరుగుతాయనీ, అబ్బాయిలకు పోటీ పెరుగుతుంధని అంటున్నారు. !!కుటుంబాలు తమ ఆలోచనలను సడలించాల్సిన అవసరం ఉండవచ్చని అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. వివాహ వ్యవస్థలో నెమ్మదిగా మారుతున్న ఈ కొత్త సమీకరణ యువకుల కుటుంబాలను ఆలోచింపజేస్తోంది. జాతకం, ఉద్యోగం, కులం వంటి కఠిన ప్రమాణాలను తగ్గించి, వ్యక్తిత్వం, పరస్పర అవగాహన, విలువలకు ప్రాధాన్యం ఇస్తేనే కొత్త పరిస్థితుల్లో పెళ్లిళ్లు సులభం అవుతాయని నిపుణులు సూచిస్తున్నారు.

## ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యానికి సన్మానం



*చండూరు,19 నవంబర్, ప్రభాతవార్త:*

భారత కమ్యూనిస్టు పార్టీ బస్సు ప్రచార యాత్రలో భాగంగా బుధవారం చండూరు మున్సిపాలిటీ చేరుకున్న సందర్భంగా చండూరులో ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యంను స్థానిక కాంగ్రెస్ నాయకులు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు సన్మానించిన వారిలో కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షులు అనంత చంద్రశేఖర్ గౌడ్ ,మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ గంట సత్యం , అంగడిపేట మాజీ సర్పంచ్ నల్లగంటి మల్లేశం ఉన్నారు.

## ఘనంగా ఝాన్సీ లక్ష్మీబాయి జయంతి ఉత్సవాలు



*కొండమల్లేపల్లి, 19 నవంబర్, ప్రభాతవార్త:*

అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఎబివిపి కొండమల్లె పల్లీ నగర శాఖ ఆధ్వర్యంలో బుధవారం (స్త్రీ శక్తి దివాస్)ఝాన్సీ లక్షీ మ్రబాయి జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ నగర గర్ల్స్ కన్వీనర్ బీ. సుస్మిత పాల్గొని మాట్లాడుతూ ప్రతి విద్యార్థిని ఝాన్సీ లక్షి మ్రబాయి, రాణి రుద్రమదేవి వంటి మహనీయ స్త్రీలను ఆదర్శంగా తీసుకుని వారి యుద్ధనైపుణ్యం, ధైర్యసాహసాలను జీవితంలో అలవరచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నల్గొండ విభాగ్ హాస్టల్స్ కన్వీనర్ యలమల గోపీచంద్, నగర కార్యదర్శి పర్వతం దినేష్, సంయుక్త కార్యదర్శి చరణ్, ఈశ్వర్ ఐత రాజు కొండల్, అనుష్క, స్వంధన, వైనవి కళాశాల ఏబీవీపీ అధ్యక్ష కార్యదర్శులు , కార్యకర్తలు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లను త్వరగా పూర్తి చేసుకోవాలి



*తుర్కపల్లి ,నవంబర్ 19 ప్రభాతవా*

ఇందిరమ్మ ఇండ్లను త్వరగా పూర్తి చేసుకోవాలని ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులు బొత్త రాములు అన్నారు..బుధవారం తుర్కపల్లి మండలం గంధ మల్ల గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సమావేశాన్ని పంచాయతీ కార్యదర్శి నవీన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇండ్లు ఏ దశలో ఉన్నాయో అడిగి తెలుసుకున్నారు. లబ్ధిదారులందరూ త్వరగా ఇండ్లను పూర్తి చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు శాగ బాలరాజు, జూపల్లి తిరుపతి, ఆలేటి శ్రీశైలం, 40 మంది ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు పాల్గొన్నారు

## చిరు వ్యాపారులకు రుణాలు మంజూరు చేయాలి



*చండూరు, 19 నవంబర్, ప్రభాతవార్త:*

చండూరు మున్సిపల్ కార్యాలయంలో కమీషనర్ ఎల్.మల్లేశం అద్వర్యంలో ˇపట్టణ స్థాయి బ్యాంకర్స్ సమావేశాన్ని బుధవారం నిర్వహించారు. సమావేశంలో మున్సిపల్ కమిషనర్ మల్లేశం మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలో 202425 ఆర్థిక సంవత్సరం మెప్మాకు సంబందించిన మహిళా సంఘాలకు బ్యాంకు రుణాలు, వ్యక్తిగత రుణాలు త్వరితగతిన మంజూరు చేయాలని ఉన్నారు. అదేవిధంగా చిరు వ్యాపారుల, స్వయం సహాయక సంఘాల కొత్త అకౌంట్స్ ఓపెన్ చేయుటకు , చిరు వ్యాపారులకు పెండింగ్ లో ఉన్న రూ. 15,000 లు, 25,000లు 50,000/లు శ్రీనిది లోన్స్ మంజూరు చేయుటకు బ్యాంకు మేనేజర్స్ తో సమీక్షా సమావేశం నిర్వహించినట్టు మున్సిపల్ కమిషనర్ తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా మిషన్ కోఆర్డినేటర్ శివాజీ, బ్యాంకు మేనేజర్స్, టిఎంసి ఎన్. సరిత , మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబాల పాలిటి వరం కళ్యాణలక్ష్మి

### నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం

**కట్టంగూర్, నవంబర్ 19, ప్రభాతవార్త,** తెలంగాణలోని పేదింటి ఆడబిడ్డలకు కల్యాణ లక్ష్మి, షాది ముబారక్ పథకాలు ఒక వరమని నకిరేకల్ శాసన సభ్యులు వేముల వీరేశం పేర్కొన్నారు. బుధవారం మండలంలోని తహ శీల్దార్ కార్యాలయంలో మండలంలోని లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి, షాది ముబారక్ చెక్కులను, ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను ఎమ్మెల్యే వీరేశం చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆడబిడ్డలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని, మహిళలకు ఉచిత బస్సు, వడ్డీ లేని రుణాలు అందిసున్నామని పేర్కొన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం పదేండ్ల పాలనలో ధనిక రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా మార్చారని వీరేశం విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పేదలకు ఉపయోగ పడే విధంగా ఆరోగ్యశ్రీ పరిమితి 10 లక్షల వరకు పెంచామని తెలిపారు. త్వరలో నకిరేకల్ లో 100 పడకల ఆసుపత్రి ప్రారంభిస్తామని అన్నారు. రూ.200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణం చేపడుతున్నామని తెలిపారు. నేడు పేదలకు సన్నబియ్యం ఇస్తున్నామని, ఇందిరమ్మ ఇండ్లను కూడా దశల వారీగా కేటాయిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కట్టంగూర్ తహశీల్దార్ పుష్పలత, ఎంపీడీవో పెరుమాళ్ళ జ్ఞాన ప్రకాశరావు, మాజీ జెడ్పిటిసిలు



మాద యాదగిరి, సుంకరబోయిన నరసింహ, మాజీ ఎంపీపీ కొండ లింగస్వామి, కాంగ్రెస్ పార్టీ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెద్ది సుక్కయ్య గౌడ్, ఎస్సై మునుగోటి రవీందర్, నకిరేకల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు గుండు పరమేష్ గౌడ్, బండారు కృష్ణ, నాయకులు అయితగోని నారాయణ, నంద్యాల వెంకట్ రెడ్డి, గడుసు శంకర్ రెడ్డి, మిట్టపల్లి శివశంకర్, ఎడ్ల పెద్ద రాములు, మర్రి రాజారత్నం, బూరుగు శ్రీను, దార బిక్షం, గట్టిగొర్ల సత్తయ్య, ముక్కామల శేఖర్, రెడ్డిపల్లి వీరస్వామి, బొడ్డుపల్లి సైదులు, బొజ్జ శ్రీను, ముత్యాల లింగయ్య, చౌగోని రవి, వివిధ శాఖల అధికారులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలకు స్ఫూర్తినిచ్చిన లయన్స్ కార్యక్రమాలు

### లయన్స్ క్లబ్ వైస్ డిస్టిక్ గవర్నర్ కె వి. ప్రసాద్ కట్టంగూరు జెడ్పిహెచ్ఎస్ కు 12 డ్యూయల్ బెంచీల బహుకరణ




**కట్టంగూర్, నవంబర్ 19, ప్రభాతవార్త** సేవా కార్యక్రమాలే లక్ష్యంగా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో చేపట్టిన పలు సేవా కార్యక్రమాలు ప్రభుత్వాలు అమలు చేసే సంక్షేమ పథకాలకు ఎంతో స్ఫూర్తినిచ్చాయని లయన్స్ క్లబ్ నల్గొండ వైస్ డిస్టిక్ గవర్నర్, ప్రముఖ న్యాయవాది కె.వి.ప్రసాద్ అన్నారు. నల్గొండ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థుల కోసం లయన్స్ క్లబ్ సీనియర్ సభ్యుడు బండారు హరినాథ్ సతీమణి యోగమాల జ్ఞాపకార్థం, నల్గొండ లయన్స్ క్లబ్ అధ్యక్షులు నిమ్మల పిచ్చయ్యల సహకారంతో 12 డ్యూయల్ డెస్క్ బెంచ్ లను బుధవారం బహూకరించారు. ఈ సందర్భంగా బుధవారం పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో విస్తృతంగా సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సేవే లక్ష్యంగా తమ క్లబ్ పనిచేస్తుందని పేర్కొన్నారు. తమ క్లబ్బుల ఆధ్వర్యంలో చేపట్టిన కార్య కమాలను స్ఫూర్తిగా తీసుకొని గత ప్రభుత్వం పాఠశాల విద్యార్థులకు స్నాక్స్ కార్యక్రమాన్ని అమలు చేసిందని చెప్పారు. ప్రధానంగా పేద విద్యార్థులు విద్యను అభ్యసించే ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ప్రాధాన్యత నిచ్చి వసతులు కల్పనకు చేయూతన అందించడంతోపాటు విద్యార్థుల కోసం విరివిగా వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. కట్టంగూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదివే విద్యార్థులకు త్వరలో క్లబ్బు ఆధ్వర్యంలో ప్రత్యేక తరగతుల సమయంలో స్నాక్స్ ను అందిస్తామని హామీ ఇచ్చారు. అదేవిధంగా 10వ తరగతిలో అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు నగదు ప్రోత్సాహాల ను అందించినట్లు చెప్పారు. కార్యక్రమం జరిగేటప్పుడు విద్యార్థులు నేలపై కూర్చోవడానికి గమనించి వారికి కార్పెట్లను అందించేందుకు లయన్ లీడర్ బండారు రామలింగం ముందుకు రావడం హర్షనీయమన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులు లక్ష్యాన్ని ఏర్పరచు కొని క్రమశిక్షణతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. చదువుల్లో ప్రతిభ ఉండి చదువుకునేందుకు ఆర్థిక స్తోమత లేని వారికి క్లబ్ ఆధ్వర్యంలో సాయం చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు చెప్పారు. 12 డిస్క్ బెంచీలను అందించిన దాతలు బండారు హరినాథ్, నిమ్మల పిచ్చయ్యలను ఈ సందర్భంగా అభినందించారు. నల్లగొండ లయన్స్ క్లబ్ అధ్యక్షుడు నిమ్మల పిచ్చయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రీజియన్ చైర్ పర్సన్ మిరియాల యాదగిరి, లయన్ లీడర్లు బండారు రామలింగం, చిలుకూరి రామకృష్ణ అశోక్, సాయి కుమార్, కృష్ణయ్య, పాఠశాల ఇన్చార్జి హెచ్ఎం కొంక అంథోని, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# అరెస్ట్ చేసిన మావోయిస్టు నాయకులను కోర్టులో హాజరు పర్చాలి

### హిడ్మా బూటకపు ఎన్ కౌంటర్ పై సుప్రీం కోర్ట్ సిట్టింగ్ జడ్జి చే విచారణ జరిపించాలి

### దిశ। (లీలి) న్యూడెమోక్రసీ, నల్లగొండ జిల్లా కమిటీ డిమాండ్

**నకిరేకల్ ప్రభాతవార్త నవంబర్ 19** మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ కార్యదర్శి తిప్పరి తిరుపతిని, కేంద్ర నాయకులు దేవ్ జీనీ ఆంధ్రప్రదేశ్ పోలీసుల అదుపులో ఉన్నారని తెలుస్తున్నది. వారికి ప్రాణ ప్రమాదం ఉన్నందున తక్షణమే కోర్టులో హాజరు పరచాల్సిందిగా సిపిఐ(ఎం.ఎల్ ) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి సాగర్, ఏ ఐ కె యం యస్ జిల్లా కార్యదర్శి అంబటి చిరంజీవి లు డిమాండ్ చేశారు. నకిరేకల్ పట్టణంలోని కామ్రేడ్ యానాల మల్లారెడ్డి స్మారక భవనంలో ఎన్ కౌంటర్ అమరులైన వారికీ నివాళులు అర్పించి మాట్లాడారు. ఆయనతోపాటు మరో 50 మందికి పైగా ఆంధ్రప్రదేశ్లో వివిధ సెంటర్లలో పోలీసులు అదుపులోకి తీసుకున్నట్టుగా తెలుస్తున్నదన్నారు. తిప్పరి తిరుపతి తో సహా వీరందరికీ ప్రాణం ఉన్నందున వెంటనే కోర్టులో హాజరు పరచాలని డిమాండ్ చేశారు. ఈ సంఘటనపై ఆంధ్రప్రదేశ్ హైకోర్టు తక్షణమే స్పందించి ఈ అరెస్టులపై సుమోటోగా తీసుకొని వారిని కోర్టులో హాజరుపరచవలసిందిగా ఆంధ్రప్రదేశ్ పోలీసులను



ఆదేశించవలసిందిగా సిపిఐ(ఎం.ఎల్) న్యూడెమోక్రసీ హైకోర్టుకు విజ్ఞప్తి చేస్తున్నదని అన్నారు. వివిధ రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, పౌర హక్కుల సంఘాలు ఈ సంఘటనపై వెంటనే స్పందించి ప్రభుత్వపై ఒత్తిడి తీసుకు రావాల్సిందిగా కోరినారు. కేంద్ర ప్రభుత్వం బూటకపు ఎన్ కౌంటర్స్ ఆపాలని ప్రజలు, ప్రజాస్వామిక వాదులు నినదించాలని పిలుపునిచ్చారుఈ కార్యక్రమంలో సీపీఐ (ఎంఎల్)న్యూడెమోక్రసీ నాయకులు బొమ్మిడి నగేష్, రావుల లింగయ్య, బీరెడ్డి సత్తిరెడ్డి,వేముల శంకర్ మామిడోజు వెంకటేశ్వర్లు, మామిడి ఎల్లయ్య, బి. వి చారి, అంబటి నర్సయ్య, ఏనుగు సత్తిరెడ్డి, కల్లూరి అయోధ్య, సిలువరు జానయ్య, డి. మల్లయ్య, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా స్త్రీ శక్తి దివస్

**చిట్యాల, నవంబర్ 19, ప్రభాతవార్త** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ చిట్యాల శాఖ ఆధ్వర్యంలో స్త్రీ శక్తి దివస్ ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చిట్యాల నగర కార్యదర్శి , మహాత్మా గాంధీ యూనివర్సిటీ ఉపాధ్యక్షుడు కొంపల్లి సూర్య మాట్లాడుతూ భారత వీరనారి, అసమాన ధైర్యసాహసాల ప్రతీక రాణి ఝాన్సీ లక్ష్మీబాయి జీవితం, ఆమె నాయకత్వం, త్యాగం, మాతృభూమి పట్ల ఉన్న అపార భక్తిని స్మరించుకున్నారు. ఈ కార్య క్రమంలో నగర ఉపాధ్యక్షుడు గణేష్, యశ్వంత్, ఫణింద్ర, శశి, కావ్య, మాధురి తదితరులు ఉన్నారు.




# ఇందిరా గాంధీ విగ్రహానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే వేముల వీరేశం

నకిరేకల్ ప్రభాతవార్త నవంబర్ 19



మాజీ ప్రధాని భారతరత్న స్వర్గీయ శ్రీమతి ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా నకిరేకల్ శాసనసభ్యులు వీరేశం నాయకత్వంలో నగరికల్ మెయిన్ సెంటర్ నందు ఇందిరా గాంధీ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు అనంతరం మాట్లాడుతూపేదరిక నిర్మూలన కోసం అనేక పథకాలను రూపొందించి ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేసిన ఉక్కు మహిళ. అధ్యక్షులు ఏసు పాదం సీనియర్ నాయకులు పన్నాల రాఘవరెడ్డి కౌన్సిలర్లు గాజుల సుకన్య శ్రీనివాస్ బానోత్ వెంకన్న రాచకొండ సునీల్ గౌడ్ లక్ష్మీనారాయణ పోతుల రవీందర్ గడ్డం స్వామి శిగ శ్రీను గౌడ్ రాచకొండ వెంకన్న గౌడ్ దొడ్డయ్య లింగాల వెంకన్న తదితరులు పాల్గొన్నారు పాల్గొన్నారు

# మాజీ యంపిటీసి బల్గూరి సైమన్ కి సతీ వియోగం



**శాలిగౌరారం ప్రభాతవార్త నవంబర్ 19**

శాలిగౌరారం మండలం అడ్లూరు గ్రామంలో మాజ యంపిటీసి బల్గూరి సైమన్ సతీమణి శ్రీమతి బల్గూరి లలితమ్మ.. అనారోగ్యంతో మృతి చెందారు విషయం తెలుసుకున్న జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు అన్నెబోయిన సుధాకర్ వారి భౌతికఖాయంపై పూలమాల వేసి నివాళులర్పించి అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు వారి వెంట జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు పెరుమాండ్ల నరేష్..,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు బొల్లికొండ గణేష్ యాదవ్..,మండల నాయకులు మంగదుడ్ల శ్రీనివాస్..,మార్కెట్ కమిటీ డైరెక్టర్ బోడ దానయ్య..,యూత్ కాంగ్రెస్ మండల నాయకులు మాదగోని గోపి.., రామగిరి గ్రామ శాఖ అధ్యక్షులు మొగుల్ల శ్రీను..,నాయకులు బోడ సైదులు.., విళీగి। మండల నాయకులు చిల్లంశెట్టి సాయి గణేష్.. తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరా గాంధీకి ఘన నివాళులు

**చిట్యాల, నవంబర్ 19, ప్రభాతవార్త** భారతరత్న మాజీ ప్రధాని ఇందిరా గాంధీ 108వ జయంతి ని చిట్యాల పట్టణంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి



పూలమాలలు వేసి దేశానికి ఆమె శ్రీ చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి పోకల దేవదాస్, పార్టీ పట్టణ అధ్యక్షుడు జడల చిన్న మల్లయ్య యాదవ్, ఇబ్రహీం, ఏర్పుల పరమేష్, కోనేటి కృష్ణ, బొబ్బల రామ్ రెడ్డి, ఇమ్మడి వెంకటేశ్వర్లు, కోనేటి ఎల్లయ్య, జిట్టా చంద్రకాంత్ బూరుగు కృష్ణా తదితరులు ఉన్నారు.

# చదువుతోనే అన్ని సాధ్యమవుతాయి : జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

నల్గొండ ప్రభాతవార్త నవంబర్ 19.





ఈనెల 14 నుండి 20 వరకు నిర్వహిస్తున్న 58 వ "జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో" భాగంగా బుధవారం ఆమె నల్గొండ జిల్లా కేంద్రంలోని జిల్లా గ్రంథాలయంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ముందుగా జిల్లా కలెక్టర్ స్వర్గీయ భారత ప్రధాని ఇందిరాగాంధీ జయంతిని పురస్కరించుకొని ఏర్పాటుచేసిన ఇందిరా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం విద్యార్థినులనుద్దేశించి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎంతో కష్టపడి ఇందిరాగాంధీ ప్రధాని అయ్యారని, పేద ప్రజల సంక్షేమానికి "గరీబి హఠావో" నినాదాన్ని తీసుకువచ్చారని, ఆమెకు అనేక భాషలలో ప్రావీణ్యరాలని, తండ్రి జవహర్లాల్ నెహ్రూ ప్రధాని అయినప్పటికీ ఆమె స్వయంగా కష్టపడి ప్రధానమంత్రి అయ్యారని, ఇందిరాగాంధీ లాగా కష్టపడి చదివి సమాజంలో మంచి స్థానానికి రావాలని ఆమె విద్యార్థినిలకు పిలుపునిచ్చారు. చదువు ద్వారానే ఇవన్నీ సాధ్యమవుతాయని, ఏదైనా సాధించాలనే తపన, కోరిక ప్రతి ఒక్కరూ కలిగి ఉండాలని, చిన్నప్పుడు కష్టపడితే పెద్దయ్యాక సంతోషంగా ఉంటారని, గొప్ప ఆలోచనలు, కష్టాలు ఎదుర్కొనే మనస్తత్వం కలిగి ఉంటే తప్పనిసరిగా భవిష్యత్తులో ఉన్నత స్థానంలో ఉంటారని అన్నారు. మనసుకు ఎంతో శక్తి ఉంటుందని, మనసులో ఏమనుకుంటే అది సాధ్యమవుతుందని తెలిపారు. జిల్లా గ్రంథాలయ సంస్థ ప్రస్తుత భవనం సరిపోనందున గతంలో ఉన్న టౌన్ హాల్ స్థానంలో బాలికలకు, బాలురకు వేరు వేరుగా ప్రత్యేకంగా ఫ్లోర్లు నిర్మించి అక్కడ గ్రంథాలయాన్ని ఏర్పాటు చేసే ఆలోచనలో ఉన్నామని, ఇందుకు సంబంధించిన పూర్తి ప్రాజెక్ట్ రిపోర్ట్ సిద్ధం చేయడం జరిగిందని కలెక్టర్ వెల్లడించారు. జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు డాక్టర్ ఎం. ఆఫీస్ ఖాన్ మాట్లాడుతూ గ్రంథాలయాలు విజ్ఞానాన్ని అందిస్తాయని, నల్గొండ జిల్లా కేంద్ర గ్రంథాలయ ప్రస్తుత భవనం సరిపోనందున కొత్త బిల్డింగ్ మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ కు విజ్ఞప్తి చేశారు. జిల్లా గ్రంథాలయ సంస్థ సెక్రటరీ బాలమ్మ, బాలుర, బాలికల ప్రభుత్వ జూనియర్ కళాశాలల ప్రిన్సిపల్స్ సిబ్బంది, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వివిధ పోటీలలో గెలుపొందిన విద్యార్తినిలకు బహుమతులు అందజేశారు.

# మంత్రి కోమటిరెడ్డి క్యాంపు కార్యాలయంలో ఇందిరా గాంధీ జయంతి వేడుకలు

నల్గొండ టౌన్ నవంబర్ 19, ప్రభాతవార్త:



దేశ అభివృద్ధి, పేద ప్రజల సంక్షేమం కోసం ఎన్నో సంస్కరణలు చేపట్టిన ఘనత భారత మాజీ ప్రధాని ఇందిరా గాంధీకే దక్కుతుందని నల్గొండ మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్ లు అన్నారు. భారత దేశ మొట్టమొదటి మహిళా మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జయంతిని బుధవారం నల్గొండ పట్టణంలోని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. పార్టీ శ్రేణులతో కలిసి ఇందిరా గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఇందిరాగాంధీ ప్రధానిగా బ్యాంకులను జాతీయకరణ చేసి నిరుపేదలకు బ్యాంకులను అందుబాటులోకి తీసుకు వచ్చిందని అన్నారు ..ఇందిరాగాంధీ ఆశయ సాధన కోసం ప్రతి కాంగ్రెస్ పార్టీ కార్యకర్త కృషి చేయాలనిపిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి వంగూరి లక్ష్మయ్య, మార్కెట్ చైర్మన్ జూకూరి రమేష్, డిసిసిబి డైరెక్టర్ పాశం సంపత్ రెడ్డి, పలువురు మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్,యువజన కాంగ్రెస్ నాయకులు కేసాని వేణుగోపాల్ రెడ్డి, వెంకట్ రెడ్డి, కత్తుల కోటి, జహంగీర్ బాబా, మామిడి కార్తీక్, గాలి నాగరాజు, జానీ, పాదం అనిల్, కంచర్ల ఆనంద్ రెడ్డి, పెరిక అంజయ్య, బోడ ప్రభాకర్, రంజిత్,తబ్రీజ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా ప్రపంచ వయోవృద్ధుల దినోత్సవ వేడుకలు

నల్గొండ టౌన్ నవంబర్ 19, ప్రభాతవార్త:

ప్రపంచ వయోవృద్ధుల దినోత్సవం సందర్భంగా నల్గొండ జిల్లా స్థాయిలో నవంబర్ 12 నుండి 19 వరకు వారోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. చివరి రోజు జిల్లా స్థాయి సమావేశాన్ని కలెక్టరేట్ కాన్ఫరెన్స్ నందు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా రెవిన్యూ అధికారి వై. అశోక్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించడం జరిగింది. మాట్లాడుతూ.. జిల్లాలో వయోవృద్ధుల సంక్షేమం కోసం తీవ్రంగా ప్రయత్నాలు చేయడం జరుగుతుందని వారి సంక్షేమం పట్ల ప్రభుత్వం చిత్తశుద్ధితో వ్యవహరిస్తుందని వీరికి ఆసరా పెన్షన్ తో పాటు మెరుగైన జీవనశైలి కోసం,సౌకర్యాలు కల్పించడం కోసం ప్రభుత్వం అన్ని శాఖల సమన్వయంతో పని చేస్తుందని వయోవృద్ధుల కొరకు ఉచిత ఆశ్రమం స్థల కేటాయింపు జరిగిందని అన్నారు. అదేవిధంగా తల్లిదండ్రులను చూసుకోవలసిన బాధ్యత వారి పిల్లలదేనని వారి పట్ల రెవెన్యూ మరియు పోలీస్ శాఖ ప్రత్యేక చొరవతో వీరి యొక్క కేసుల పరిష్కారానికి కృషి చేయడం జరుగుతుందని అన్నారు వయోవృద్ధుల సంక్షేమం కోసం త్వరలోనే డే కేర్ సెంటర్ ని ప్రారంభం కోసం సన్నాహాలు జరుగుతున్నాయని ఆయన



అన్నారు. జిల్లా సంక్షేమ అధికారిని కె.వి.కృష్ణవేణి మాట్లాడుతూ.. కుటుంబ సభ్యుల ప్రేమ అనురాగాలు ఉన్నప్పుడు వృద్ధులకు మరో బాల్యం లాంటిదని ఆమె అన్నారు. వీరి కోసం జిల్లాలో టోల్ ఫ్రీ నెంబర్ అనేది పనిచేయడం జరుగుతుందని వీరి యొక్క కేసులను సత్వర పరిష్కారం కోసం కృషి చేయడం జరుగుతుందని అన్నారు. ఈ సందర్భంగా విశిష్ట సేవలు అందించిన వయోవృద్ధులకు సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీనియర్ సిటిజన్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు సముద్రాల మల్లికార్జున్, కార్యదర్శి సుదర్శన్ రెడ్డి, సీనియర్ సిటిజన్ అసోసియేషన్ నాయకులు, అదనపు వైద్యాధికారి వేణుగోపాల్ రెడ్డి, మహిళా శిశు వికలాంగుల వయోవృద్ధుల శాఖ ఫీల్డ్ రెస్పాన్స్ ఆఫీసర్ మునగాల నాగిరెడ్డి, శ్రీకాంత్, సునీల్, ఆఫీస్ సిబ్బంది వెంకట్ రెడ్డి, బాలయ్య, సునీత తదితరులు పాల్గొన్నారు.

# ఎన్.జి కళాశాలలో పి.జీ స్పాట్ అడ్మిషన్లు

**నల్గొండ టౌన్ నవంబర్ 19, ప్రభాతవార్త:** నాగార్జున ప్రభుత్వ కళాశాల, నల్గొండ నందు పీజీ కోర్సులలో 202526 విద్యా సంవత్సరానికి మిగిలిన సీట్లను నవంబర్ 22, 2025 (శనివారం), సమయం ఉదయం 10.30 గం++లకు స్పాట్ కౌన్సెలింగ్ ద్వారా భర్తీ చేయనున్నట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ సముద్రాల ఉపేందర్ తెలిపారు. సీపిజెట్2025 నిబంధనల ప్రకారం సీట్లను భర్తీ చేయడం జరుగుతుందని, ఎమ్మెస్సీ కెమిస్ట్రీ, ఎమ్మెసీ జువాలజీ, ఎమ్మెస్సీ కంప్యూటర్ సైన్స్, ఎం.కాం, ఎంఏ తెలుగు, ఎంఏ ఎకనామి సబ్జెక్టులలో సీట్లు ఖాళీగా ఉన్నట్లు తెలిపారు. డిగ్రీలో 50!! శాతం మార్కులు కలిగినవారు 3 పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు, 3 జతల జీరాక్స్ సర్టిఫికెట్లు ఒరిజినల్ సర్టిఫికేట్లతో కౌన్సెలింగ్ కు హాజరు కావాలని తెలిపారు. విద్యార్థులు కోర్సు ఫీజుతో పాటు యూనివర్సిటీ ప్రాసెసింగ్ ఫీజు కూడా చెల్లించాలన్నారు. స్పాట్ అడ్మిషన్లలో చేరిన విద్యార్థులకు ఫీజు రీయంబర్స్మెంట్ వర్తించదు. పూర్తి వివరాలకు కళాశాల కార్యాల్నయ నందు సంప్రదించాలన్నారు.

## నల్లగొండ వార్త

# అతిథి అధ్యాపక (గెస్ట్ లెక్చరర్) పోస్టుకు దరఖాస్తుల ఆహ్వానం

నల్గొండ టౌన్ నవంబర్ 19, ప్రభాతవార్త:



నాగార్జున ప్రభుత్వ కళాశాల (అటానమస్) నల్లగొండ నందు 202526 విద్యా సంవత్సరానికి గాను ఖాళీగా ఉన్న రసాయన శాస్త్ర (ఇన్ ఆర్గానిక్ కెమిస్ట్రీ) అతిథి అధ్యాపక పోస్టుకు దరఖాస్తు చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ డాాయస్. ఉపేందర్ తెలియజేసారు. ఆయన మాట్లాడుతూ.. పీ.జి లో 55 శాతం మార్కులు ఉన్నవారు అర్హులని యస్.సి, యస్.టి వారికి పీ.జి లో 50 శాతం మార్కులు ఉన్నవారు అర్హులని, సంబంధిత సబ్జెక్టులో నెట్/సెట్/పి.హెచ్.డి మరియు బోధనా అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడునన్నారు. ఆసక్తి కల అభ్యర్థులు తమ యొక్క దరఖాస్తు ఫారాలను కళాశాల కార్యాలయములో తేది. 22112025 వరకు అందజేయాలన్నారు. దరఖాస్తుదారులు తమ యొక్క విద్యార్హతల సర్టిఫికెట్లను ఎస్ఎస్సి మేమో, ఇంటర్మీడియట్ మెమో, డిగ్రీ మేమో, పీజీ మేమో, నెట్/సెట్/పీహెచ్డీ సర్టిఫికెట్, ఆధార్ కార్డు జిరాక్స్ కాపీలు మరియు ఎక్స్పీరియన్స్ సర్టిఫికెట్ (ఎక్స్పీరియన్స్ సర్టిఫికెట్ ఇష్యూడ్ బై కన్సర్డ్ యూనివర్సిటీ). ఇవ్వాలి. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు తేది. 24112025 ఉదయం 10.30 గరాలకు కళాశాలలో ఇంటర్వ్యూకు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లతో హాజరుకావాలని తెలిపారు.

# దేవరకొండ ఎల్ఐసి ఆఫీసులో ఎం డి ఆర్ టి సాధించిన మొదటి వ్యక్తి

యూఎస్ఏలో కన్వర్షన్ మీటింగ్ కు అర్హత సాధించిన బుడిగబోయిన వెంకన్న



**పెద్ద అడిశర్లపల్లి,19 నవంబర్ ప్రభాతవార్త:** దేవరకొండ ఎల్ఐసి బ్రాంచ్ లో ఎం డి ఆర్ టి 2025లో సాధించిన మొదటి వ్యక్తి బుడిగబోయిన వెంకన్నను దేవరకొండ ఎల్ఐసి బ్రాంచ్ మేనేజరు, సిబ్బంది ఘనంగా సన్మానించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేవరకొండ ఎల్ఐసి ఆఫీస్ స్థాపించి నాటి నుండి నేటి వరకు ఎవరు కూడా నవంబర్ లో ఎండిఆర్టి పొందలేదు అని అన్నారు. దేవరకొండ ఎల్ఐసి బ్రాంచ్ లో మొదటిసారిగా ఎండి ఆర్టి సాధించి, యూఎస్ఏ లో నిర్వహించే సమావేశానికి అర్హత పొందిన వ్యక్తి బుడిగబోయిన వెంకన్నను బ్రాంచ్ తరపున ఘనంగా సన్మానించడం జరిగింది. వివరాల్లోకి వెళ్తే నల్లగొండ జిల్లా పీ.ఏ.పల్లి మండల కేంద్రంలోని వ్యవసాయ రైతు కుటుంబానికి చెందిన బుడిగబోయిన సాంబయ్య లక్ష్మీ ్మ దంపతుల రెండవ కుమారుడు బుడిగబోయిన వెంకన్న ఎల్ఐసి లో ఉన్నత శిఖరానికి వెళ్లడంతో కుటుంబ సభ్యులు, స్నేహితులు గ్రామస్తులు అభినందించడం తోపాటు ఘనంగా సన్మానించారు, ఇంకా ఉన్నతమైన శిఖరాలను చేరుకోవాలని అందరూ కోరుకున్నారు, ఈ కార్యక్రమంలో సీనియర్ బ్రాంచ్ మేనేజర్ రాము చౌహాన్,డెవలప్మెంట్ ఆఫీసర్ పి శంకర్, బ్రాంచ్ సిబ్బంది తోటి ఏజెంట్లు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరాగాంధీ ఆశయాల సాధన కోసం కృషి చేయాలి

బీబీనగర్, నవంబర్ 19 ప్రభాతవార్త:



భారతరత్న దివంగత మాజీ ప్రధాని ఇందిరాగాంధీ ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ నియోజక వర్గం అధ్యక్షులు బద్దం వాసుదేవ రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని కొండ మడుగు గ్రామంలో ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా ఇందిరా గాంధీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ భువనగిరి అసెంబ్లీ అధ్యక్షులు బద్దం వాస్ దేవా రెడ్డి మాట్లాడుతూ ఇందిరాగాంధీ దేశానికి చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు కొలను నిఖిల్ రెడ్డి, కొండమడుగు కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు పంజాలా ఆంజనేయులు గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కడం రాజేష్ బాబు,రంగ గోపాల్ గౌడ్, వాకిటి చంద్రశేఖర్ రెడ్డి,రాము,శేషు హనుమంతరావు, సామల ప్రవీణ్ రెడ్డి, వెంక టేష్, నాగరాజు, మధు గౌడ్, యూత్ కాంగ్రెస్ నాయకులు అరిగె శ్రీధర్, సోమశివకుమార్, దేశంవిజయ్ గౌడ్, సాయినాథ్ తదితరులు పాల్గొన్నారు.

## తూకంలో తేడాలు వస్తే కఠిన చర్యలు

: వెంకటేశ్వర్లు



**బొమ్మలరామారం నవంబర్ 18 ప్రభాతవార్త :** ధాన్యం సెంటర్లో తూకంలో తేడాలు వస్తే కఠిన చర్యలు ఉంటాయని యాదాద్రి భువనగిరి జిల్లా తూనికల కొలతల అధికారి కందగడ్ల వెంకటేశ్వర్లు అన్నారు బుధవారం నాడు మండల కేంద్రంలోని ఐకెపి ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు సెంటర్ ను ఆయన పరిశీలించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు సెంటర్లో తూకంలో తేడాలు వస్తే కఠిన చర్యలు ఉంటాయని కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు రైతులకు తూకం వేసే క్రమంలో తేడాలు రావద్దని ఐకెపి సెంటర్ నిర్వాహకులను ఆయన ఆదేశాలు ఇచ్చారు వచ్చే ఒడ్లు పోయే వడ్లు లెక్కలను కరెక్ట్ గా చూడాలని ఆయన సూచించారు.....

## రాష్ట్రవ్యాప్తంగా చేనేత కార్మికులకు రాయితీలు కల్పించాలి.

**మోత్కూర్ నవంబర్ 19 ప్రభాతవార్త :** చేనేత కార్మికులకు 90 శాతం రాయితీతో నూతన మగ్గాలు, 100 శాతం రాయితీతో వర్క్ షెడ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ చేనేత కార్మిక సంఘం ఆధ్వర్యంలో డిప్యూటీ డైరెక్టర్ అరుణ్ కుమార్ కు బుధవారం వినతిపత్రం అందజేశారు.తెలంగాణ రాష్ట్రంలో ఇప్పటికే దరఖాస్తు చేసుకున్న చేనేత కార్మికులలో పెండింగ్లో ఉన్న వారందరికీ వెంటనే నూతన మగ్గాలు, వర్క్ షెడ్లు మంజూరు చేయాలని కోరారు. వీవర్ సర్వీస్ సెంటర్ ద్వారా చేనేత కార్మికులకు కొత్త డిజైన్లపై శిక్షణ శిబిరాలను తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, దేశవ్యాప్తంగా ఉన్న 50 లక్షల చేనేత కార్మికులకు గత బడ్జెట్లో కేవలం 200 కోట్లు మాత్రమే కేటాయించడం వల్ల రంగం దెబ్బతిందని, మరోవైపు పారిశ్రామికవేత్తలకు 67 లక్షల కోట్ల రుణమాఫీ చేయడం అన్యాయమని పేర్కొన్నారు. రాబోయే బడ్జెట్లో కనీసం 5 వేల కోట్ల రూపాయలైనా చేనేత రంగానికి కేటాయించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పాసికంటి లక్ష్మీ నరసయ్య తెలంగాణ చేనేత కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి, మోత్కూర్ చేనేత సహకార సంఘం అధ్యక్షులు జల్ది రాములు, గుండాల చేనేత సహకార సంఘం అధ్యక్షులు దుడుకు ఉప్పలయ్య, శ్రీపతి సత్యనారాయణ,యాదాద్రి భువనగిరి జిల్లా చేనేత కార్మిక సంఘం అధ్యక్షులు కస్తూరి బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఇందిరాగాంధీ జయంతి వేడుకలు

రామన్నపేట, నవంబర్ 19ప్రభాతవార్త:



మాజీ ప్రధాని ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా బుధవారం పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో స్థానిక సుభాష్ సెంటర్లో ఆమె చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ప్రభుత్వ హాస్పిటల్ లో రోగులకు పండ్లను పంపిణీ చేసారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ ఇందిరాగాంధీ దేశానికి చేసిన సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మొహమ్మద్ జమీరుద్దీన్, కాంగ్రెస్ నాయకులు జింకల ప్రభాకర్, గోదాస్ పృథ్విరాజ్, బొడ్డు సురేందర్ రావు, వనం చంద్రశేఖర్, గుత్తా నర్సి రెడ్డి, మొహమ్మద్ నాసర్, జెల్లా వెంకటేశం, రాయిని రమేష్, కొత్తపల్లి అబ్రహం కుమార్, కోట సుధాకర్, మొహమ్మద్ అక్రమ్, మోటి రమేష్, కేశవదాసు వెంకటేశం, మహమ్మద్ మన్సూర్ అలీ, బొడ్డు శంకరయ్య, గురుకు శివ, మహమ్మద్ రిజ్వాన్, పున్న అమరేందర్, మొహమ్మద్ జానీ, మేడి శంకరయ్య, ఎర్ర నరసింహ, బుర్రి ఉపేందర్, మొహమ్మద్ అజార్ ,లవణం సాయి, పల్లపు రవి, డేవిడ్ శేఖర్, గొరిగె జంగయ్య, ఎండి గౌస్, ఏరియా హాస్పిటల్ డాక్టర్లు వీరన్న, నవీన్ తదితరులు పాల్గొన్నారు

## నేతలు మారిన రహదారుల తలరాతలు మారలేదు



**మోత్కూర్ నవంబర్ 19 ప్రభాతవార్త.:** మోత్కూర్ మున్సిపాలిటీ పరిధిలోని రాజన్న గూడెం నుండి మదర్ డైరీ మిల్క్ సెంటర్ వరకు రహదారి నిర్మాణం పూర్తికాక ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మోత్కూర్ మండల బిజెపి నాయకులు తీవ్రంగా విమర్శించారు. బుధవారం మోత్కూర్ పట్టణ బిజెపి ఆధ్వర్యంలో వినూత్నంగా రహదారి వద్ద మోకాళ్లతో నిరసన ప్రదర్శన నిర్వహించారు. అనంతరం బిజెపి నాయకులు మాట్లాడుతూ నేతలు ఎందరో మారిన రహదారుల తలరాతలు మారక ప్రయాణికులు వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తీవ్రంగా విమర్శించారు. ఎన్నో ప్రమాదాలు జరిగి చాలామంది ప్రయాణికులకు గాయాలయ్యాయని అయినా అధికారులు గానీ రాజకీయ నాయకులు గానీ ప్రజా ప్రతినిధులు గాని ఎవరూ పట్టించుకోకపోవడంతో మూడు కిలోమీటర్ల ప్రయాణం నరకయాతనంగా మారిందని అన్నారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ పట్టణ శాఖ అధ్యక్షులు చాడ మంజులారెడ్డి, ఉపాధ్యక్షులు కందుకూరి ప్రకాశం, ప్రధాన కార్యదర్శి అన్య సత్యనారాయణ, పట్టణ కార్యదర్శి ముత్యం తిరుమలేశు, వనం రేణుక, బిజెపి సీనియర్ నాయకులు బొట్టు అబ్బయ్య, గౌరు శ్రీనివాస్ గుప్తా, పోచం సోమయ్య, డిటి సందీప్, బద్దం మహేందర్ రెడ్డి,పురుగుల కృష్ణ,నల్ల మాసిరెడ్డి సజ్జన, మనోహర్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఇందిరా గాంధీ జయంతి వేడుకలు

**అడ్డగూడూరు, నవంబర్ 19 ప్రభాత వార్త:** దివంగత ప్రధాని ఇందిరాగాంధీ జయంతి వేడుకలను బుధవారం పట్టణ కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ఇందిరా



గాంధీ చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు నిమ్మనగోటి జోజి, పీఏసీఎస్ చైర్మన్ కొప్పుల నిరంజన్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ లింగాల నర్సిరెడ్డి, నాయకులు వల్లంబట్ల రవీందర్ రావు, పాశం సత్యనారాయణ, బొమ్మగాని లక్ష్మయ్య, గూడెపు పాండు, కడారి రమేష్, తోట మదన్మోహన్, గూడెల్లి యాదయ్య, మందుల లక్ష్మయ్య,వరికుప్పల ఇద్దయ్య, మందుల సోమన్న తదితరులు పాల్గొన్నారు.




## పోచమ్మ ఆలయ నిర్మాణ దాతను కలిసిన గ్రామస్తులు

బీబీనగర్, నవంబర్ 19 ప్రభాత వార్త:



మండలంలోని కొండమడుగు గ్రామంలో పోచమ్మ తల్లి ఆలయ పునర్నిర్మాణం దాత గోలి పింగల్ రెడ్డి సహకారంతో చేపట్టిన నిర్మాణం పనులు దాదాపు పూర్తయిన సందర్భంగా గ్రామస్తులు బుధవారం కలిశారు. ఈ సందర్భంగా ఆయనను శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా సాయిబాబా ఆలయం ముందు నుండి ఉన్న రోడ్డును బీటీ రోడ్డుగా మార్చాలని కోరడం జరిగిందని దానికి ఆయన సానుకూలంగా ఉన్నట్లు శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయ కమిటీ చైర్మన్ గాండ్ల బాలరాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి భాష బోయిన పెంటయ్య, మాజీ వైస్ ఎంపీపీ వాకిటి గణేష్ రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ కడెం సాయిలు, నాయకులు ఎరుకల బిక్షపతి, జల్లి అంజయ్య తదితరులు ఉన్నారు.

## చేనేతల ధర్నాను విజయవంతం చేయండి

చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఉపేందర్



**రామన్నపేట, నవంబర్ 19 ప్రభాతవార్త** ఈనెల 20న చేనేత రాష్ట్ర కమిషనర్ కార్యాలయం ఎదుట చేనేత కార్మికులు చేపట్టే ధర్నాను విజయవంతం చేయాలని చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వనం ఉపేందర్ పిలుపునిచ్చారు. ధర్నాకు సంబంధించిన కరపత్రాన్ని బుధవారం చేనేత పద్మశాలి సంఘం మండల అధ్యక్షులు శ్రీనివాస్ చేతుల మీదుగా ఆవిష్కరణ చేపట్టి అనంతరం ఆయన మాట్లాడారు. చేనేత కార్మికులకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ ప్రకారం వెంటనే రుణమాఫీ చేయాలని, చేనేత కార్మికులకు ప్రత్యేక సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఎలాంటి షరతులు లేకుండా చేనేత కార్మికులకు నేతన్న భరోసా పథకాన్ని వర్తింప జేయాలని, చేనేత కార్మికులకు పి.ఎఫ్ ఈ.ఎస్.ఐ ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం వెల్లంకి గ్రామ అధ్యక్షులు అంకెం పాండు, చేనేత మండల నాయకులు పున్న దత్తాద్రి, ఈపూరి అశోక్, సుంకి శ్రీనివాస్, రాజు, రమ, అరుణ, లావణ్య తదితరులు పాల్గొన్నారు

## ఇందిరా గాంధీ జయంతి వేడుకలు



**మోత్కూర్ నవంబర్ 19 ప్రభాతవార్త** మాజీ ప్రధాని ఉక్కుమనిషి ఇందిరాగాంధీ జయంతిని పురస్కరించుకొని అంబేద్కర్ చౌరస్తా వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలోబుధవారం ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుండగుని రామచంద్ర గౌడ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్లు, పంపిణీ చేశారు.ఈకార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇందిరా గాంధీ స్ఫూర్తితో పని చేయాలి : ఎమ్మెల్యే బిఎల్ఆర్



**మిర్యాలగూడ. నవంబర్ 19, ప్రభాతవార్త :.**
భారత తొలి మహిళా ప్రధాని ఇందిరాగాంధీ స్ఫూర్తితో నేటి రాజకీయ నాయకులు, యువత, మహిళలు పనిచేయాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి( బి ఎల్ ఆర్ ) అన్నారు. బుధవారం ఇందిరాగాంధీ 108వ జయంతి సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ తో కలిసి ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పట్టణంలోని ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భారతదేశ ప్రధానమంత్రిగా భూ సంస్కరణల చట్టంతో పాటు బ్యాంకుల జాతీయ కరణ, రాజభ రణాల రద్దు లాంటి ఎన్నో సంస్కరణలు చేపట్టి గొప్ప దేశ నేతగా ఎదిగార న్నారు. మిర్యాలగూడ పట్టణంలోని డబల్ బెడ్ రూమ్ ఇండ్లను డిసెంబర్ 31 నాటికి అర్హులైన పేదలందరికీ అందిస్తామన్నారు. అదేవిధంగా స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయం రాజీభవన్ లో స్థానిక పార్టీ నాయకులు ఇందిరాగాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు చిరుమరి కృష్ణయ్య ధీరావత స్కైలాబ్ నాయక్, పట్టణ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి, తాజా మాజీ కౌన్సిలర్లు దేశి రెడ్డి శేఖర్ రెడ్డి ముదిరెడ్డి నర్సిరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస్, 25 వార్డు ఇంచార్జ్ గోదాల జానకి రామ్ రెడ్డి, పార్టీ నాయకులు పొదిల వెంకన్న యాదవ్, పుట్టపాక శ్రీనివాస్ యాదవ్, ఆంగోతు చక్రి నాయక్, కంచు గంట్ల లింగయ్య యాదవ్, గోవర్ధన చారి, అబ్దుల్లా, బూడిద సైదులు, మండల పార్టీ అధ్యక్షులు కాకునూరు బసవయ్య గౌడ్, మాజీ ప్రజా ప్రతినిధులు తదితరులు ఉన్నారు.

## ప్రజా వ్యతిరేక విధానాల మార్పు కోసం ఉద్యమాలు చేయాలి

**డబ్బికార్ మల్లేష్**



**మిర్యాలగూడ, నవంబర్ 19 ప్రభాతవార్త** కార్పొరేట్ అనుకూల, ప్రజా వ్యతిరేక విధానాల మార్పు కై సిఐటియు, ఏఐకేఎస్, ఏఐఏడబ్ల్యూయూ సంయుక్తంగా ఈనెల 26న జిల్లా కేంద్రాలలో జరిగే నిరసనలు, ప్రదర్శనలు విజయవంతం చేయాలని సిఐటియు రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు డబ్బికార్ మల్లేష్, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు కోరారు. బుధ వారం స్థానిక ప్రజా సంఘాల కార్యాలయంలో నిరసన ప్రదర్శన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సామాన్య ప్రజల జీవనాధారులపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దాడులు చేస్తున్నాయని, వాటిని తిప్పి కొట్టేందుకు కార్మిక, కర్షక ఐకపోరాటాలు అవసరం ఏర్పడిందన్నారు. శ్రామికుల ప్రజాస్వామ్య హక్కులను, రాజ్యాంగాన్ని కాపాడుకోవాలని కోరారు. కేంద్రం అవలంబిస్తున్న కార్పొరేట్ అనుకూల విధానాలను, ప్రజా వ్యతిరేక విధానాల మార్పు కోసం బలమైన ఉద్యమాలు చేయాలని చెప్పారు. ఈనెల 26న జిల్లా కేంద్రంలో నిరసనలు ప్రదర్శనలు చేస్తున్నామని రైతులు, కార్మికులు, వ్యవసాయ కూలీలు పెద్ద ఎత్తున తరలివచ్చి జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయా సంఘాల నాయకులు రవి నాయక్, డాక్టర్ మల్లు గౌతమ్ రెడ్డి, పాండు, పాదూరి శశిధర్ రెడ్డి, తిరుపతి రామ్మూర్తి, పాల్వాయి రాంరెడ్డి, కోట శ్రీనివాస్ రెడ్డి, గోవింద్ రెడ్డి, పిల్లుట్ల సైదులు, పూలమ్మ, సుకన్య, కరిమున్నిసా, లక్ష్మీనారాయణ, పాషా తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరా గాంధీ జయంతి

**వేములపల్లి, నవంబర్ ప్రభాతవార్త :.**



వేములపల్లి మండల కేంద్రంలోని విప్లవత్మకమైన సంస్కరణలతో దేశాన్ని ప్రగతి పథకంలో నడిపించిన దర్శినికురాలు భారతదేశపు తొలి మహిళ ప్రధానమంత్రి భారతరత్న స్వర్గీయ శ్రీమతి ఇందిరా గాంధీ గారి జయంతి సందర్భంగా వేములపల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ పుట్టల (పెద్ద) వెంకన్న ఆధ్వర్యంలో ఆ ధీరవనితకు ఘన నివాళులర్పించిన , వేములపల్లి గ్రామ మాజీ సర్పంచ్ నాగవెల్లి మధు, వేములపల్లి మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పుట్టల కృపయ్య, ,వేములపల్లి మాజీ ఎంపిటిసి గంజి శ్రీనివాస్, నల్గొండ జిల్లా ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు పుట్టల శ్రీనివాస్, వేములపల్లి మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎస్కె హాజీ, కాంగ్రెస్ నాయకులు అమిరెడ్డి రామ్ రెడ్డి , మండల యూత్ కాంగ్రెస్ నాయకులు మాతంగి చంటి, దైద గిరి, ఎన్. ఎస్. యు నాయకులు బొంగర్ల వినోద్, కాంగ్రెస్ నాయకులు ఎస్కె సోయల్, పగడాల వెంకన్న, బొంగర్ల సమాధానం (సైదులు) పుట్టల శ్రీనివాస్ (ఆటో), మాలి సోమిరెడ్డి తదితరులు పాల్గొన్నారు

## కాంటాలు వేయడం లో ఆలస్యం



**మాడుగులపల్లి, నవంబర్ 19ప్రభాత వార్త** జిల్లా గ్రామీనాభివృద్ధి సంస్థ సెర్ప్, ఐకేపీ ఆధ్వర్యంలో ఆగ మోత్కూర్ లో ఏర్పాటు చేసినటు వంటి దొడ్డు రకం ధాన్యం కొను గోలులో, కాంటాలు వేయడంలో ఆలస్యం జరుగుతుందని,రిజిస్ట్రేషన్ ప్రకారం, సీరియల్ ప్రకారం తేమ శాతం 17 ఉన్నప్పటికీ, ధాన్యం కాంటాలు వేయడం లో జాప్యం అవుతుందని, అధికారులు దృష్టి సారించి కాంటాలు త్వరగా అయ్యేట్లు చూడాలని ఆగమోత్కూర్ రైతులు తెలిపారు.

## సహకార బ్యాంకు సేవలపై విస్తృత ప్రచారం : మేనేజర్ అలివేలు

**మిర్యాలగూడ, నవంబర్ 19. ప్రభాతవార్త:.**



రైతులకు, వ్యాపార,వాణిజ్య తదితర ఖాతాదారులకు నల్లగొండ జిల్లా సహకార కేంద్ర బ్యాంకు లిమిటెడ్ మిర్యాలగూడ శాఖ అందిస్తున్న పలు సేవల పట్ల బ్యాంక్ మేనేజర్ కందుకూరి అలివేలు విస్తృత ప్రచారం కల్పిస్తున్నారు. 222 రోజుల డిపాజిట్ మొబలైజేషన్ లో భాగంగా ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ ని కలిసి డిపాజిట్ స్కీమ్స్, తమ బ్యాంకు అందిస్తున్న సేవలతో పాటు, బ్యాంకులో గల సదుపాయాలపై ఆమె వివరించారు. బ్యాంకు సేవలను వినియోగించుకోవడంలో తమ వంతు సహకారం అందించాలని ఆయనను కోరారు. అందుకు తమ వంతు సహకారం ఉంటుందని ఖాతాదారుల సేవలు లక్ష్యంగా పనిచేయాలని, వారికి మెరుగైన సేవలు అందించాలని ఎమ్మెల్సీ శంకర్ నాయక్ కోరారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ ఆఫీసర్స్ కరుణాకర్, రవీందర్ రెడ్డి, కోటేశ్వరరావు, సిబ్బంది శిరీష, రోహిణి, భూదేవి, హనుమంతు, మహేష్ తదితరులున్నారు.

## ఆధ్యాత్మిక కార్యక్రమాలకు చేయూత

**సీనియర్ నాయకులు శేఖర్ రెడ్డి, వెంకట్ రెడ్డి**

**మిర్యాలగూడ,నవంబం19.ప్రభాతవార్త:** ప్రజలు భక్తి భావనతో చేపట్టే ఆధ్యాత్మిక కార్యక్రమాలకు తమ వంతు చేతనందిస్తామని బి ఎల్ ఆర్ బ్రదర్స్ అన్నారు. మిర్యాలగూడ మండలం తుంగపాడు గ్రామంలో బుధవారం బి ఎల్ ఆర్ బ్రదర్స్ ఆధ్వర్యంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సూదిరెడ్డి శేఖర్ రెడ్డి, బెర్దూరి వెంకట్ రెడ్డిల ఆధ్వర్యంలో శ్రీరామ భజన మండలి సభ్యులకు తమ వంతు విరాళాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో కంచుగంట్ల లింగయ్య యాదవ్, అనంతరెడ్డి, మచ్చా వెంకన్న, గాలి జాన్ రెడ్డి తదితరులున్నారు.

## మిర్యాలగూడ వార్త



## ఐకేపీ కేంద్రాలు సద్వినియోగం చేసుకోవాలి

**ఎమ్మెల్యే బీ ఎల్ ఆర్**



**మిర్యాలగూడ, నవంబర్ 19 ప్రభాతవార్త** రైతులు ధాన్యం విక్రయించడం కోసం ఏర్పాటు చేసిన ఐకేపీ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మా రెడ్డి (బీ ఎల్ ఆర్ ) అన్నారు. బుధవారం అడవిదేవులపల్లి మండలం ఉల్సాయిపాలెం గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఐకేపీ కేంద్రాన్ని ఎమ్మెల్యే ప్రారంభించి మాట్లాడారు. రైతులు 17 శాతం తేమ తో ధాన్యం అరబెట్టి ఐకేపీ కేంద్రాలకు ధాన్యం తరలించాలని కోరారు. ప్రభుత్వ మద్దతు ధర పొందాలని కోరారు. అదేవిదంగా సన్న వడ్లకు క్వింటా కి రూ. 500ల బోనస్ పొందాలన్నారు. ప్రజా ప్రభుత్వం రైతు, రుణమాఫీ, రైతు భరోసా పథకాల ద్వారా రైతన్నలకు అండగా నిలవడం తో పాటు 48 గంటలలో ధాన్యం అమ్మిన నగదు రైతు ఖాతాల్లో జమ చేస్తుందన్నారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ధీరావత్ స్కైలాబ్ నాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పొదిల శ్రీనివాస్, వ్యవసాయ అధికారిని సరిత, ఆర్ఐ శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

## రైతుల ఖాతాల్లో పీఎం కిసాన్ నిధులు

**ఇన్చార్జి ఏ డి ఏ సైదానాయక్**



**మిర్యాలగూడ, నవంబర్ 19 ప్రభాతవార్త** పీఎం కిసాన్ పథకం ద్వారా కేంద్ర ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం అందిస్తున్న 21వ విడుత నిధులు బుధవారం రైతుల ఖాతాల్లో జమ అయినట్లు మిర్యాలగూడ ఇన్చార్జి ఏ డీ ఏ ధీరావత్ సైదా నాయక్ తెలిపారు. తమిళనాడులోని కొయంబత్తూరులో నిర్వహించిన కార్యక్రమంలో పీఎం మోదీ దేశవ్యాప్తంగా 9 కోట్ల మంది రైతులకు రూ.18వేల కోట్ల మేరకు నగదు బదిలీ చేసినట్లు తెలిపారు. పథకం ద్వారాఖరీఫ్ రబి సీజన్లకి కలిపి ఏటా ప్రతి ఎకరాకి రూ 6 వేల చొప్పున అందిస్తున్న కేంద్రంమొదటి విడతలో ఒక్కో రైతు ఖాతాలో రూ.2 వేల చొప్పున జమ చేస్తున్నట్లు తెలిపారు. నిధుల విడుదల కార్యక్రమాన్ని మద్రాస్ ఫర్టిలైజర్స్ లిమిటెడ్ సంస్థ ప్రత్యక్ష ప్రసారం ఏర్పాటు చేయగా డివిజన్ వ్యాప్తంగా ఉన్న డీలర్లు, రైతులు కార్యక్రమాన్ని వీక్షిస్తూ బ్యానర్లు ప్రదర్శిస్తూ తమ మద్దతు ప్రకటించారు. మద్రాస్ ఫర్టిలైజర్స్ లిమిటెడ్ మార్కెటింగ్ మేనేజర్ ఎస్. కారుపయ్య ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఏ ఈ ఓ లు కె. రమేశ్ నాయక్, ఎ. కృష్ణ నాయిక్, ఎం. రమేశ్ నాయిక్, ఎం. ప్రియాంక, ఎండి షఫీ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ కోదండ రామాలయంలో వెలుగులు నింపిన సహస్ర దీపాలంకరణ

### వెయ్యి వత్తులు వెలిగించిన మహిళలు

*నేరేడుచర్ల నవంబర్ 19 ప్రభాతవార్త*

కార్తీక మాసం సందర్భంగా నేరేడుచర్ల లోని శ్రీ కోదండ రామాలయంలో మంగళవారం రాత్రి నిర్వహించిన సహస్ర దీపాలంకరణ తో ఆలయం దీప కాంతుల వెలుగులతో నిండిపోయింది, ఆలయ పూజారి బృందావనం శ్రీరామ నరసింహ తేజ ఆధ్వర్యంలో ఆకాశదీపం వెలిగించి, ఉత్సవ మూర్తులను పల్లకి సేవతో ఆలయ ఆవరణలోని



మంటపంలోకి తీసుకొచ్చి వేద మంత్రోచ్ఛారణల మధ్య మహిళలచే వెయ్యి వత్తులు వెలిగించారు, మొదట మహిళలచే ప్రత్యేక కార్తీకమాసం పూజలు జరిపించారు, అనంతరం మిరిమిట్లు



గొలిపే బాణసంచా కాల్చారు, అత్యధిక సంఖ్యలో మహిళా భక్తులు పాల్గొనడంతో ఆలయం కొలహాలంగా కనిపించింది, ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు, ఈ పూజా కార్యక్రమాల లో ఆలయ కమిటీ చైర్మన్ కొణతం సత్యనారాయణ రెడ్డి, ఆలయ ధర్మకర్తలు రాచకొండ మధు,రాచకొండ నాగ మాధవరావు, ఆలయ కమిటీ సభ్యు లు ఉప్పల కృపాకర్, యడవల్లి వెంకటరెడ్డి, నిమ్మగడ్డ సుబ్బారావు, చింతకుంట్ల పూర్ణచంద్రారెడ్డి, తాటికొండ వెంకటరెడ్డి, గోళ్ల సుధాకర్, మురారి శెట్టి రమేష్, మాజీ సోమప్ప ఆలయ కమిటీ చైర్మన్ రాచకొండ శ్రీనివాసరావు, వాసవి క్లబ్ జిల్లా ఇన్ చార్జి కందిబండ శ్రీనివాసరావు, కొణతం చిన్న లచ్చిరెడ్డి, గుండా సత్యనారాయణ, పొనుగోటి జంగారావు, కిషోర్, తాటికొండ శ్రీరామ్ రెడ్డి, తాటికొండ సత్యనారాయణ రెడ్డి, పోతుగంటి సత్యనారాయణ, కట్టాలచ్చి రెడ్డి, శివ, కట్ట



జార్జిరెడ్డి, ఇంజమూరి రాములు, కోవి సుబ్బారావు, బాబురావు, తదితరులు పాల్గొన్నారు

# కన్నుల పండువగా అయ్యప్ప స్వామి మండల పూజ

*నేరేడుచర్ల నవంబర్ 19 ప్రభాతవార్త*

నేరేడుచర్ల లోని శ్రీ హరిహర పుత్ర అయ్యప్ప స్వామి ఆలయంలో బుధవారం అయ్యప్ప స్వామి మండల పూజను కన్నుల పండువగా, భక్తిశ్రద్ధలతో సాంప్రదాయ సిద్ధంగా నిర్వహించారు, స్థానిక పాత రామాలయం నుండి కలశాలను మేళ తాళాలతో బాణసంచాతో ఊరేగింపుగా ఆలయం లో ఏర్పాటుచేసిన ప్రత్యేక మంటపంలోకి చేర్చి వేద పండితులు మొలుగు శ్రీనివాసచార్యులు, ఆలయ పూజారి ఆశిష్ ఆధ్వర్యంలో ప్రత్యేక అభిషేకాలు, హోమము, 18 మెట్ల పడిపూజలను వేద మంత్రాలతో నిర్వహించారు, అనంతరం అయ్యప్ప భక్తులు భక్తి పాటలతో ఆటపాటలు భజనలతో భక్తి



పారవశ్యంలో పరవశించిపోయారు, అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో మహా అన్న ప్రసాద వితరణ చేశారు, ఈ పూజా కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త కొణతం కృష్ణారెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొణతం చిన్న వెంకటరెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ నాగండ్ల శ్రీధర్, గురుస్వాములు చిన్న పల్లి శ్రీనివాస్, చిట్యాల శ్రీనివాస్, మహిళా శ్రీను,



అయ్యప్ప స్వాములు యారవ సురేష్, నాగరాజు, దొంతి రెడ్డి వెంకటరమణారెడ్డి, మచ్చ శీను, దుర్గారావు, తిరుపతిరావు, మహేష్, సాయి, ఉప్పల లక్ష్మారెడ్డి, కిషోర్, పొనుగోటి జంగారావు, పొనుగోటి శ్రీనివాసరావు, శంకరాచారి, తదితరులు పాల్గొన్నారు

# వెల్ఫేర్ నిధులు దారి మళ్లించిన వారిపై చర్య తీసుకోవాలి

*హుజూర్ నగర్ టౌన్, నవంబర్ 19, ప్రభాతవార్త :*

కార్మిక వెల్ఫేర్ బోర్డు నిధులు దారి మళ్లించిన సంబంధిత అధికారులపై వెంటనే చర్యలు తీసుకోవాలని సి ఐ టి యు అనుబంధ భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎలక సోమయ్య గౌడ్ అన్నారు. బుధవారం సిఐటియు, ఏఐటీ యూసీ కార్మిక విభాగాల ఆధ్వ ర్యంలో కార్మికులు బైక్ ర్యాలీ నిర్వహించి డిసెంబర్ 5న లేబర్ కమిషర్ ఆఫీస్ ఎదుట జరిగే ధర్నాను జయప్రదం చేయాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మిక వెల్ఫేర్ బోర్డు నిధులు 346 కోట్లు ప్రైవే ట్ ఇన్సూరెన్స్ కంపెనీలకు ఇవ్వ డమే కాకుండా



ఆఫీసు సుందరీ కరణ ఫర్నిచర్ కొనుగోలు పేరిట దారి మళ్ళించారని సంబంధిత అధికారులపై వెంటనే చర్య తీసు కోవాలని డిమాండ్ చేశారు. సంక్షేమ బోర్డు ద్వారా ఇటీవల జారీ అయిన జీవో నెంబర్ 12 ను వెంటనే సవరించి కార్మికులు ప్రమాదశాత్తు మరణిస్తే రూ 10 లక్షలు, సహజ మరణానికి రూ 5 లక్షలు, మహిళ కార్మిక సంక్షేమం, పెళ్లి, ప్రసూతి ఖర్చులకు కోసం ఇచ్చే ఆర్థిక సహాయం రూ లక్ష ఇవ్వాలని డిమాండ్ చేశారు. 60 సంవత్సరాల నిండిన ప్రతి కార్మికుడికి రూ 9000 పెన్షన్ ఇవ్వాలని కోరారు. కార్మికుల ఆర్థి క ప్రమాద క్లెయిమ్ లు వెంటనే అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ అనుబంధ భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు జెట్టి ప్రసాద్, బండి భాస్కర్, సిఐటి యు అనుబంధ నాయకులు లకావత్ బాలాజీ నాయక్, జై కోటేశ్వరరావు, నెహ్రూ, షేక్ నాగుల్ మీరా, షేక్ ముస్తఫా, నకిరేకంటి అంజయ్య కంచుపాటి రాంబాబు, శ్రీను, అస్లాం, ఏడు కొండలు, రుతమ్మ, పార్వతి, సక్కు, నాగేంద్రబాబు, రాజేష్ రంగా తదితరులు పాల్గొన్నారు

# ఇందిరాగాంధీ సేవలు మరువలేనివి

*హుజూర్ నగర్ టౌన్, నవంబర్ 19, ప్రభాత వార్త :*

భారతదేశ తొలి మహిళా ప్రధాన మంత్రిగా దివంగత ఇందిరాగాంధీ చేసిన సేవలు గొప్పవి మరువలేనివని పలు వురు కాంగ్రెస్ నాయకులు అన్నారు. మాజీ ప్రధాని ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా పట్టణంలోని ఇందిరా చౌక్ లో గల ఇందిరా గాంధీ విగ్రహానికి పలువురు కాంగ్రెస్ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి, పులిహోర పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశం గర్వించదగ్గ మహిళా నేత ఇందిరా గాం ధీ అన్నారు. భారతదేశంలో ప్రధానిగా బ్యాంకుల జాతీయ కరణ, భూ సంస్కరణలు అమ లు చేయడం, పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకం బీద వర్గాలకు పక్కాఇల్లు వంటి ఎన్నో కార్యక్రమాలు అమలు చేసి అమ లు చేసి దేశం గర్వించదగ్గ గొప్ప మహిళా నాయకురాలు ఇందిరా గాంధీ అన్నారు. ప్రతి కాంగ్రెస్ కార్యకర్త ఆమె ఆశయ సాధనకు కృషి చేయాలని పిలుపు నిచ్చా రు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు తన్నీరు మల్లికార్జున్ రావు, టీపీసిసి నాయకులు దొంగరి వెంకటేశ్వర్లు టిపిసిసి మాజీ జాయింట్ సెక్రటరీ ఎండి ఆజీజ్ పాషా, మజీద్ మే స్త్రీ, సైదా మేస్త్రి, జక్కుల మల్ల య్య, సమ్మెట సుబ్బరాజు, వల్ల పుదాసు కృష్ణ, ముషం సత్యనా రాయణ, నర్సింగ్ వెంకటేశ్వర్లు, ఉప్పల వెంకటేశ్వర్లు, దాసరి పున్నయ్య ఎడ్ల విజయ్, ఐల వెంకన్న గౌడ్ మేళ్లచెరువు ము క్కంటి, చిట్యాల అమర్నాథరెడ్డి దగ్గుబాటి బాబురావు, తేలుకుట్ల వెంకటేశ్వర్లు, బెల్లంకొండ శ్రీనివా స్, చప్పిడి సావిత్రి, జెఎస్డి సైదు లు,ఎడవల్లి వీరబాబు, కోలా మట్టయ్య పాల్గొన్నా రు




## లాకప్ డెత్ మృతి పట్ల మోకాళ్లపై రాస్తా రోకో



*నేరేడుచర్ల నవంబర్ 19 ప్రభాతవార్త*

కోదాడలాకప్ డెత్ పాలైన కర్ల రాజేష్ కు న్యాయం చేయాలని, కారకులైన పోలీస్ అధికారుల పైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ బుధవారం నేరేడుచర్ల లో నిప్రధాన కూడలి వద్ద బీసీ ఎస్ సి,ఎస్ టి జేఏసీ ఆధ్వర్యంలో నల్ల కండువాలు వేసుకొని మోకాళ్ళపై రాస్తారోకో చేస్తూ నిరసన తెలిపారు ,ఈ రాస్తారోకోలో బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ రాయుడు జేఏసీ నాయకులు రాపోలు నవీన్ కుమార్ చిలకరాజు శ్రీను, యడవల్లి అరుణ్ కుమార్, ఎమ్ ఆర్ పి ఎస్ నాయకులు యడవల్లి చంద్రయ్య తాడిమల్ల నరసింహ, తక్కెళ్ళ నాగార్జున నన్నెపంగ నరేష్, బొల్లం అశోక్ చిలక బాబు అజయ్ పాల్గొన్నారు

## బాలికల పాఠశాలను తనిఖీ చేసిన పానెల్ ఇన్ స్పెక్షన్ టీమ్



*హుజూర్ నగర్ టౌన్, నవంబర్ 19, ప్రభాతవార్త :*

హుజూర్నగర్ పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలను బుధవారం బుధవారం కొత్తగా ఏర్పాటు చేసిన ప్యానెల్ ఇన్స్పెక్షన్ టీం సందర్శించి తనిఖీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాలలో ఎఫ్ ఏ, ఎస్ ఏ పరీక్ష పత్రాలు, ఉపాధ్యాయుల టీచింగ్ డైరీలు, పాఠ్య ప్రణాళికలు, మధ్యాహ్న భోజనం ను పరిశీలించారు. అలాగే పాఠశాలలో ఉన్న వసతులను అడిగి తెలుసు కున్నారు. ఈ కార్యక్రమంలో ఇన్స్పెక్షన్ టీమ్ లీడర్ పి సైదయ్య (జీ హెచ్ ఎం), కే ఉపేందర్, జి ఆనంద్ బాబు, ఎం ఉపేందర్, ఎస్కే జాఫర్, బి మారయ్య, వి సైదులు, ఎండి ఆజామ్ బాబా, పాఠశాల హెచ్ఎం దాడి నర్సిరెడ్డి, ఉపాధ్యా యిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు



## పారుపల్లి లో పాడి రైతుల ధర్నా

రాజాపేట నవంబర్ 19, (ప్రభాతవార్త)



రాజాపేట మండలం పారుపల్లి గ్రామంలోని పాడి రైతులు బుధవారం పాల సంఘం ఆవరణములో ధర్నా నిర్వహించారు. రైతులు మాట్లాడుతూ గత నాలుగు నెలల నుండి 8బిల్లులు పెండింగ్ లో ఉన్నాయన్నారు. పాలకులు బిల్లులను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. లేనిచో మదర్ డైరీ ని రైతులందరూ కలిసి పెద్ద ఎత్తున ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతులు మాజీ చైర్మన్లు పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## ఆస్పత్రిలో పండ్లు పంపిణీ

రాజాపేట, నవంబర్ 19, (ప్రభాతవార్త :



రాజాపేట మండలంలో ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా బుధవారం యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు బల్ల మహేష్ ఆధ్వర్యంలో రాజాపేట ప్రభుత్వ హాస్పిటల్ లో రోగులకి పండ్ల పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు బల్ల మహేష్ , ఉపాధ్యక్షులు నడిమింటి నరేష్ , ఉపాధ్యక్షులు మూడవత్ రవీందర్ నాయక్ , ఎన్ ఎస్ యు ఐ మండల అధ్యక్షులు కందుకూరి శ్రీను , బీమగాని కరుణాకర్ , హరికృష్ణ , సిద్ధులు , కాంగ్రెస్ యువ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## సిడిఎఫ్ డి ని సందర్శించిన రాజపేట విద్యార్థులు

రాజాపేట, నవంబర్ 19, (ప్రభాతవార్త :



రాజాపేట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదవ తరగతి విద్యార్థులు బుధవారం హైదరాబాద్లోని సి డి ఎఫ్ డి ( సెంటర్ ఫర్ డిఎన్ఎ ఫింగర్ ప్రింటింగ్ అండ్ డయాగ్నస్టిక్స్ )ను సందర్శించారు. కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ ప్రోగ్రాం లో భాగంగా రాజాపేట వాస్తవ్యులు ఎలగందుల నరేష్ సిడిఎఫ్డిలో సీనియర్ సైంటిస్ట్ గా విధులు నిర్వహిస్తు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయన సౌజన్యంతో విద్యార్థులు సిడిఎఫ్డిని సందర్శించి సమాజంలో నేర నిరూపణలో డీఎన్ఏ, ఫింగర్ ప్రింట్ ల ప్రాధాన్యత గూర్చి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా శాస్త్రవేత్తల బృందం విద్యార్థులకు వివరించారు. వారి అనుమానాలను సైంటిస్టులు నివృత్తి చేశారు. సైంటిస్ట్ నరేష్ కు పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు తడ్క రాజు, ఎంఈఓ చందా రమేష్ లు ప్రత్యేకంగా కృతజ్ఞతలు చెప్పారు. ఆయనను అభినందించారు. విద్యార్థులు ఈ సందర్భంగా సైంటిస్ట్ రాజుకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు చెప్పారు.

## హరిహరుల సేవలో తరించిన భక్తజనం.

రాజాపేట, నవంబర్ 19, (ప్రభాతవార్త

: రాజాపేట మండల కేంద్రంలోని శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో మంగళవారం రాత్రి మాస శివరాత్రి సందర్భంగా పరమశివుడికి ప్రత్యేక పూజలు విశేష కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ ట్రస్ట్ అభివృద్ధి సేవ కమిటీ ఆధ్వర్యంలో జై శ్రీమన్నారాయణ భక్త బృందం విశేష సేవలు అందించి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. నమిల కేదారి నర్సమ్మ, బచ్చలి సత్యం అనిత, నంగునూరు సోమయ్య ప్రణవి పుణ్య దంపతులు పూజల్లో పాల్గొన్నారు. ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ లఘున్యాస పూర్వక రుద్రాభిషేకం శ్రీ స్వామివారికి పంచామృత తల రసాల అభిషేక పూజలను అత్యంత



భక్తిశ్రద్ధలతో మంత్రచారణలు చేస్తూ చేపట్టారు. పాల్గొన్న వందలాదిమంది భక్తులు స్వయంగా శ్రీ స్వామివారికి అభిషేకం చేసి జన్మ ధన్యం చేసుకున్నారు..అంతకుముందు 18 జంటల పుణ్య దంపతులు సామూహిక శ్రీ సత్యనారాయణ స్వామి వ్రత పూజల్లో పాల్గొన్నారు. అన్న ప్రసాద వితరణ అల్పాహార కార్యక్రమాలు చేపట్టారు. భక్తులకు తీర్థప్రసాదాలు అందజేసిన అర్చకులు వేద ఆశీర్వచనం చేశారు. దాతలకు చేనేత శాలువతో సత్కరించిన ఆలయ నిర్వాహకులు కృతజ్ఞతలు చెప్పారు. కార్తీక మాసంలో శివకేశవులకు ఒకేరోజు విశేష పూజలు నిర్వహించడం పాల్గొనడం పట్ల భక్తజనులు సంతోషం వ్యక్తం చేశారు. హరిహరుల పూజా కార్యక్రమంలో పాల్గొనడం సంతోషంగా ఉందని జన్మ ధన్యమైందని నిర్వాహకులకు భక్తులు కృతజ్ఞతలు చెప్పారు.

## ఘనంగా ఇందిరా గాంధీ జయంతి వేడుకలు

ఆలేరు, నవంబర్ 19,(ప్రభాతవా



భారతదేశ తొలి మహిళా ప్రధాని, భారతరత్న శ్రీమతి ఇందిరా గాంధీ జయంతి వేడుకలు పురస్కరించుకొని, ఆలేరు మండలం మంతపురి గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానికంగా ఉన్న ఇందిరా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం గ్రామంలోని పాఠశాల విద్యార్థులకు, వృద్ధులకు, ప్రజలకు పండ్ల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పల్లె శ్రీనివాస్ గౌడ్, గ్రామ సీనియర్ నాయకులు కస్తూరి కిష్టయ్య, పశువుల సంతోష్ రెడ్డి, పల్లె రాజాలు, గుమ్మడి సోమయ్య, పల్లె రాజయ్య గౌడ్, ఐలి శ్రీనివాస్, నువ్వుల శ్రీనివాస్, నువ్వుల రమేష్, ఐలి అంజయ్య గౌడ్, కళ్లెం రామ్ నర్సయ్య గౌడ్, బొల్లం నరసన్న సహ పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రైతులకు నష్టపరిహారం ఇవ్వాలి

ఆలేరు, నవంబర్ 19,(ప్రభాతవా



ప్రందుల దాడితో వరి పంట నష్టపో యిన రైతులకు నష్ట పరిహారం ఇవ్వాలని సిపిఎం ఎంప ఇక్బాల్ అన్నారు .బుధవారం ఆలేరు పట్టణంలోని కాటమయ్య బస్తి పరిసరాల్లో పందుల దాడితో నష్టపోయిన పంట పొలాలను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.చిన్నం రాములు అనే రైతు తనకు ఉన్న రెండు ఎకరాల్లో ఒక ఎకరానికి వచ్చిన వరి పంటను పందులు గత రెండు రోజులుగా పూర్తిగా నాశనం చేశాయని తెలిపారు. వడ్ల గింజ కూడా మిగలని స్థితి నెలకొన్నట్లు, పక్కనే ఉన్న పత్తి పంటను కూడా పందులు పాడుచేశాయని పేర్కొన్నారు. అదే ప్రాంతానికి చెందిన చిన్నం సాయిలు, మోరిగాడి శ్రీను, జలంధర్, వల్లపురెడ్డి సాయిరెడ్డి, మోరిగాడి బాలయ్య, ఘనగాని మల్లేష్, రాజబోయిన జలంధర్ తదితర రైతుల పంటలు కూడా కలిపి దాదాపు 10 ఎకరాలు నష్టపోయినట్లు తెలిపారు..తక్షణమే పంట నష్టాన్ని అంచనా వేసి రైతులకు ప్రభుత్వ నష్టపరిహారం ఇవ్వాలని, లేకపోతే బహిరంగంగా పందులు పెంచుతున్న యజమానులను నిలదీసి, రైతులు పొందిన నష్టాన్ని వారి చేతనే పరిహరింపజేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు వడ్డేమాన్ బాలరాజు, మోరిగాడి మహేష్, మోరిగాడి బాలయ్య, కావడి రామచంద్రయ్య, మోరిగాడి అంజయ్య, జలంధర్ రామచంద్రయ్య, మధుగాడు అంజయ్య, అశోక్ తదితరులు పాల్గొన్నారు

## ఇందిరాగాంధీ జయంతి వేడుకలు

రాజాపేట, నవంబర్ 19, (ప్రభాతవార్త :



రాజాపేట మండల కేంద్రంలోని ఇందిరాగాంధీ విగ్రహంకు బుధవారం ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య పూలమాలవేసి జయంతి వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇందిరాగాంధీ దేశానికి ప్రజలకు చేసిన సేవలను గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో రాజపేట మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజాప్రతినిధులు కార్యకర్తలు బీర్ల ఐలయ్య అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. దూది వెంకటాపురం గ్రామంలో విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణ పనులకు ..తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య భూమి పూజ చేశారు..దూదివెంకటపురం గ్రామ సమీపంలో లో ఒల్టేజ్ సమస్య ఉండటం తో 200మంది రైతుల సమస్య పరిష్కార మార్గంలో నూతన విద్యుత్ సబ్ స్టేషన్ ఏర్పాటు చేయడం కోసం భూమి పూజ చేశారు దీంతో పాటు ఆలేరు నియోజకవర్గంలో నూతనంగా ఇంకో 7 సబ్ స్టేషన్ మంజూరి అయినట్లు బీర్ల అయిలయ్య తెలిపారు. రాజపేట మండలం కేంద్రంలోని స్వయంభు పుట్ట ఆంజనేయ స్వామి ఆలయంలో .. ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలేరు నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆంజనేయ స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.




## ఇందిరాగాంధీ ఆశయ సాధనకు కృషి చేయాలి



తుర్కపల్లి, నవంబర్ 19 (ప్రభాతవా

భారతదేశ మొట్టమొదటి మహిళా ప్రధాని ఇందిరాగాంధీ ఆశయ సాధనకు కృషి చేయాలని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ధనావత్ శంకర్ నాయక్ అన్నారు.బుధవారం తుర్కపల్లి మండల కేంద్రంలో ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్ రెడ్డి, జిల్లా నాయకులు ఎలగల రాజయ్య, పలుగుల శ్రీనివాస్, దూప్సింగు నాయక్, మండల ఉపాధ్యక్షులు భూక్య రాజారాం, బొత్త రాములు, పనగట్ల సుదర్శన్, బిసి సెల్ మండల అధ్యక్షుడు రామగొని వెంకటేష్,, ఎస్సీ సెల్ అధ్యక్షుడు సోన్నాయిల రఘు, మాజీ సర్పంచ్ సోమల వెంకటేష్, పట్టణ అధ్యక్షుడు బొరెడ్డి మహిపాల్ రెడ్డి, మహిళా శాఖ అధ్యక్షురాలు మమత ,నాయకులు సంతోష్ నాయక్, నిఖిల్ గౌడ్ ,వినోద్ నాయక్, వెంకటేష్ ,సిద్ధులు, నారం రెడ్డి, మహేష్ ,అంజన్న, నరేందర్, తదితరులు పాల్గొన్నారు

## రాజు అండ్ రాజు కంపెనీ గుప్పెట్లో మదర్ డైరీ

### లాభమంతా అప్పనంగా కట్టబెడుతున్న పాలకవర్గం..

.. రాజాపేట, నవంబర్ 19, (ప్రభాతవార్త:

రాజు అండ్ రాజు కంపెనీకి మదర్ డైరీ విక్రయాల డిస్ట్రిబ్యూషన్ బాధ్యతలు అప్పగించినప్పటి నుండి ఒక్క లీటర్ పాలు కూడా పెరగాక పోగా లాభాలన్నీ రాజు అండ్ రాజు కంపెనీకి అప్పనంగా పాలకవర్గం అప్పచెప్పుతున్నారు. దీంతో కేవలం 12 సంవత్సరాల లోపే రాజు అండ్ రాజు కంపెనీ ఓనర్ కోట్ల రూపాయలకు పడగత్తడంతో పాటు, పూర్తిగా మదర్ డైరీ ఆయన గుప్పెట్లోకి వెళ్లిపోయింది. అంతేకాకుండా పాలకవర్గం అధికారులు రాజు అండ్ రాజు కంపెనీ చెప్పినట్లుగా ఆటలాడుతున్నారు. వివిధ ప్రాంతాలకు తిరిగి పాల సేకరణ పెంచాల్సి ఉండగా అవేవీ పట్టించుకోని రాజు అండ్ రాజు కంపెనీ కేవలం దురుసుగా ప్రవర్తించడం దౌర్జన్యంగా వ్యవహరించడం తో అనేకమంది పాడి రైతులు, ఏజెన్సీలు ప్రైవేటు డైరీలకు వెళ్లిపోయారు. అంతేకాకుండా రాజు అండ్ రాజు కంపెనీ యజమాని కి సంబంధించిన వాహనాలు మదర్ డైరీలో కొనసాగుతున్నాయి. నెయ్యి పాలు తీసిన అనంతరం మిగిలిన పాలను అతి తక్కువ ధరకు రాజు కంపెనీకి అంతర్గత ఒప్పందంతో కట్టబెడుతున్నారు. బదిలీలు ప్రమోషన్లు కూడా రాజు అదుపు ఆజ్ఞలోనే ఉండడం, ట్రాన్స్పోర్ట్ వాహనాల కు ఎక్కువ డబ్బులు చెల్లించడం, అనవసరమైన ఉద్యోగులను తొలగించకుండా కొనసాగడం లాంటి అనేక పొరపాట్లు మదర్ డైరీలో నెలకొన్నాయి.

## మదర్ డైరీ మూతపడనుందా?...

... మదర్ డైరీ కి పాలు పోస్తున్న రైతుల ఎనిమిది బకాయి బిల్లుల చెల్లింపు కోసం అనేక చిత్ర విచిత్రాలు జరుగుతున్న సమయంలో మదర్ డైరీ మూత పడుతుందనే ప్రచారం జోరుగా సాగుతోంది. ఎన్. డి. డి. బి. కి మదర్ డైరీ ని అప్పగించాలనే విషయాన్ని తెర ముందుకు తీసుకొచ్చి పాలకవర్గంలో తీర్మానం జరగగా అప్పటినుండి అనేక మలుపులు తిరుగుతూ ఏం జరుగుతుందో అనే చర్చ రోజుకు సాగుతోంది. ఎన్ డి డి బి కి అప్పగించకుండా మదర్ డైరీ చైర్మన్ ను పక్కకు తప్పించి ఆ స్థానంలో ఓ డైరెక్టర్ ను చైర్మన్ గా ఎన్నుకునే విషయం కూడా చర్చ జరుగుతుంది. ఈ విషయంపై కొందరు ఎమ్మెల్యేలు ప్రత్యక్షంగా పరోక్షంగా పాల్గొంటున్నట్టు తెలిసింది. కొత్త చైర్మన్ నుండి కోట్ల రూపాయలు తీసుకొని బకాయి బిల్లులు 75!! చెల్లించే ప్రయత్నాలు కూడా చర్చ జరుగుతున్నట్లు వినికిడి. ఇప్పటివరకు మదర్ డైరీలో తప్పుడు లెక్కలు చూపుతూ ఋణం పొందిన బ్యాంకర్ల ని మోసం చేశారు అనే ఆరోపణ కూడా చర్చ సాగుతోంది. మొత్తానికి మరో నెలలోపే మదర్ డైరీ లో పాలకవర్గంలో భారీ మార్పులు వచ్చే పరిస్థితులు ఉన్నాయి.

## ధాన్యం కొనుగోలు కేంద్రాల పరిశీలన..

*నూతనకల్.. నవంబర్ 19 ప్రభాత వార్త ..*

నూతనకల్ క్లస్టర్ పరిధిలోని ఎఫ్ పి సి, ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాలను క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారి ఋషిగంపల జానయ్య బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రాలలోని



రైతులతో మాట్లాడారు. ఇప్పటివరకు ప్రతి సెంటర్ నుండి 9 నుంచి 10 లారీల నాణ్యమైన సన్నరకం, దొడ్డు రకం లారీ లోడ్ లను వారికి కేటాయించిన ధాన్యం మిల్లులకు పంపించడం జరిగిందని, ధాన్యం కొనుగోలు చేసిన రైతులకు వెంటవెంటనే వారి బ్యాంకు ఖాతాల యందు నగదు జమ కావడం జరిగిందని దానితో పలువురు రైతులు సంతోషం వ్యక్తం చేసినట్లు వారు తెలిపారు. అందరూ రైతులు కూడా నాణ్యమైన, తూర్పార పట్టిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని, 17!! తేమశాతం ఉండేలా చూసుకోవాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు ఇమ్మారెడ్డి రేణుక, బద్దం జ్యోతి, భూపాల్ రెడ్డి, పులుసు ముత్తయ్య, శ్రీధర్ తదితర రైతులు పాల్గొన్నారు.

## ఉసిరి, తెల్ల జిల్లేడు చెట్టు లకు మహిళల ప్రత్యేక పూజలు..

### సామూహిక వనభోజనాలు చేసిన మహిళలు..

*నూతనకల్.. నవంబర్ 19 ప్రభాతవార్త..*

మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని ఆయా గ్రామాలలోని మహిళలు పవిత్ర కార్తీక బుధవారం దేవాలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వేకువ జాముననే మేల్కొని దేవాలయాలకు చేరుకొని పవిత్ర కార్తీక మాసమును పురస్కరించుకొని కార్తీకదీపాలు వెలిగించారు. ప్రత్యేకించి మండల కేంద్రంలోని మహిళలు శ్రీ శ్రీ పార్వతీ



సమేత శంభు లింగేశ్వర స్వామి ఆలయంలో స్వామివారాలకు అభిషేకాలు, పంచామృతాభిషేకాలు, లక్ష పుష్పార్చన, గణపతి పూజ, గంగపూజ, అష్టోత్తర శతనామావళి వంటి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప మాలధారణ స్వాములు స్వామివారలకు ప్రత్యేక పూజలు నిర్వహించడంతోపాటు తమ భక్తి గీతాలతో ఆలయాలను మారుమ్రోగించారు. అనంతరం పిఏసిఎస్ ఛైర్ పర్సన్ నాగం జయసుధ సుధాకర్ రెడ్డి తో పాటు మహిళలంతా కలిసి వనానికి వెళ్లి వనంలో గల తులసి చెట్టుకు, తెల్ల జిల్లేడు చెట్టుకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉసిరి చెట్టుకు పూజ చేయడం ద్వారా విష్ణుమూర్తికి, తెల్ల జిల్లేడు చెట్టుకు పూజ చేయడం ద్వారా పరమశివునికి పూజలు చేసినట్లుగా భావించి ఈ రెండు రకాల మహావృక్షాలకు పూజ చేసినట్లుగా వారు తెలిపారు. ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం వనభోజనాలను తయారు చేసి స్వామివారాలకు నైవేద్యంగా పెట్టి అనంతరం మహిళలంతా సామూహిక వనభోజనాలు చేసినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సామ పుష్పలత, కల్లెం శిల్ప, కల్లెం పద్మ, గుణగంటి మల్లేశ్వరి, బాణాల సంధ్య, సుధా, సింధు, కవిత, ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

## శివునికి ప్రత్యేక పూజలు చేసిన అయ్యప్ప భక్తులు.

*తిరుమలగిరి నవంబర్ 19 ప్రభాతవార్త*

తిరుమలగిరి మున్సిపాలిటీ పరిధిలోని అనంతరం గ్రామ పరిధిలో నూతనంగా వెలుగులో వచ్చిన శివలింగానికి తిరుమలగిరి అయ్యప్ప భక్తులు పాలు పంచదార నెయ్యి తేనెతో అభిషేకాలు చేసి ప్రత్యేక పూజలు చేశారు ఈ కార్యక్రమంలో చింతకింది మురళి దంపతులు గిలకత్తుల రాము గౌడ్ దంపతులు లోడే సాయి దంపతులు లక్ష్మయ్య దంపతులు పాల్గొని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

## పంపిణీ పారదర్శకంగా జరగాలి

**కోటి మంది మహిళలకు చీరలు పంపిణీ**

**ప్రతి నియోజకవర్గానికి ప్రత్యేక అధికారి**

**మహిళలను కోటీశ్వరులుగా చేయడమే ప్రభుత్వ లక్ష్యం**

**వీడియో కాన్ఫరెన్స్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**

*ప్రభాతవార్త, నడిగూడెం, (సూర్యాపేట)*

దివంగత ప్రధానమంత్రి ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా కోటి మంది మహిళలకు ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించాం. ఆడబిడ్డలకు సారె, చీర పెట్టడం తెలంగాణ సాంప్రదాయం. అందులో భాగంగానే మహిళల ఉన్నతి తెలంగాణ ప్రగతి ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమం పేరుతో ఇందిరమ్మ చీరల పంపిణీ చేపట్టినట్లు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. బుధవారము సచివాలయం నుండి జిల్లా కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్లో ఆయన మాట్లాడారు. చీరల పంపిణీకి సంబంధించి ప్రతి నియోజకవర్గానికి ఒక ప్రత్యేక అధికారిని నియమించాలని ఆదేశించారు. సదరు అధికారి చీరల పంపిణీ విషయమై పర్యవేక్షి ంచాలన్నారు. అన్ని మండల కేంద్రాల్లో విడుదలవారీగా ప్రజాప్రతినిధుల ఆధ్వర్యంలో ఇందిరమ్మ చీరలు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. మంత్రులు, శాసనసభ్యులు, అధికారులు ఈ కార్యక్రమాల్లో పాల్గొంటారన్నారు. పండుగ వాతావరణం లో చీరల పంపిణీ జరగాలన్నారు. మహిళలందరికీ చీరల పంపిణీకి సంబంధించిన సమాచా రాన్ని అందజేయాలన్నారు. స్వయం సహాయక మహిళా సంఘాలకు ఇప్పటి వరకు 27 వేల కోట్ల రూపాయలు వడ్డీ లేని రుణాలు అందజేశామన్నారు. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యము కల్పించడంతోపాటు మహిళలే బస్సులను నిర్వహించుకునేలా ఇందిరా మహిళా శక్తి పేరుతో మహిళా సంఘాలకు బస్సులు ఏర్పాటు చేశామన్నారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు యూనిఫామ్ కుట్టే బాధ్యత కూడా మహిళా సంఘాలకే అప్పగించామన్నారు. 30 కోట్ల రూపాయల ఆదాయం వచ్చిందన్నారు. 554 కోట్ల రూపాయలు విలువచేసే అమ్మ ఆదర్శ పాఠశాలల్లో పనులను మహిళా సంఘాలకే అప్పగించిన విషయాన్ని ముఖ్యమంత్రి గుర్తు చేశారు. మహిళా సంఘాలకు పెట్రోల్ బంకులు, సోలార్ విద్యుత్ యూనిట్ లో ఏర్పాటు నిర్వహణ బాధ్యతలు అప్పగించామన్నారు. పాడి కొనుగోలు ద్వారా 80 కోట్ల రూపాయలు ఆర్జించేలా చర్యలు తీసుకున్నామన్నారు. ప్రభుత్వ కార్యాలయాలలో ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్లు శిల్పారామంలో మూడు ఎకరాల్లో ఇందిరా మహిళా శక్తి బజార్ ఏర్పాటు చేశామన్నారు. స్వయం సహాయక మహిళా సంఘాలు తయారుచేసిన ఉత్పత్తులకు ఆన్లైన్ మార్కెట్ కల్పించేందుకు అమెజాన్ తో సంప్రదింపులు చేస్తున్నామన్నారు. జాతీయ అంతర్జాతీయ స్థాయిలో మహిళలు తయారు చేసిన ఉత్పత్తులకు గుర్తింపు తెచ్చే ప్రయత్నం చేస్తున్నట్లు తెలిపారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేయడమే ప్రభుత్వ లక్ష ్యం అన్నారు. ఇందిరమ్మ చీరలు మహిళలందరికీ అందేలా చూడాల్సిన బాధ్యత జిల్లా కలెక్టర్లు తీసుకోవాలని పారదర్శకంగా పంపిణీ జరగాలన్నారు. గ్రామీణ ప్రాంతాలలో ఈనెల 19 నుంచి డిసెంబర్ 9 వరకు ఇందిరమ్మ చీరల పంపిణీ జరుగుతుందన్నారు. మార్చి ఒకటి నుంచి 8 వరకు పట్టణ ప్రాంతాల్లో ఇందిరమ్మ చీరల పంపిణీ చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. ఎలాంటి వివాదాలకు తావివ్వకుండా చీరల పంపిణీ జరగాలన్నారు. ఈ సందర్భంగా సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ మాట్లాడుతూ ప్రభుత్వము మహిళలకు కల్పిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా స్థిరపడాలన్నారు. ఆదాయాన్ని పెంపకోవాలన్నారు. ఆర్థిక పరిపుష్టి సాధించాలన్నారు. సూర్యాపేట జిల్లాలో కొత్తగా 7000 మంది మహిళలు స్వయం సహాయక సంఘాలలో చేరారని ఇంకా ఎవరైనా ఉంటే చేరవచ్చు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు అధికారులంతా సమన్వయంతో ముందుకు వెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజ రామయ్య ర్, దేవసేన, సూర్యాపేట జిల్లా అదనపు కలెక్టర్ సీతారామారావు, డిఆర్డిఓ శిరీష, డిపిఓ యాదగిరి, అదనాపూర్ డిఆర్ డిఓ సురేష్ తదితరులు పాల్గొన్నారు.





# సూర్యాపేట వార్త

## గీత వృత్తిదారుల సమస్యలను పరిష్కరించాలి....

**తెలంగాణ గీత పనివారల సంఘం రాష్ట్ర కార్యదర్శి**

**బొమ్మగాని శ్రీనివాస్**

*సూర్యాపేట టౌన్, నవంబర్ 19, ప్రభాతవార్త:*

గీత వృత్తిదారుల సమస్యలను పరిష్కరించి చెట్టు పై నుంచి పడిన గీత వికలాంగుల కార్మికులకు, వారి కుటుంబాలకు చెల్లించాల్సిన బకాయిలు 13 కోట్లను వెంటనే విడుదల చేయాలని తెలంగాణ గీతా పనివారల సంఘం రాష్ట్ర కార్యదర్శి బొమ్మగాని శ్రీనివాస్ ఆయన అన్నారు. బుధవారం జిల్లా



కేంద్రంలో తమ ధర్మభిక్షం భవనంలో రాష్ట్ర సదస్సుకు సంబంధించిన గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 22న జరుగు రాష్ట్ర సదస్సు కు ముఖ్య అతిథులుగా రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్, గౌరవ అతిథులుగా మాజీ మంత్రి వి శ్రీనివాస్, సిపిఐ జాతీయ కార్యదర్శి పల్లా వెంకట్ రెడ్డి, హాజరు కానున్నట్లు ఆయన తెలిపారు, రాజ్యాంగ సవరణ ద్వారా బీసీలకు 42 శాతం కల్పించి గీత పారిశ్రామిక ఆర్థిక సహకార కార్పొరేషన్ లకు నిధులు కేటాయించాలని అన్నారు. గీత వృత్తి రక్షణ, వృత్తిదారులకు సంక్షేమ ఆధునికరణ వన పెంపకానికి 10 ఎకరాల భూమిని కేటాయించాలని వారు పేర్కొన్నారు. ఈ సదస్సు బషీర్బాగ్ ప్రెస్ క్లబ్లో నిర్వహిస్తున్నట్లు ఆయన అన్నారు. ఈ సదస్సుకు గీత కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు, రాజారామ్, పాషా, దేశ గాని హేమలత, పొదిలి వెంకటమ్మ, కోటమ్మ తదితరులు పాల్గొన్నారు.

## మంచి వాతావరణంలో ఉపాధ్యాయులు బోధనను నిర్వహించాలి

*నాగారం నవంబర్ 19 ప్రభాత వార్త*

మంచి వాతావరణం లో ఉపాధ్యాయులు విద్యార్థులకు బోధనను నిర్వహించాలి అని నోడల్ అధికారి కే రమేష్ అన్నారు బుధవారం మండల పరిధిలోని ఈటూరు గ్రామంలో ఉన్న ప్రాథమిక పాఠశాలకు నోడల్ బృందం అధికారులు పరిశీలించారు ఈ సందర్భంగా విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం పెడుతున్నారా లేదా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు విద్యార్థులకు రెండు జతల బట్టలు పాఠ్యపుస్తకాలు ఇచ్చినారు లేదో తెలుసుకున్నారు విద్యార్థులు మంచిగా చదువుకొని పాఠశాలకి గురువులకు తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని సూచించారు ఈ కార్యక్రమంలో నోడల్ అధికారులు అశోక్ రెడ్డి లక్ష్మణరావు ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు సాలయ్య ఉపాధ్యాయులు నాగు మహేష్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# సేంద్రియ వ్యవసాయంపై ప్రత్యేక దృష్టి పెట్టాలి



గరిడేపల్లి, నవంబర్ 19, ప్రభాతవార్త : రైతాంగం సేంద్రియ వ్యవసాయంపై ప్రత్యేక దృష్టి పెట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందని కృషి విజ్ఞాన కేంద్రం సీనియర్ శాస్త్రవేత్త హెడ్ ఇన్చార్జి డి నరేష్ తెలిపారు. ప్రధానమంత్రి 21 విడత కిసాన్ సన్మాన్ నిధి యోజన పథకం నగదు బదిలీ కార్యక్రమంలో భాగంగా బుధవారం జరిగిన ప్రత్యక్ష వీక్షణ కార్యక్రమంలో ఆయన పాల్గొని రైతులను ఉద్దేశించి మాట్లాడారు. దేశంలో 50 శాతానికి పైగా జనాభా వ్యవసాయంపై ఆధారపడి ఉన్నట్లు తెలిపారు. రోజురోజుకి వ్యవసాయంలో తీసుకు వస్తున్న నూతన శాస్త్రీయ పద్ధతులను రైతులు ఉపయోగించాలని ఆయన కోరారు. శాస్త్రీయ పద్ధతుల ద్వారా వ్యవసాయం సాగు చేస్తే రైతులకు ఎంతో లాభదాయకంగా ఉంటుందన్నారు. ప్రస్తుత పరిస్థితులలో రైతాంగం సేంద్రియ వ్యవసాయాన్ని చేపట్టాలని కోరారు. పెరిగిపోతున్న జనాభాను దృష్టిలో ఉంచుకొని ఆహార భద్రతపై కేంద్ర ప్రభుత్వం దృష్టి సారించి రైతులకు ఉపయోగపడే స్కీములను, సబ్సిడీలను అందిస్తుంది అని తెలిపారు. రైతులంతా ఒకే పంట పై ఆధారపడకుండా సమగ్ర వ్యవసాయ విధానాన్ని చేపట్టాలని కోరారు. రైతులు కేవలం వరి పంటనే కాకుండా కూరగాయలు, పండ్ల మొక్కలు, పెరటి కోళ్ళు, పశువులు, చేపల పెంపకం లాంటివి చేపట్టడం ద్వారా అధిక లాభాలు పొందవచ్చు అన్నారు. నాణ్యమైన పంట ఉత్పత్తులు సాధించేందుకు రైతులు ప్రకృతి వ్యవసాయంపై ఆసక్తి చూపించాలని సూచించారు. అనంతరం కె వి కే శాస్త్రవేత్తలు కెవికె లో అందుబాటులో ఉన్న ఉత్పత్తుల పైన, జీవన ఎరువులు, విత్తనాలు, కూరగాయల నారు, పండ్ల మొక్కలు, వర్మి కంపోస్ట్, అజోల్ల పై రైతులకు వివరించారు. సేంద్రియ వ్యవసాయం తోపాటు ప్రకృతి వ్యవసాయ విధానాలను పాటిస్తూ తక్కువ ఖర్చుతో పర్యావరణానికి ఎలాంటి హాని జరగకుండా వ్యవసాయం రైతులు చేపట్టాలని సూచించారు. కార్యక్రమంలో కె బి కే శాస్త్రవేత్తలు సిహెచ్ నరేష్, ఏ కిరణ్, డి ఆదర్స్, పి అక్షి త్, ఎన్ సుగంధి, కంప్యూటర్ ప్రోగ్రామర్ ఏ నరేష్, ఇఫ్కో కంపెనీ ఏరియా మేనేజర్ వెంకటేశ్వర్లు, రైతులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# చెరువుగట్టులో పారిశుద్ధం పై ప్రత్యేక శ్రద్ధ చూపిస్తాం...

### విలేకరుల సమావేశంలో ఈవో





నార్కట్పల్లి ప్రభాతవార్త నవంబర్ 19 తెలంగాణలోనే ప్రసిద్ధ శైవక్షే త్రం, తెలంగాణ శ్రీశైలం గా విరా జిల్లుతున్న నల్లగొండ జిల్లా నార్కట్ పల్లి మండలం చెరువుగట్టు గ్రామాన గల శ్రీ పార్వతి జడల రామలింగేశ్వరస్వామి దేవాలయంలో పరిశుభ్రత, పారిశుద్ధంపై చిత్త శుద్ధి తో ప్రథమ ప్రాము ఖ్యతకు స్థానం కల్పిస్తున్నట్లు ఇటీవల నూతనంగా అదనపు బాధ్యతలు స్వీకరించిన ఆలయ ఈవో సల్వాది మోహన్ బాబు అన్నారు. మంగళవారం దేవాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ చెర్వుగట్టు క్షేత్రా నికి విచ్చేసే భక్తులు అత్యధికంగా గ్రామీణ వాసులు కావడంతో పరిశుభ్రత,పారిశుద్ధం కు అత్యంత ప్రాముఖ్యతను ఇస్తున్నట్లు పేర్కొన్నారు. ఆరోగ్య క్షేత్ర న్గా విరాజిల్లుతున్న చెరువుగట్టు లో ప్రతి అమా వాస్య, పున్నమి రోజులలో శివసత్తులతో భక్తులుపూజలు చేయించుకొని దిష్టి తీయించుకున్న అనంతరం స్నానం ఆచరించే విధానంలో మార్పులు చేసుకోవాలని భక్తులకు ఈ ఓ సూచిస్తూ షక్లీ లను ఏర్పాట్లు చేయ న్నున్నట్లు వివరించారు. పవిత్రమైన స్వామివారి పుష్కరిణిని పవితంగాఉం చాలని, తడిబట్టలతో అపవితం చేయొ ద్దని భక్తులకు విజ్ఞప్తిచేశారు. ఈ విధానా లను భక్తులు పాటించినట్లయితే గుండం లోని నీరు పరిశుభ్రంగా ఉంటుందని మిగతా భక్తులకు అసౌకర్యం కాకుండా ఉంటుందని తెలి పారు. అదేవిధంగా క్షేత్రంలో భక్తులకు సరిపడ మరు గుదొడ్లను ఏర్పాటు చేశామని, బయట ప్రదేశాలలో విసర్జించవొద్దని కోరారు. గర్భ గుడిలో ఉన్న దేవుడే గుట్ట ప్రాంతమంతయు ఆవహించి ఉన్నందున భక్తులు గమనించాలని తెలిపారు. ఇదే క్రమంలో గుట్ట ప్రాంతమంతయు చెత్త కుండీలను, త్రాగు నీటి సదుపాయంను ఏర్పాటు చేశామని తెలిపారు. గుట్టకు విచ్చేసే భక్తులు ఆలయ ప్రాంగణంలో చెత్తను ఏర్పాటు చేసిన చెత్త కుండీలలో వేసి ఆలయ సిబ్బందితో సహకరించాలని కోరారు. అమావాస్యకు విచ్చేసే భక్తులు పేర్కొన్న విధానాలను తుచా తప్ప కుండ పాటిస్తారని ఆశించారు.

# అశ్రునయనాల మధ్య భూపాల్ రెడ్డి అంత్యక్రియలు

### భారీగా తరలివచ్చిన సిపిఎం శ్రేణులు





చౌటుప్పల్, నవంబర్ 19 ప్రభాతవార్త. యాదాద్రి భువనగిరి జిల్లా సిపిఎం మాజీ కార్యదర్శి వర్గ సభ్యులు, చౌటుప్పల్ మేజర్ గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ చింతల భూపాల్ రెడ్డి ఆదర్శ కమ్యూనిస్టు నేత అని ఆ పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం అన్నారు. భూపాల్ రెడ్డి అనారోగ్యంతో మంగళవారం మరణించిగా బుధవారం ఆయన మృతదేహాన్ని తమ్మినేని వీరభద్రం తదితర నాయకులు సందర్శించి నివాళులు అర్పించారు. అనంతరం జరిగిన అంత్యక్రియలలో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తమ్మినేని మాట్లాడుతూ కామ్రేడ్ కందాల రంగారెడ్డి హత్య అనంతరం చౌటుప్పల్ ప్రాంతంలో పార్టీకి అందివచ్చిన నికారసైన మార్క్సిస్ట్ కార్యకర్త చింతల భూపాల్ రెడ్డి అన్నారు. ఒక్క రోజైనా కమ్యూనిస్టుగా బ్రతికి చూడు దాని విలువ తెలుస్తుందని, ఈ రోజుల్లో ఏ ఎండకు ఆ గొడుగు పట్టే నాయకుల కాలంలో అనేక నిర్బంధాలకు ఎదురొడ్డి నిలిచిన నేత పేదల సమస్యలపై పోరాటాల రూపకర్త, కార్మిక కర్షక నాయకులు శత్రువుతో కూడా ప్రేమించబడే గుణం కలిగిన వాడు యువ కార్యకర్తల తయారీదారుడు, ఎర్రజెండాను, కార్యకర్తలను కంటికి రెప్పల కాపాడుకున్న కాపలాదారి, శత్రువులల్లో కూడా అభిమానులు కలిగిన నాయకుడు కామ్రేడ్ చింతల భూపాల్ రెడ్డి అన్నారు. సిపిఎం పార్టీ మాజీ కేంద్ర కమిటీ సభ్యులు చెరువుపల్లి సీతారాములు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి లు మాట్లాడుతూ చింతల భూపాల్ రెడ్డి అందరికీ ఆదర్శ నాయకుడన్నారు. చింతల భూపాల్ రెడ్డి అంతిమయాత్రలో వేలాదిమంది అభిమానులు పాల్గొని చౌటుప్పల్ పురవీధుల గుండా కామ్రేడ్ కందాల రంగారెడ్డి స్మారక భవనం వద్ద నివాళులర్పించి ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్, నాయకులు బూరుగు కృష్ణారెడ్డి, ఎండి పాషా, గంగాదేవి సైదులు, గోశిక కరుణాకర్, చింతల దామోదర్ రెడ్డి, చీర్క సంజీవరెడ్డి, బత్తుల శ్రీశైలం, గోపగోని లక్ష్మణ్, దండా అరుణ్ కుమార్, కుమారుడు చింతల విప్లవరెడ్డి, చింతల మధుసూదన్ రెడ్డి, బత్తుల విప్లవ్, ఉష్కాగుల రమేష్ తదితర నాయకులతో పాటు పెద్ద ఎత్తున కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## చౌటుప్పల్ వార్త

### నకిలీ పత్రాలతో మల్కాపురంలో కోట్ల విలువైన భూ కుంభకోణం

### నలుగురు నిందితులు అరెస్ట్, రిమాండ్‌కు తరలింపు



చౌటుప్పల్, నవంబర్ 19 ప్రభాతవార్త చౌటుప్పల్ మండలంలోని దండు మల్కాపురం గ్రామంలో భూమి బదిలీలపై నకిలీ 13బి సర్టిఫికెట్లు, తప్పుడు ప్రొసీడింగ్స్ సృష్టించి కోట్ల రూపాయల విలువ చేసే భూమిని అక్రమంగా దక్కించుకునేందుకు చేసిన కుంభకోణం వ్యవహారంపై దర్యాప్తు చేపట్టిన చౌటుప్పల్ పోలీసులు నలుగురు నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. భూ కుంభకోనానికి సంబంధించిన వివరాలను బుధవారం చౌటుప్పల్ ఇన్స్పెక్టర్ మన్మధకుమార్ తెలిపారు. ఇన్స్పెక్టర్ కథనం ప్రకారం చౌటుప్పల్ తహశీల్దార్ వీరాబాయి జిల్లా కలెక్టర్‌కు పంపిన రిపోర్ట్ ప్రకారం, పక్కీర్ ప్రభాకర్ రెడ్డి చేసిన ఫిర్యాదులో సర్వే నెంబర్ 42 లోని ఏ 3.05 గుంటల భూమిని నకిలీ పత్రాలతో రాజకీయ నాయకులు తమ పేర్లపైకి మళ్లించుకున్నట్లుగా తెలిపారు. ఆర్డీవో లేఖ నం. ఏ/297/2024 ప్రకారం, భూమి బ్లాక్‌లిస్ట్‌లో ఉండి, అసలు యజమాని తెల్లపాటి భూపేష్ అని విచారణలో తేలిందన్నారు. 1994 లో సాదా రిజిస్ట్రేషన్ ను ఆధారంగా చూపిస్తూ 2007లో బి/4835/2006 నెంబరుతో నకిలీ 13బి ని సృష్టించి, 2019 లో బి/1810/2018 ప్రొసీడింగ్స్ ను కూడా పూర్తిగా నకిలీవి తయారుచేసిన ట్లుగా మాజీ తహశీల్దార్ సహా పలువురు సిబ్బంది లిఖితంగా ధృవీకరించారని ఇన్స్పెక్టర్ తెలిపారు. మాజీ వీఆర్వో తనీర్ విజయ్‌కుమార్, అదనపు ఆర్ ఐ సైది రెడ్డి పేర్లతో చూపిన రిపోర్టులు కూడా నకిలీవేనని విచారణలో నిర్ధారణ కావడంతో సంబంధిత పత్రాలన్నీ చౌటుప్పల్ తహశీల్దార్ పోలీసులకు అందించి నిందితులపై ఫిర్యాదు చేయడంతో పత్రాలు, సర్టిఫికెట్లు అన్నీ నకిలీవేనని స్పష్టమైన ఆధారాలు లభించడంతో చౌటుప్పల్ పోలీస్ స్టేషన్‌లో క్రైమ్ నెంబర్ 808/2025 కేసు నమోదు చేసి ఈ రోజు ఉదయం 11.30 గంటలకు ప్రధాన నిందితులు దండు మల్కాపురం గ్రామానికి చెందిన గిరికంటి నిరంజన్ గౌడ్, వనస్థలిపురంలో నివసించే జాజిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన ఉప్పు రాజేశ్, నెల్లూరు జిల్లా గువ్వాడికి చెందిన భోగినేని మోహన్ రావు, దండు మల్కాపురం గ్రామానికి అత్తాపురం నరేందర్ రెడ్డి లను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లుగా ఇన్స్పెక్టర్ మన్మధ కుమార్ తెలిపారు.

### రాజీలేని పోరాటాల సారథి సిపిఐ



నార్కట్ పల్లి ప్రభాతవార్త నవంబర్ 19 భూమికోసం, భుక్తికోసం వెట్టిచాకిరి విముక్తి కోసం పేలను, కార్మిక, కర్షకులను దోపిడీ నుండి విముక్తి చేయడానికి దోపిడీ దారులకు,కార్పొరేట్ పెట్టుబడుదారులకు వ్యతిరేకంగా భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ)వంద సంవత్సరాల నుండి రాజీలేని పోరాటాలను నిర్వహిస్తుందని ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం అన్నారు. భారత గడ్డ పై భారత కమ్యూనిస్టు పార్టీ వంద సంవత్సరాల అఖిల భారతస్థాయి ముగింపు ఉత్సవాలను పురస్కరించుకొని డిసెంబర్26న ఖమ్మంలో జరిగే బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరుతూ తలపెట్టిన బస్ ప్రచారజాత బుధవారం మండల కేంద్రానికి చేరుకుంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, సిపిఐ రాష్ట్ర కార్యవర్గసభ్యులు ఎం బాల నరసింహా ముఖ్య అతిథులుగా విచ్చేశారు. గద్వాల నుండి ప్రారంభమై డిసెంబర్ 26న ఖమ్మంలో జరిగే బహిరంగ సభకు అత్యధికంగా ప్రజలు తరలివచ్చి విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, లొడంగి శ్రవణ్ కుమార్, పెండ్యాల శంకర్, డివిజన్ వెంపటి శ్రీను, వంగాల దశరథ, సిరపంగి స్వామి, నాగయ్య, మల్లేష్, నరసింహ,తీగల మల్లారెడ్డి, వస్కుల లక్ష్మీ , దుబ్బా పూలమ్మ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల ఆందోళనతో వెనక్కి తగిన యూనివర్సిటీ అధికారులు



నార్కెట్పల్లి ప్రభాతవార్త నవంబర్ 19

లైబ్రరీ లోకి పుస్తకాల నిషేధంపై మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం అధికారులు విధించిన నిషేధ సర్కులర్ను ఉపసంహరించాలంటూ ఎం జి యు విద్యార్థి సంఘాలైన ఏబీవీపీ, బీఆర్ స్వి,ఎస్ఎఫ్ఐ, పిడిఎస్యు, డిఎస్యు,ఎస్సీ,బీసీ విద్యార్థి సంఘాలు కలిసి ఆందోళన నిర్వహించాయి. విశ్వవిద్యాలయంలో లైబ్రరీ వినియోగంపై విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను పలుమార్లు వినతి పత్రాల రూపంలో యూనివర్సిటీ విసి, రిజిస్ట్రార్లకు సమర్పించినప్పటికీ స్పందన లేకపోవడంతో విద్యార్థి సంఘాలు ఆందోళనకు దిగాయి. లైబ్రరీలో విద్యార్థులకు పుస్తకాలను అనుమతించాలని డిమాండ్ చేస్తూ విశ్వవిద్యాలయం లైబ్రరీ ఎదుట నిరసన చేపట్టాయి. సుమారు రెండు గంటల పాటు జరిగిన ఈ ఆందోళన తర్వాత యూనివర్సిటీ అధికారులు స్పందించి విద్యార్థి సంఘాలతో చర్చలు జరిపారు. చివరకు విద్యార్థుల డిమాండ్లను అంగీకరించిన యూనివర్సిటీ అధికారులు లైబ్రరీలోకి పుస్తకాలపై విధించిన నిషేధ సర్కులర్ ను ఉపసంహరించుకుంటూ, లైబ్రేరియన్ ద్వారా కొత్త సర్కులర్ జారీ చేసి విద్యార్థి సంఘాల ప్రతినిధులకు అందజేశారు. అధికారుల నిర్ణయంతో విద్యార్థులు ఆనందం వ్యక్తం చేస్తూ తమ సమస్యలపై ఐక్యంగా పోరాడితే పరిష్కారం సాధ్యమని వ్యాఖ్యానించారు.

## ఘనంగా కొనసాగుతున్న కార్తీకమాస ఉత్సవాలు



నార్కెట్పల్లి ప్రభాతవార్త నవంబర్ 19

హరిహరులకు ప్రీతికరమైన కార్తీక మాస ఉత్సవాలు మండలమంతట అన్ని దేవాలయాలలో ఘనంగా కొనసాగుతున్నాయి. బుధవారం పవిత్ర కార్తీక మాసం 29వ రోజు సందర్భంగా నార్కెట్పల్లి పట్టణ కేంద్రంలోని శ్రీ పార్వతీ రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు నీడిగొండ భగవాన్ శర్మ కళ్యాణి దంపతుల ఆచార్యత్వంలో వేదమంత్రాలు, భక్తుల భజనలు,శివ పంచాక్షరి నామస్మరణల మధ్య, దేవాలయ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ మంగమ్మల ఆధ్వర్యంలో పరమేశ్వరునికి పంచామృత అభిషేకములు, వివిధ రకాల పళ్ళ రసాలు, సుగంధ ద్రవ్యాల అభిషేకములను అత్యంత భక్తి శ్రద్దలతో నిర్వహించారు. పట్టణ ప్రజలు భక్తులు, పెద్ద సంఖ్యలో హాజరై "ఓం నమశ్శివాయ "పంచాక్షరి మంత్రంతో భక్తి పారవశ్యంలో మునిగిపోయారు. ఆలయమంతా ఆధ్యాత్మిక శోభతో నిండిపోయింది. మహిళా భక్తులు నాగమణి, మంగమ్మ,రమాదేవి,లక్ష్మీ ృ, జయసుధ తదితరులు తమ గానంతో శివుడికి నాదనీరాజనం చేశారు. పూజాది కార్యక్రమాలలో జరిపోతుల పద్మ, కర్నాటి రమాదేవి,తెల్సూరి సత్తమ్మ, దూదిమెట్ల స్రవంతి,రాజపాక సుజాత,వేముల మాధవి, వడ్డేగోడి నాగమణి, జేరిపోతుల భరత్, సంతోష్, మంద దయాకర్,రఘు దూదిమెట్ల పద్మ,మేడబోయిన మంగ,వేముల లక్ష్మి ృ,శోభా రెడ్డి తదితరులు పాల్గొని పవిత్ర కార్తీక మాసం సందర్భంగా ఆలయ ప్రాంగణంలో దీపాలు వెలిగించి భక్తితో నైవేద్యాలు సమర్పించారు.

## ఘనంగా అంతర్జాతీయ జర్నలిస్టు డే



కట్టంగూర్, నవంబర్ 19, ప్రభాతవార్త

అంతర్జాతీయ జర్నలిస్టు డే సందర్భంగా మండల కేంద్రమైన కట్టంగూర్ లోని శ్రీ సాయి మణికంఠ దేవాలయంలో బుధవారం జర్నలిస్టులను లయన్స్ క్లబ్ ఆఫ్ కట్టంగూర్ కింగ్స్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జర్నలిస్టుల సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ కట్టంగూర్ కింగ్స్ అధ్యక్షులు చిక్కు శేఖర్, ప్రధాన కార్యదర్శి గుడిపాటి శివప్రసాద్, ఉపాధ్యక్షులు కల్లూరు వెంకటేశ్వర్లు, కోశాధికారి పోగుల రాములుగౌడ్, సీనియర్ జర్నలిస్టులు ఇల్లెందుల గోపీనాథ్, గండమల్ల యల్లయ్య, పోగుల నగేష్ గౌడ్, నాగోజు శ్రీధర్, ఒరుగంటి రమేష్, లయన్స్ క్లబ్ ఆఫ్ కట్టంగూర్ కింగ్స్ సభ్యులు మంగదుడ్ల శ్రీనివాస్, కడవేరు మల్లికార్జున్, రాపోలు వెంకటేశ్వర్లు, బొడ్డుపల్లి వెంకన్న, ఐతగోని లక్ష్మీ ృనారాయణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## గిరి ప్రదక్షణకు తరలిరండి

## అమావాస్య సందర్భంగా చెరువుగట్టు గిరి ప్రదక్షిణ

నార్కెట్పల్లి ప్రభాతవార్త నవంబర్ 19

తెలంగాణ శ్రీశైలంగా విరాజిల్లుతున్నటువంటి నార్కెట్పల్లి గ్రామంలోని చెరువుగట్టు శ్రీశ్రీ పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి దేవస్థానం లో అమావాస్య రోజు సందర్భంగా చెరువుగట్టు గిరి ప్రదక్షి ణ కార్యక్రమం నిర్వహిస్తున్నందున స్వాములు, భక్తులు,హిందూ బంధువులు పెద్ద సంఖ్యలో పాల్గొని పరమేశ్వరుని కృపకు పాత్రులు కావాలని వీ హెచ్ పి జిల్లా అధ్యక్షుడు గార్లపాటి ఉమాకర్ రెడ్డి కోరారు. గురువారం ఉదయం 6:15 నిమిషాలకు గిరిప్రదక్షి ణ చెరువుగట్టు ప్రారంభం మెట్ల వద్ద ప్రారంభమవుతుందని తెలిపారు. విశ్వహిందూ పరిషత్ నల్లగొండ జిల్లా ధర్మాచార్య సంపర్క్ విభాగం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని జిల్లా ధర్మాచార్య సంపర్క్ ప్రముఖ్ ఉంధ్యాల ప్రకాష్ రెడ్డి కోరారు.

## నవంబర్ 25న హాలో మత్యకారు చలో కరీంనగర్



కట్టంగూర్, నవంబర్ 19, ప్రభాతవార్త

కట్టంగూరు మండలం ఈదులూరు గ్రామంలో మత్స్య శాఖ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మురారి మోహన్ పోస్టర్ ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ మత్స్యకారులు, మత్స్యకార్మిక సంఘం రాష్ట్ర 4వ మహాసభలు నవంబర్ 25, 26, 27 తేదీల్లో కరీంనగర్ జిల్లాకేంద్రంలో ఘనంగా జరుగుతున్నాయని, మొదటి రోజు నవంబర్ 25న వేలాది మంది మత్స్యకారులతో భారీ ప్రదర్శన బహిరంగ సభ నిర్వహిస్తున్నామని తెలిపారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు రాబోయే బడ్జెట్లో మత్స్య వృత్తి రక్షణ మత్స్యకారుల సంక్షేమానికి రూ/ 5000 కోట్లు కేటాయించి, ఖర్చుచేయాలని ప్రభుత్వాలపై ఒత్తిడి తెచ్చే విధంగా మత్స్యకారులు మత్స్య కార్మికుల భారిగా ప్రదర్శన బహిరంగ సభలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమం లో మచ్చ ఫెడరేషన్ జిల్లా డైరెక్టర్ తవిడబోయిన అజయ్ కుమార్, సంఘ సభ్యులు నీలం రాములు , గుండు అంజయ్య, తవిడబోయిన వెంకయ్య, నీలం, శివ, పొన్నెబోయిన రామకృష్ణ, నార్ల, రవి, హనుమంతు మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## వాయిదా పడిన కొబ్బరికాయల వేలం



నార్కట్ పల్లి ప్రభాతవార్త నవంబర్19

ప్రసిద్ధ శైవ క్షేత్రం చెరువుగట్టు శ్రీ శ్రీ పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి దేవస్థానానికి వెళ్లడానికి దారిలో ఎల్లారెడ్డిగూడెం గ్రామపంచాయతీ పరిధిలో ఏర్పాటు చేసినటువంటి ఆలయ ఆర్చి వద్ద కొబ్బరికాయల విక్రయానికి ప్రతి సంవత్సరం వేలపాట నిర్వహిస్తూ ఉంటారు కాగా ప్రభుత్వ నిర్ణయం ధర రాకపోవడంతో ప్రతీసారి వేలంపాట వాయిదా పడుతుంది ఈ క్రమంలో బుధవారం ఎల్లారెడ్డిగూడెం గ్రామపంచాయతీ కార్యాలయంలో మండల తహసిల్దార్ వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో కొబ్బరికాయల వేలం పాటను ఐదోసారి నిర్వహించారు. ఈ వేలం పాటలో పాల్గొన్న పాటదారులలో వనస సతీష్ తండ్రి అంజయ్య(రూ. 43,50,000), చిక్కుల శివ తండ్రి లింగయ్య !! (రూ.43,40,000), బహిరంగ వేలం పాట పాడడం జరిగిందనీ ప్రభుత్వ నిర్ణయ ధర 53,26,000/ రానందున తదుపరి ఆదేశాల నిమిత్తం పై అధికారులకు ప్రతిపాదన పంపడం జరిగిందనీ గ్రామపంచాయతీ కార్యదర్శి చిరుమర్తి వెంకన్న విలేకరులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో సుధాకర్,చెరువుగట్టు దేవస్థాన మాజీ ఛైర్మెన్ నల్ల వెంకన్న, మాజీ ఉప సర్పంచ్ వడ్డే భూపాల్ రెడ్డి, గ్రామస్తులు, పాట దారులు పాల్గొన్నారు.

## సిపిఐ బస్సు జాతకు ఘన స్వాగతం పల్లా వెంకట్ రెడ్డి



చౌటుప్పల్, నవంబర్ 19 ప్రభాతవార్త

వందేళ్ళ ఘనమైన చరిత్ర కలిగి, ప్రజా ఉద్యమాల సారధిగా నిలిచిన పార్టీ సిపిఐ అని ఆ పార్టీ జాతీయ కార్యదర్శి పల్లా వెంకట్ రెడ్డి అన్నారు. సిపిఐ పార్టీ 100 సంవత్సరాల ముగింపు ఉత్సవాల సందర్భంగా డిసెంబర్ 26న ఖమ్మంలో నిర్వహించే బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరుతూ సిపిఐ నూరేళ్ల చరిత్రను గ్రామ గ్రామాన ప్రచారం చేస్తూ నిర్వహిస్తున్నటువంటి బస్ జాత బుధవారం చౌటుప్పల్ పట్టణానికి చేరుకున్న సందర్భంగా పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు పల్లె శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా స్వాగతం పలిచారు. ఈ సందర్భంగా నిర్వహించిన బహిరంగ సభలో పార్టీ జాతీయ కార్యదర్శి పల్లా వెంకట్ రెడ్డి మాట్లాడుతూ భారతదేశానికి సంపూర్ణ స్వాతంత్రం కావాలని పిలుపునిచ్చిన ఏకైక రాజకీయ పార్టీ సిపిఐ అని, బ్రిటిష్ వారి నుండి మన దేశానికి విముక్తి కొరకు వీరోచితమైన పోరాటం చేసి బ్రిటీష్ ప్రభుత్వ ఆగ్రహానికి గురై ఆనాడు నిషేధానికి గురైన పార్టీ సిపిఐ అని, పార్టీ నేతలపై అనేక కుట్ర కేసులు పెట్టి, అనేక మందిని జైల్లో నిర్బంధించారని, అయినా వెనుకడుగు వేయకుండా ఈ దేశ స్వాతంత్ర ఉద్యమంలో అన్ని వర్గాల ప్రజలను సమీకరించి పోరాటంలో అగ్ర బాగాన నిలిచిన పార్టీ సిపిఐ అన్నారు. ఈ దేశంలో పేద ప్రజల గొంతుకగా నిలుస్తూ ప్రజాఉద్యమాలే ఊపిరిగా, 100 సంవత్సరాలలో ఎన్ని ఆటుపోట్లు, అవాంతరాలు ఎదురైనా తట్టుకుని నిలబడగలిగామని, అనేక రాజకీయ పార్టీలు వస్తూ పోతూ ఉంటాయి కానీ కమ్యూనిస్టు పార్టీ మాత్రం చిరస్థాయిగా నిలిచిపోతుందన్నారు. చట్ట సభలలో కమ్యూనిస్టుల ప్రాతినిధ్యం తగ్గడం మూలాన కార్పొరేట్ శక్తులు ఆగడాలు మితిమీరి పోయాయని, దేశంలోని సహజ సంపదను కార్పొరేట్లకు పంచిపెట్టే విధానాలను ఈ పాలక ప్రభుత్వాలు రూపొందిస్తున్నాయని, వీటిని ప్రజాస్వామ్యవాదులు, కమ్యూనిస్టులు తిప్పికొట్టాలని వెంకట్ రెడ్డి పిలుపునిచ్చారు. ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం మాట్లాడుతూ రాష్ట్రంలో మళ్లీ కమ్యూనిస్టు ఉద్యమాల్ని బలపరిచేందుకు రాష్ట్రవ్యాప్తంగా సిపిఐ ఆధ్వర్యంలో వివిధ రూపాలలో తమ కార్యచరణ కొనసాగుతుందని, త్యాగాల చరిత్ర కలిగిన సిపిఐ పార్టీ చరిత్రను భావి తరాలకు అందించేందుకు బలమైన ప్రజా ఉద్యమం నిర్మిస్తామని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను తమ బాధ్యతగా స్వీకరించి ప్రజా సమస్యల పరిష్కారం కోసం పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జాతీయ సమితి సభ్యులు ఎం బాల నరసింహ, జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి, నాయకులు కురిమిద్దె శ్రీనివాస్, పల్లె శేఖర్ రెడ్డి, బచ్చనగోని గాలయ్య, ఎండీ ఇమ్రాన్, బోడ సుదర్శన్, దుబ్బాక భాస్కర్, పగిళ్ల మోహనరెడ్డి, కలకొండ సంజీవ, కొండూరి వెంకటేష్, పిల్లి శంకర్, ఉడుత రామలింగం, టంగుటూరు రాములు, బద్దుల సుధాకర్, రొండి నర్సింహా, కౌసల్య తదితరులు పాల్గొన్నారు.

# కొనుగోలు చేసిన ధాన్యాన్ని మిల్లులకు తరలించాలి. కలెక్టర్

*తుర్కపల్లి ,నవంబర్ 19 ప్రభాతవా*

కొనుగోలు కేంద్రాల్లో తేమశాతం వచ్చిన ధాన్యాన్ని నిల్వ ఉండకుండా ఎప్పటికప్పుడు కొనుగోలు చేసి మిల్లులకు తరలించారని జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు.బుధవారం తుర్కపల్లి మండలం పెద్దతండ, ములకలపల్లి గ్రామాల్లో గల పిఏసిఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దాన్యం కొనుగోలు కేంద్రానికి ఎప్పటికప్పుడు ఎంత దాన్యం వచ్చిందని, ఇప్పటివరకు ఎంత కొనుగోలు చేశారని అడిగి తెలుసుకున్నారు .తేమశాతం వచ్చిన ధాన్యం ఇంకా ఎంత ఉందని అడిగి ఉదయం, సాయంత్రం తేమా శాతం చెక్ చేసి తేమా శాతం వచ్చిన వెంటనే కొనుగోలు చేయాలన్నారు.తేమా శాతం వచ్చిన దాన్యం కేంద్రంలో ఉండటానికి వీల్లేదు అన్నారు.లారీలు రాక కాంట వేయలేదని తెలపడంతో సంబంధిత కాంట్రాక్టర్ తో మాట్లాడి రోజు రెండు, మూడు లారీలు పంపించాలని లారీలు రాకపోతే ధాన్యం కుప్పలు కేంద్రాల్లో ఉంటే కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎంత రాత్రి అయినా కాంట చేసి మిల్లులకు తరలించాలన్నారు.కొనుగోలు చేసిన వరకు పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు ట్యాబ్ ఎంట్రీలు చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ జలజా కుమారి, పంచాయతీ కార్యదర్శి కూరెళ్ళ నాగరాజు, పిఏసిఎస్ సీఈవో బోరెడ్డి జనార్దన్ రెడ్డి ,రైతులు పాల్గొన్నారు



## ఇందిరమ్మ ఇండ్ల పనులను త్వరితగతిన పూర్తి చేసుకోవాలి

*తుర్కపల్లి, నవంబర్ 19 ప్రభాతవా*

వ్రివిధ దశల్లో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసుకోవాలని జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు.బుధవారం తుర్కపల్లి మండలం ములకలపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పనులను పరిశీలించారు.గ్రామంలో ఇప్పటివరకు మంజూరైన ఇండ్ల నిర్మాణంలో ఏ ఏ దశలో ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు.నిర్మాణం పూర్తయి ఉన్న ఇంటిని పరిశీలించారు ఇప్పటివరకు మూడు బిల్లులు వచ్చాయా అని లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు.మిగిలిన పనులు ఎప్పటిలోగా పూర్తి చేస్తారని అడిగారు.త్వరగా పూర్తి చేస్తే మిగిలిన లక్ష రూపాయల కూడా మీ అకౌంట్లో వెంటనే జమావితాయని తెలిపారు.మీదే ఆలస్యం వెంటనే పూర్తి చేసి గృహప్రవేశం చేయాలని లబ్ధిదారున్ని అన్నారు .ఈ కార్యక్రమంలో తహసిల్దార్ జలజ కుమారి, ఎంపీడీవో లెంకల గీతారెడ్డి, పంచాయతీ కార్యదర్శి కూరెల్ల నాగరాజు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు పాల్గొన్నారు



## కోటి మహిళల ను కోటీశ్వరులుగా చేయడమే లక్ష్యం

**ఆడబిడ్డలకు సారెగా**

**ఇందిరమ్మ పండగ వాతావరణంలో కార్యక్రమం చేపట్టాలని కీలక ఆదేశాలు**

**రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డియాదాద్రి**

*భువనగిరి బ్యూరో ప్రభాతవార్త :*

ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా కోటి మంది మహిళలకు కోటి ఇందిరమ్మ చీరలు'పంపిణీ కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించింది. ఈ సందర్భంగా బుధవారం సచివాలయంలో నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లు, మహిళా సమాఖ్యలతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సమావేశంలో ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు సీతక్క, పొన్నం ప్రభాకర్, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, వాకాటి శ్రీహరి, సిఎం సలహాదారు వేంనరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, సెర్ప్ సీఈఓ దివ్యదేవరాజన్, ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజ రామయ్యర్ తదితర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.తెలంగాణ సంప్రదాయమైన సారె, చీర' పద్ధతిలోనే ఇందిరమ్మ చీరల పంపిణీ చేపట్టినట్లు సిఎం పేర్కొన్నారు.ప్రతి నియోజకవర్గానికి ప్రత్యేక అధికారిను నియమించాలని సూచించారు.ప్రజాప్రతినిధుల ఆధ్వర్యంలో విడతలవారీగా అన్ని మండల కేంద్రాల్లో పంపిణీ జరగాలని ఆదేశించారు.ఈ కార్యక్రమాన్ని పండుగ వాతావరణంలో నిర్వహించాలని సూచించారు.మహిళల ఉన్నతి – తెలంగాణ ప్రగతి' పేరిట కార్యక్రమాన్ని విస్తృతంగా చేపట్టాలని అన్నారు.మహిళలకు ఉచిత ఆర్టీసీ ప్రయాణం కల్పించడమే కాక, ఆ బస్సులను మహిళలకే యాజమాన్యం ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు.పాఠశాలల్లో యూనిఫారం కుట్టే బాధ్యతను మహిళా సంఘాలకు అప్పగించామని చెప్పారు.శిల్పారామంలో 3 ఎకరాల్లో ఏర్పాటు చేసిన ఇందిరా మహిళా శక్తి బజార్, అలాగే ఆన్‌లైన్ మార్కెటింగ్ కోసం అమెజాన్‌తో జరుగుతున్న చర్చలు వివరించారు.మహిళల ఉత్పత్తులను జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో నిలబెట్టే ప్రయత్నంలో ప్రభుత్వం ఉందని తెలిపారు.కోటి మహిళలను కోటీశ్వరులుగా చేయడం లక్ష ్యం మని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో డిసెంబర్ 9 వరకు, పట్టణ ప్రాంతాల్లో మార్చి 1నుంచి 8 మధ్య పంపిణీ జరుగుతుందని చెప్పారు.వీడియో కాన్ఫరెన్స్ అనంతరం కలెక్టర్ హనుమంతరావు జిల్లా అధికారులతో మాట్లాడుతూజిల్లాలో మొత్తం 1,91,811 మహిళా సంఘ సభ్యుల్లో, 1,80,769 మందికి చీరలు చేరాయని తెలిపారు.గ్రామీణ ప్రాంతాల్లో జరిగే పంపిణీని పండుగ వాతావరణంలో నిర్వహించాలని సూచించారు.మండల, గ్రామ స్థాయిలో ప్రత్యేక కమిటీలు ఏర్పాటు చేసి పంపిణీ సజావుగా జరుగేలా చూడాలని ఆదేశించారు.చీరలు ఇచ్చిన వెంటనే సంబంధిత మహిళా సభ్యురాలి అక్విటెన్స్, ఫేషియల్ రికగ్నైజేషన్ వివరాలు అప్‌లోడ్ చేయాలని సూచిం చారు.ఈ సమావేశంలోఅదనపు కలెక్టర్ (రెవెన్యూ) జి.వీరారెడ్డి,అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఏ.భాస్కరరావు,జడ్పీ సీఈవో శోభారాణి,ఆర్డీవో కృష్ణారెడ్డి,జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి నాగిరెడ్డి,డీపీఎంలు, ఏపీఎంలు, జిల్లా,మండల మహిళా సమాఖ్య అధ్యక్షులు పాల్గొన్నారు.



## అర్వపల్లి దర్గా: భక్తి, చరిత్ర వెలుగులో.. సమస్యల్లో నెమ్మదిస్తున్న ఉరుసు ఏర్పాట్లు

*అర్వపల్లి నవంబర్ 19 (ప్రభాత వార్త)*

అర్వపల్లి ప్రసిద్ధ దర్గా ప్రాంతీయంగా మాత్రమే కాకుండా రాష్టంలోను ప్రత్యేక గుర్తింపును సంపాదించిన పవిత్ర స్థలం. కుల, మతాలకు అతీతంగా వేలాది మంది భక్తులకు ఆధ్యాత్మిక ఆధారంగా నిలిచిన ఈ దర్గాను స్థాపించి, అభివృద్ధికి పునాది వేయడంలో ఫౌండర్లు కీలక పాత్ర పోషించారు. భక్తుల భద్రత, సౌకర్యాలు, వసతుల అభివృద్ధి కోసం తమ సంపాదన నుంచే నిధులు పెట్టి దర్గాను నిలబెట్టిన ఫౌండర్ల సేవలను స్థానికులు ఈరోజు కూడా గౌరవంగా గుర్తుచేసుకుంటున్నారు.అయితే, ఉరుసు సమీపిస్తున్న ఈ సమయంలో దర్గా పరిసరాల్లో మౌలిక సదుపాయాలు సకాలంలో సిద్ధం కాకపోవడం భక్తుల్లో తీవ్ర అసంతృప్తికి దారితీస్తోంది. ప్రధాన రోడ్లు శాదికానా దుర్వస్థితిలో ఉండటం, పార్కింగ్ స్థలాల లేమి, డ్రైనేజ్–శానిటేషన్ పనులు సరిగా సాగకపోవడం, తాగునీటి సదుపాయాల కొరత వంటి సమస్యలు ఇప్పటికీ పరిష్కారం కానట్లు కనిపిస్తున్నాయి.ప్రతి శుక్రవారం జరిగే జాతర రోజున కూడా ఇదే పరిస్థితి కొనసాగుతుందని, రద్దీ పెరిగినా అధికార యంత్రాంగం తగిన చర్యలు తీసుకోవడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.అత్యంత ముఖ్యంగా, దర్గా అభివృద్ధి విషయంలో ఫౌండర్స్ మాత్రమే కృషి చేస్తున్నారని, వక్ఫ్ బోర్డు మాత్రం పట్టించుకోవడం లేదని భక్తులు తీవ్రంగా విమర్శిస్తున్నారు. ఆదాయంపై మాత్రమే దృష్టి పెట్టి, దర్గా నిర్వహణ–పరిరక్షణపై బోర్డు దృష్టిసారించడం లేదని వారు ఆరోపిస్తున్నారు."ఫౌండర్స్ ఇంత శ్రద్ధగా చూసుకుంటుంటే, భక్తులు ఇంత ప్రేమతో వస్తుంటే.. బోర్డు మాత్రం కనీసం సందర్శించి పరిస్థితులు తెలుసుకునే ఆసక్తి చూపడం లేదు" అని స్థానికులు వాపోతున్నారు.ఉరుసు సందర్భంగా వేలాదిమంది విచ్చేసే నేపథ్యంలో,సమస్యలను అర్థం చేసుకుని వెంటనే చర్యలు తీసుకోవాలని, దర్గా అభివృద్ధి పనులకు పూర్తి ప్రాధాన్యం ఇవ్వాలని భక్తులు మరియు కమిటీ సభ్యులు ప్రభుత్వాన్ని, వక్ఫ్ బోర్డును కోరుతున్నారు.

## ఆయుష్మాన్ ఆరోగ్య మందిరంకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే మందుల సామ్యూల్

*జాజిరెడ్డిగూడెం నవంబర్ 19 (ప్రభాత వార్త)*

జాజిరెడ్డిగూడెం గ్రామంలో ఆయుష్మాన్ ఆరోగ్య మందిరం నూతన భవన నిర్మాణానికి తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామ్యూల్ బుధవారం శంకుస్థాపన చేశారు. అనంతరం ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు ఈ ఆరోగ్య మందిరం ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాప్రభుత్వమై ప్రజల మౌలిక అవసరాలను తీర్చడం లక్ష ్యంగా పనిచేస్తుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ ఝాన్సీ, డాక్టర్ భూక్య నగేశ్ నాయక్, సామాజిక ఆరోగ్య అధికారి మాలోతు బిచ్చునాయక్, సూపర్ వైజర్ లలిత, జిల్లా యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు వేల్పుల రమేష్ ముదిరాజ్, మండల పార్టీ అధ్యక్షులు మోరపాక సత్యం, జిల్లా కాంగ్రెస్ నాయకులు గుడిపెల్లి మధుకర్ రెడ్డి, భైరబోయిన మహారాజ్, భైరబోయిన రామలింగయ్య, నర్సింగ్ శ్రీను, దాసరి సోమయ్య, ఏల్లంల కోమిరెల్లి యాదవ్, శిగ నాసిర్, కాంగ్రెస్ కార్యకర్తలు, ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు మరియు ఇతర అధికార సిబ్బంది పాల్గొన్నారు.



## మాన్ తండాలో ఇద్దరు అక్రమ శిశువుల గుర్తింపు ..

**దంపతుల పొంతన లేని సమాధానంతో చిన్నారులను**

**శిశు సంరక్షణ గృహానికి తరలించిన సీడీపీఓ ..**

**కొనుగోలు చేశారా...**

**దత్తత తెచ్చుకున్నారా కోణంలో విచారణ**

*మిర్యాలగూడ, నవంబర్ 19 ప్రభాతవార్త*

దామరచర్ల మండలంలోని మాన్ తండాలో ఇద్దరు అక్రమ శిశువులను అంగన్వాడీ టీచర్లు గుర్తించారు. బుధవారం సీడీపీఓ చంద్రకళ తెలిపిన వివరాల ప్రకారం. మాన్ తండాలో మూడు రోజుల క్రితం అంగన్వాడీ టీచర్లు జనన నమోదు సర్వే చేస్తున్నారు. కాగా గ్రామంలో లావురి సంజీవ్, ఊర్మిళ దంపతుల ఇంట్లో 20 రోజుల వయసు ఉన్న ఒక మగ, పది రోజుల వయసు కలిగిన ఆడ శిశువు ఉండటాన్ని గుర్తించారు. అక్రమ మార్గంలో శిశువులను తెచ్చినట్లు గుర్తించిన అంగన్వాడి టీచర్లు ఉన్నతధికారులకు మూడు రోజుల క్రితమే సమాచారం ఇచ్చారు. విచారించిన ఉన్నతాధికారులు ఇతర ప్రాంతాల నుంచి శిశువులను తెచ్చి నట్లు గుర్తించారు.ఆ దంపతులు వారిని దత్తత తీసుకున్నారా..లేక ఇతరులనుంచి కొనుగోలు చేశారా అన్న అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. విషయం బయటకు రావడంతో అప్రమత్తం అయిన శిశు సంక్షేమ శాఖల అధికారులు గ్రామాన్ని సందర్శించి ఇద్దరు శిశువులను నల్గొండ శిశువిహార్ కి తరలించినట్లు పేర్కొన్నారు. ఈ ఘటన పై అక్రమంగా శిశువు లను కలిగి ఉన్న వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వాడపల్లి పోలీసులు తెలిపారు. శిశు విక్రయాల కోణంలో శిశు సంక్షేమ,పోలీస్ శాఖల అధికారులు ముమ్మర విచారణ సాగిస్తున్నారు.



## అనంతారం గ్రామ రైతులకు అందుబాటులో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

తిరుమలగిరి నవంబర్ 19 ప్రభాతవార్త

తిరుమలగిరి మున్సిపాలిటీ పరిధిలోని అనంతారం గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తిరుమలగిరి పిఏసిఎస్ చైర్మన్ పాలేపు చంద్రశేఖర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ధాన్యం



కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. తేమశాతం లేకుండా రైతులు ధాన్యాన్ని ఆరబెట్టాలని తెలిపారు. తిరుమలగిరి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎల్సొజు నరేష్ మాట్లాడుతూ ఇది రైతు ప్రభుత్వం అని ధాన్యం కొనుగోలుకు ప్రభుత్వం అన్ని విధాలా చర్యలు తీసుకుంటున్నదని తెలిపారు. రైతులు పండించిన సన్నవడ్లకు 500 రూ. బోనస్ ఇచ్చి కొనుగోలు చేస్తున్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రమే అని అన్నారు. అనంతారం, నందాపురం, తిరుమలగిరి, ఈటూరు గ్రామల రైతులు ఈ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమం లో ఏవో నాగేశ్వర్ రావు, డిప్యూటీ తహసీల్దార్ జాన్ మహ్మద్, తిరుమలగిరి మండల డైరీ ఫెడ్ ఫార్మర్స్ ప్రొడ్యూసర్ కంపెనీ చైర్మన్ ఆకుల వీరయ్య, కోర్డినేటర్ చంద్రశేఖర్, సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి సంకెపల్లి కొండల్ రెడ్డి, కందుకూరి లక్ష్మయ్య, రాపాక సోమేష్, సంకెపల్లి రఘునందన్ రెడ్డి, కృష్ణమూర్తి, రమేష్, అభిలాష్, లింగయ్య, ప్రభాకర్, వెంకన్న, రామచంద్రు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే పై అసత్య ఆరోపణలు మానుకోవాలి...

నూతనకల్.. నవంబర్ 19 ప్రభాతవార్త..

మండల పరిధిలోని వెంకేపల్లి గ్రామానికి చెందిన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు మాతంగి గోవర్ధన్, పాల్వాయి వీరస్వామి, పచ్చిపాల



సైదమ్మ, పచ్చిపాల జయసుధ లతోపాటు మిగతా లబ్దిదారులు బుధవారం వెంకే పల్లి లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అర్హులైన పేదలకే ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసినట్లు తెలిపారు. పాత కొత్త అనే భేదం లేకుండా ఎమ్మెల్యే అర్హులైన నిరుపేదలకే ఇండ్లను మంజూరు చేయాలని అధికారులను ఆదేశించడంతో అధికారులు ఇంటింటి సర్వే నిర్వహించిన తర్వాతనే ఇండ్ల మంజూరు చేసినట్లు వారు తెలిపారు. కావాలని కొంతమంది నాయకులు ఎమ్మెల్యే పై తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని ఇప్పటికైనా అసత్య ఆరోపణలను మానుకోవాలని వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు పాల్గొన్నారు.

## సోమయ్య కుటుంబానికి బియ్యం నిత్యవసర సరుకులు పంపిణీ నూతనకల్...

నవంబర్ 19 ప్రభాతవార్త ...

మండల కేంద్రానికి చెందిన నకిరే కంటి సోమయ్య దీనావ్యవస్థను చూసి చలించిన మండల పరిధిలోని ఎర్రబాడు ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు



సామ సవేందర్ రెడ్డి చెల్లించి ఆ కుటుంబానికి బుధవారం 50 కేజీల బియ్యంతో పాటు నిత్యవసర సరుకులను అందజేయడం జరిగింది సోమయ్య కుటుంబం పై జాలి చూపిన ఉపాధ్యాయునిపై గ్రామస్తులు ప్రశంసించారు ఈ కార్యక్రమంలో వీరమల్ల వెంకన్న నెల్లుట్ల మహేష్ కందుకూరి శ్రీకాంత్ మరికంటి అశోక్ జిల్లా అరవింద్ దండుగుల సురేష్ నెల్లుట్ల రాము లింగస్వామి సాయి పవన్ శరత్ వర్మ సంతోష్ రాజు తదితరులు పాల్గొన్నారు

## గ్రంధాలయాల సహకారంతో మహిళలు ఉద్యోగ సాధనలో విజయం సాధించాలి

### జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ వంగవీటి రామారావు

సూర్యాపేట టౌన్, నవంబర్ 19, ప్రభాతవార్త:

గ్రంధాలయాల సహకారంతో మహిళలు ఉద్యోగ సాధనలో విజయం సాధించాలని అందుకు పట్టుదలతో కృషి చేయాలని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వంగవీటి రామారావు అన్నారు. దివంగత మాజీ ప్రధానమంత్రి ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా జిల్లా గ్రంథాలయంలో బుధవారం మహిళా దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మహిళా పాఠకులు గ్రంథాలయ ఆవరణలో ముగ్గులు వేశారు. మహిళల విద్య, మహిళా సాధికారికత మహిళల హక్కులను ప్రతిబింబించే విధంగా ముగ్గులను వేశారు. ఈ కార్యక్రమంలో సరస్వతి మాత మరియు ఇందిరా గాంధీ చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వంగవీటి రామారావు, కార్యదర్శి బాలమ్మ మాట్లాడుతూ నేడు ప్రభుత్వం పురుషులతో సమానంగా మహిళలకు విద్య ఉద్యోగ అవకాశాలు కల్పిస్తుందని కాబట్టి మహిళలు తాము ఎంచుకున్న రంగంలో ఎదగాలని వారు ఆకాంక్షను వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు పాఠకులు మాట్లాడుతూ గ్రంథాలయం ఉద్యోగ నియామక పరీక్షలు వ్రాసే వారికి చదువుకోవడానికి చాలా ఉపయోగ పడుతుందని, తాము రోజుకు 12 గంటలు గ్రంథాలయంలో పుస్తకాలు చదువుతూ, ఉద్యోగ సాధన కోసం ప్రయత్నం చేస్తున్నామని ఈ విధంగా అనేక వసతులు కల్పిస్తున్న గ్రంథాలయ చైర్మన్ కు ధన్యవాదాలు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో పదవి విరమణ చేసిన గ్రంథాలయ ఉద్యోగులు ఎల్లమ్మ అటెండర్, లలితాదేవి లైబ్రేరియన్, వీరస్వామి లైబ్రేరియన్ లను ఘనంగా సన్మానించారు. మహిళా దినోత్సవం సందర్భంగా ముగ్గురు పారిశుధ్య కార్మికులను సన్మానించారు. అనంతరం నిర్వహించిన కుర్చీ ఆటలో గ్రంథాలయ పాఠకులు ఉత్సాహంతో పాల్గొన్నారు. కార్యక్రమంలో స్ఫూర్తి క్లబ్ సభ్యులు అడ్వకేట్ రమాదేవి, ఆండాళ్, ప్రమీల, లైబ్రేరియన్ లు శ్యాంసుందర్ రెడ్డి విజయభాస్కర్, రంగారావు, సృజన, ఉపాధ్యాయురాలు సుమతి పుష్పలీల రోజా రమణి తదితరులు పాల్గొన్నారు



## కార్మిక వర్గ పోరాటాలకు నాయకత్వం వహించేది సి.పి.ఐ.

### (ఎంఎల్ )మాస్ లైన్ మాత్రమే పేర్ల నాగయ్య, సి.పి.ఐ (ఎంఎల్ )మాస్ లైన్ తుంగతుర్తి డివిజన్కార్యదర్శి

తిరుమలగిరి నవంబర్ 19 ప్రభాతవార్త

తిరుమలగిరి మండల కేంద్రంలో, తిరుమలగిరి మున్సిపాలిటీ కేంద్రంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలోనే తిరుమలగిరి మండల కేంద్రానికి చెందిన షేక్ సుకూర్ సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీలో చేరడం జరిగింది. షేక్ సుకూర్ కు సిపిఐ ఎంఎల్ మాస్ లైన్



తుంగతుర్తి డివిజన్ కార్యదర్శి పేర్ల నాగయ్య పార్టీ కండువ కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా కామ్రేడ్ పేర్ల నాగయ్య మాట్లాడుతూ, శ్రామిక వర్గ ప్రజల పక్షాన పోరాడేది సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ మాత్రమేనని తెలియజేసినారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న దివాలకురు రాజకీయ ఆర్థిక విధానాలను వ్యతిరేకిస్తూ, శ్రామిక వర్గ ప్రయోజనాల కోసం పోరాడుతున్న పార్టీ మాస్ లైన్ పార్టీ మాత్రమేనని అన్నారు. కామ్రేడ్ సుకూర్ కుటుంబానికి పార్టీ అన్ని విధాలుగా అండదండలుగా ఉంటుందని ఆయన హామీని ఇచ్చారు. కామ్రేడ్ సుకూర్ మాట్లాడుతూ, మాస్ లైన్ పార్టీ చేస్తున్న పోరాటాలకు ఆకర్షితుడైన పార్టీలో చేరుతున్నానని అన్నారు. తనది కమ్యూనిస్టు పార్టీ కుటుంబ నేపథ్యమని, చివరి వరకు ఎర్రజెండా సైనికుడు గానే కొనసాగుతానని అన్నారు ఈ కార్యక్రమంలో డివిజన్ కమిటీ సభ్యులు కామ్రేడ్ కందుకూరి కొండయ్య, మహమ్మద్ జానీ, దాసరి లక్ష్మి ృ, ఆలకుంట్ల శోభ తదితరులు పాల్గొన్నారు.

## తాటిపాములలో పశు వైద్య ఉప కేంద్రాన్ని ప్రారంభించిన జిల్లా పశువైద్యాధికారి.

తిరుమలగిరి నవంబర్ 19 ప్రభాతవా



తిరుమలగిరి మండలంలోని తాటిపాముల గ్రామంలో పశువైద్య ఉపకేంద్రాన్ని జిల్లా పశు వైద్య మరియు పశు సంబర్ధక శాఖ అధికారి డాక్టర్ శ్రీనివాసరావు బుధవారం నాడు ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ గ్రామంలోని ప్రజలు పశు వైద్య సేవలను వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తిరుమలగిరి మండల పశు వైద్యాధికారి డాక్టర్ నవీన్ మరియు తాటిపాముల సిబ్బంది ఎం స్వప్న తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అంతర్జాతీయ పురుషుల దినోత్సవ వేడుకలు

జాజిరెడ్డిగూడెం నవంబర్ 19 (ప్రభాత వార్త)

అంతర్జాతీయ పురుషుల దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అర్వపల్లిలో కేక్ కట్ చేసి ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ భూక్య నగేశ్ నాయక్ మాట్లాడుతూ, జీవితమంతా తనకంటే తనవారి కోసం బ్రతికే మగ మహానుభావులను సమాజం గౌరవించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఎంతటి బాధనైనా భరిస్తూ, పెదవులపై చిరునవ్వు చిందిస్తూ, మనసులోని కష్టాలను బయటపెట్టకుండా కుటుంబాన్ని ఆనందంగా ఉంచేందుకు అహర్నిశలు కృషి చేసే పురుషులకు ప్రత్యేకమైన గుర్తింపు అవసరమని చెప్పారు. అలాగే "అమ్మను పూజించండి, భార్యను ప్రేమించండి, సోదరిని దీవించండి" అని సందేశం ఇచ్చారు. ఈ సందర్భంగా పురుష సిబ్బందిని మహిళా సిబ్బంది సన్మానించారు. ఈ కార్యక్రమంలో సామాజిక ఆరోగ్య అధికారి మాలోతు బిచ్చునాయక్, హెల్త్ సూపర్వైజర్ లలిత, నర్సింగ్ ఆఫీసర్ సునీత, సిబ్బంది చొక్కయ్య, అనూష, జ్యోతి, నాగరాణి, విజయశాంతి, నీరజ పాల్గొన్నారు.



## ల్యాబ్ టెక్నీషియన్ ఉద్యోగం సాధించిన అశోక్

నాగారం నవంబర్ 19 ప్రభాత వార్త.

ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన ల్యాబ్ టెక్నీషియన్ గ్రేడ్-2 ఫలితాల్లో



మండల పరిధిలోని ఫణిగిరి గ్రామానికి చెందిన పులిజాల అశోక్ ల్యాబ్ టెక్నీషియన్గా ఉద్యోగం సాధించాడు. ఈ సందర్భంగా ల్యాబ్ టెక్నీషియన్ ఉద్యోగానికి ఎంపికైన అశోక్ను కుటుంబ సభ్యులు, గ్రామస్థులు అభినందించారు.

# అక్రమ పట్టా రద్దు చేయాలి

కలెక్టర్ కార్యాలయం ముందు సిపిఎం ధర్నా.
పేదలకు ఇళ్ల పట్టాలు ఇవ్వాలి.
సిపిఎం పార్టీ ములుగు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు
తుమ్మల వెంకట్ రెడ్డి




**గోవిందరావుపేట ప్రభాతవార్త.** అక్రమ పట్టాను రద్దు చేయాలని, పేదలు నిర్మించుకున్న గుడిసెలకు వెంటనే పట్టాలి ఇవ్వాలని, సిపిఎం పార్టీ ములుగు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు తుమ్మల వెంకట్ రెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం ములుగు కలెక్టర్ కార్యాలయం ముందు సిపిఎం పార్టీ గోవిందరావుపేట మండల కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అనంతరం కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా. తుమ్మల వెంకట్ రెడ్డి మాట్లాడుతూ గోవిందరావుపేట మండలం పసర నాగారం రెవెన్యూ పరిధిలో 40 ఎకరాల ప్రభుత్వ భూమిని ఓ మహిళ పేరున అక్రమంగా పట్టా చేయించుకున్నారని ఆరోపించారు. 30 ఎకరాల భూమిలో చిన్న సన్న కారు రైతులు సాగులో ఉండగా మిగిలిన 10 ఎకరాల భూమిలో 570 మంది నిరుపేదలు గుడిసెలు వేసుకొని గత ఐదు సంవత్సరాలుగా నివాసం ఉంటున్నారని తెలిపారు. ఈ భూమికి ఆ మహిళకు ఎలాంటి సంబంధం లేదని తెలిపారు. ఈ భూమిని కాజేయడం కోసం దొంగ డాక్యుమెంట్లు సృష్టించి ఏజెన్సీ చట్టాలను తుంగలో తొక్కి స్థానిక రెవిన్యూ అధికారులను ప్రలోభ పెట్టి అక్రమ పట్టా చేసుకున్నారని తెలిపారు. ఈ భూమిపై ఎవరికి ఎలాంటి హక్కు లేదని ఇది ప్రభుత్వ భూమి అని అన్నారు. పట్టా భూమి రికార్డులలో ఉన్న మహిళ ఏ ఒక్కరోజు కాస్తూ కబ్జాలో లేదని తెలిపారు. రెవిన్యూ అధికారులు పంచనామ నిర్వహించి ఇది ప్రభుత్వ భూమి అని ప్రకటించారని తెలిపారు. గతంలో ఉన్న కలెక్టర్ ఇన్చార్జి ఐటీడీఏ పీవో కృష్ణ ఆదిత్య ఇది ప్రభుత్వ భూమిగా ప్రకటించారని తెలిపారు. ఈ భూమిపై ప్రస్తుత పట్టాదారుకు ఎలాంటి సంబంధం లేదని జడ్జిమెంట్ ఇవ్వడం జరిగిందని అన్నారు. అంతేకాకుండా హైకోర్టులో సైతం కబ్జాదారులు వేసిన పిటిషన్ కొట్టివేశారని పేర్కొన్నారు. లాయర్ వృత్తిని అడ్డం పెట్టుకొని పేదలను రైతులను ఇబ్బందులు పెడుతూ చట్టాలకు విరుద్ధంగా ప్రభుత్వ భూమిని అక్రమంగా సొంతం చేసుకున్న కబ్జాదారుపై క్రిమినల్ కేసులు నమోదు చేసి చట్టపరంగా శిక్షి ంచాలని డిమాండ్ చేశారు. అలాగే పేదలు నిర్మించుకున్న గుడిసెలకు వెంటనే పట్టాలు జారీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ భూమి కోసం సిపిఎం ఇప్పటికే ఎన్నో సార్లు ఆందోళనలు చేసిన విషయాన్ని నాయకులు గుర్తు చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం జోక్యం చేసుకొని అక్రమ పట్టాను రద్దుచేసి పేదలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో సిపిఎం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి సోమ మల్లారెడ్డి జిల్లా కమిటీ సభ్యులు పొదిల్ల చిట్టిబాబు, తీగల ఆగిరెడ్డి, గొంది రాజేష్ ,రత్నం ప్రవీణ్, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కలవల రవీందర్ ,మండల కమిటీ సభ్యులు కడారి నాగరాజు, బుర్ర శ్రీనివాస్ గౌడ్, శాఖ కార్యదర్శి శ్రీరామోజు సువర్ణ, చిన్నపెల్లి అశోక్, తిప్పర్తి సరళ ,కోయిల సులోచన, మన్సోజు బ్రహ్మాచారి, ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా భారత రత్న ఇందిరాగాంధీ జయంతి వేడుకలు



**మేడిపల్లి, ప్రభాతవార్త :** మండలకేంద్రంలోని మార్కెట్ కమిటీ కార్యాలయం లో ప్రభుత్వ విప్ ఆది శ్రీను ఆదేశాల మేరకు మండల అధ్యక్షుడు రమేష్ రెడ్డి, మార్కెట్ కమిటీ ఛైర్మెన్ మాధం వినోద్ ఆధ్వర్యంలో భారతరత్న ఇందిరాగాంధీ జయంతి వేడుకలు ఘనంగానిర్వహించారు. ముందుగా ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజకీయ చరిత్రలో అద్భుత నాయకత్వగుణాలు ప్రదర్శించివిప్లవత్మకా నిర్ణయాలు తీసుకుందని, బ్యాంకుల జాతీయ కరణ, బంగ్లా విముక్తి, పేదరికనిర్ములన కోసం చేసిన కృషి యువతకు స్ఫూర్తి దా యకమన్నారు. ఈ కార్యక్రమం లో మండల ప్రధానకార్యదర్శి చేపూరి నాగరాజు, మేదరి లాజర్, మార్గం నర్సారెడ్డి, జలందర్ గౌడ్, స్వామిగౌడ్, ఉమల లింబాద్రి, ప్రేంసాగర్, రాజేష్, వేణు, స్వామి, జాఫర్, యూసుఫ్ లు పాల్గొన్నారు..

# బాధిత కుటుంబాలను పరమార్శ

మేడిపల్లి, ప్రభాతవార్త :



మండలంలోని దమ్మన్నపేట, కల్వకోట, తొంబర్ రావు పేట గ్రామాల్లోని పలు బాధిత కుటుంబాలను టిఆర్ఎస్ టిఆర్ఎస్పార్టీ వేములవాడ నియోజక వర్గ ఇంచార్జీ చల్మెడ లక్ష్మీ నరసింహారావు బుధవారం పరామర్శించారు. తొంబర్రావు పేట గ్రామంలో ఇటీవలా అనారోగ్యంతో మృతి చెందిన యాల రాజరెడ్డి, కల్వకోట లో రఫాహాద్ సతీమణి రహీంబీ మృతి చెందగా, దమ్మన్నపేట మాజీ సర్పంచ్ కాచర్ల సురేష్ కిడ్నీ సంబంధిత ఆపరేషన్ జరిగి ఇంట్లో విశ్రాంతి తీసుంటున్న వారిని పరామర్శించారు. ఆయన వెంట మండల అధ్యక్షులు క్యాతం సతీరెడ్డి, సీనియర్ నాయకులు నెల్లుట్ల ప్రభాకర్, అజీతరావు, రాజేశ్వేర్రెడ్డి మాజీ ఎంపీటీసీ మకిలీ దాసు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ ఆదిరెడ్డి, రాజేందర్, దేశవేణి కృష్ణఉన్నారు.

# వయోవృద్ధులే మనదేశానికి వెలకట్టలేని సంపద

జిల్లా సంక్షేమ అధికారి తుల.రవి.
హక్కులను ప్రతీ ఒక్కరు గౌరవించాలని సూచన.





**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త.** అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం 2025 ను పురస్కరించుకొని "వయోవృద్ధులు స్థానిక ప్రపంచ చర్యను నడిపిస్తున్నారు. మా ఆశయాలు, మా శ్రేయస్సు, మా హక్కులు" అనే థీమ్ తో అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవ వారోత్సవాలు నిర్వహించడం జరుగుతున్నది. ఈ వారోత్సవాల్లో భాగంగా మహిళలు, పిల్లలు, దివ్యాంగులు, వయోవృద్ధులు ట్రాన్స్జెండర్ల సంక్షేమ శాఖ ములుగు ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో ఏరియా ఆస్పత్రి నుండి కలెక్టరేట్ వరకు వయోవృద్ధుల హక్కులు, సంక్షేమం పై అవగా ర్యాలీని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా సంక్షేమ అధికారి తుల రవి పచ్చ జెండా ఊపి ర్యాలీని ప్రారంభించడం జరిగింది. అనంతరం జిల్లాలోని వివిధ ప్రాంతాలనుండి విచ్చేసిన వయోవృద్ధులు, వివిధ సమన్వయ శాఖల సిబ్బంది ర్యాలీ పూర్తిచేసిన అనంతరం కలెక్టరేట్ ముందు మానవహారం ఏర్పాటుచేసి అంతా వయోవృద్ధుల సంక్షేమానికి కట్టుబడి ఉంటామని ప్రతిజ్ఞ చేయడం జరిగింది. అనంతరం సంక్షేమాధికారి కార్యాలయం సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన కార్యక్రమం లో ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా సంక్షేమ అధికారి తుల రవి మాట్లాడుతూ... వయోవృద్ధులే మనదేశానికి వెలకట్టలేని సంపద అని, వారే మన భవిష్యత్తుకు బలమైన పునాది అని, అలాంటి వారిని బలహీనులుగా చూడకుండా వారి హక్కులను ప్రతీ ఒక్కరు గౌరవించాలి అని అన్నారు. ఉమ్మడి కుటుంబ వ్యవస్థ ఉన్న కాలంలో పెద్దలు అంటే సమాజంలో ఎంతో గౌరవం ఉండేదని, ప్రస్తుతం నేటి ఉరుకుల పరుగుల సమాజంలో వయో వృద్ధులు వృద్ధాశ్రమాల్లో ఉండే పరిస్థితి రావడం బాధాకరం అని అన్నారు. మన ములుగు జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవతో వయో వృద్ధులైన తల్లితండ్రులను పట్టించుకోని వారసుల నుండి పట్టాలను రద్దు చేసి మళ్లీ తిరిగి ఆ వయోవృద్ధులైన తల్లితండ్రుల పేరు మీదనే పట్టాలను మంజూరీ చేయడం జరిగిందని అన్నారు. వయోవృద్ధులపై ఎవరైనా వేధింపులకు పాల్పడితే వారిపై కఠిన చర్యలు తప్పవని అన్నారు. అనంతరం వయో వృద్ధుల సంక్షేమ ఫోరం జిల్లా అధ్యక్షులు పాశం రామ్మూర్తి మాట్లాడుతూ మంత్రి సీతక్క, జిల్లా కలెక్టర్ ములుగు జిల్లాలో వయోవృద్ధుల సంక్షేమానికి తగిన చర్యలు తీసుకోవడం ఎంతో సంతోషకరం అని, వయో వృద్ధుల రక్షణ, పోషణ చట్టం ఏర్పాటులో కూడా వారి యొక్క సహకారం ఇదేవిధంగా ఉండాలని కోరారు. జిల్లా వయోవృద్ధుల సంక్షేమ శాఖ తరపున వయో వృద్ధులకు వివిధ అంశాల్లో క్రీడా పోటీలు, కవితా పోటీలు వంటివి ఏర్పాటుచేయడం జరిగిందని, వీటివల్ల వయోవృద్ధుల శారీరక, మానసిక ఉల్లాసానికి ఈ క్రీడలు, పోటీలు చాలా ఉపయోగపడతాయని అన్నారు. మాకు అన్ని విధాలుగా సహకరించి ఈ అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవ వారోత్సవాలను జిల్లాలో విజయవంతంగా నిర్వహిస్తున్న జిల్లా సంక్షేమ అధికారి తుల రవి కి ఈ సందర్భంగా వయోవృద్ధుల సంక్షేమ ఫోరం ములుగు తరపున ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో ముందుగా జిల్లా వైద్య. ఆరోగ్య సంక్షేమ శాఖ తరపున మెడికల్ క్యాంపు ఏర్పాటుచేసి వయోవృద్ధులకి నాడి పరీక్షలు నిర్వహించి అనంతరం మందులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వయోవృద్ధుల జిల్లా ఫోరం నాయకులు, డి సి పి ఓ ఓంకార్, వయోవృద్ధుల శాఖ ఇంచార్జ్ నాగేంద్ర, ఎఫ్ ఆర్ ఓ గణేష్, డి ఎం సి రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

# మద్యం దుకాణాలను జనావాసాల మధ్యలో ఏర్పాటు చేయవద్దు

**అడ్డగూడూరు, నవంబర్ 19 ప్రభాత వార్త:** నూతన టెండర్ల ద్వారా పొందిన మద్యం దుకాణలను పట్టణ కేంద్రంలోని జనావాసాల మధ్యలో ఏర్పాటు చేయవద్దని బిజెపి మండల పార్టీ అధ్యక్షులు ననుబోతు సైదులు యాదవ్ డిమాండ్ చేశారు. బుధవారం అడ్డగూడూరు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తహశీల్దార్ కార్యాలయం ఎదురుగా మద్యం షాపులు ఏర్పాటు చేయడం వలన మండల కేంద్రానికి నిత్యం వివిధ గ్రామాల నుండి తహశీల్దార్ కార్యాలయానికి, మీసేవ, సి.ఎస్.సి కేంద్రాలకు ప్రభుత్వ పనుల మీద వచ్చే ప్రజలు, విద్యార్థులు, మహిళలు అసౌకర్యాలకు గురవుతున్నారని, మందు బాబులు రోడ్లపై వాహనాలను నిలిపి, మద్యం సేవించి ప్రజలను, ఈ దారిలో వెళ్లే వారిని తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తూన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మద్యం దుకాణం వల్ల ప్రజలకు ఇబ్బందులు ఎదురవు తున్నాయని, ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతున్నాయని వాపోయారు. మద్యం షాపులను జనావాసాలకు, ప్రభుత్వ కార్యాలయాలకు దూరంగా ఊరికి చివరన ఏర్పాటు చేసేలా ఎక్సైజ్ అధికారులు చర్యలు తీసుకోవాలని బిజెపి పార్టీ తరుపున డిమాండ్ చేస్తున్నామని అన్నారు.



# మాచన" కు గవర్నర్ ఎక్స్ లెన్స్ అవార్డు?

రాజ్ భవన్ కు ఆన్లైన్ నామినేషన్

**నల్గొండ టౌన్ నవంబర్ 19, ప్రభాతవార్త:** పొగాకు నియంత్రణ లో అసాధారణ కృషి కి గాను పౌర సరఫరాల శాఖ ఎన్ఫోర్స్మెంట్ డిటీ మాచన రఘునందన్ కు గవర్నర్ ఎక్సెలెన్స్ అవార్డు కు ఎంపిక అయ్యారు. 2020 నుంచి 2025 వరకు ఆయా రంగాల్లో విశేష కృషి చేసిన వారికి రాజభవన్ అవార్డుల ను ప్రకటించింది. ఇందులో భాగంగా...మాచన ను ఆన్లైన్ నామినేషన్ సమర్పించాల్సిందిగా రాజభవన్ అధికార వర్గాలు తనకు ఫోన్ చేసి చెప్పారని రఘునందన్ బుధవారం తెలిపారు. పొగాకు నియంత్రణ లో భాగంగా చేసిన, చేస్తున్న అసాధారణ కృషి తాలుకు సమగ్ర వివరాలను రఘునందన్ రాజభవన్ అధికారిక పోర్టల్ లో సమర్పించారు. రెండు దశాబ్దాల కు పైగా పొగాకు నియంత్రణ లో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన మాచన రఘునందన్ కు తెలంగాణ గవర్నర్ చేతుల మీదుగా 2026 జనవరి 26 న ఎక్స్ లెన్స్ అవార్డు ప్రదానం చేసే అవకాశం ఉంది.

